ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-1-2023 సోమవారం సంపుటి : 28 సంచిక : 360, పేజీలు : 12 వెల : 6.50



సిఎం జగన్ నేడు ఢిల్లీకి 2లో

హురియత్ కేంద్ర కార్యాలయానికి సీల్ 5లో


## గ్రామీణాభివృద్ధిలో

# ఉపాధి హామీ కీలకం

### ప్రతి పైరుకోసం బోరు ఏర్పాటు

### పటిష్టంగా మురుగునీటి పారుదల

### రహదారులకు వెంటనే మరమ్మతులు: సిఎం జగన్



**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో ఉపాధి హామీకి పథకానికి కీలకంగా అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ పథకం పరిధిలో అంతర్గత రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ, నాడు, నేడు,రైతు భరోసా కేంద్రాలు, విలేజీ క్లినిక్‌లు తదితరపనులకు అవకాశం ఎక్కువగా ఇస్తోంది.గ్రామీణ కార్మికులు కచ్చితంగా పనిదినాలు కల్పించే దిశలో ఉపాధిహామీని అమలు చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.గ్రామాల్లో ప్రాధాన్యతా క్రమంలో ఉపాధి హామీ పనులు అత్యంత నాణ్యాతా ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు.పటిష్టమైన రహదారుల నిర్మాణం, మంచినీటి సరఫరా, గ్రామాల్లో పారిశుద్ధ్యం, స్వచ్ఛా సంకల్పం కార్యక్రమాలు అన్ని నిర్దిష్ట కాల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో సాగునీటి కొరతను అధిగమించేందుకు చిన్న,సన్నకారు రైతాంగానికి చెందిన భూముల్లో జలకళ కింద బోర్లు విస్తారంగా వేయాలన్నారు. ఇందుకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున రిగ్గు అందుబాటులో ఉండాలన్నారు.

గ్రామీణ వికాసానికి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి కార్యక్రమంలో కార్యచరణలోఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్దిష్టవ్యవధిలో పూర్తికావాలన్నారు. గత ప్రభుత్వం గ్రామీణ రహదారులను దారుణంగా నిర్వహించిందన్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణంలోను అలసత్వం ప్రదర్శించిందన్నారు. ఇందుకు భిన్నంగా మన ప్రభుత్వం చేపట్టిన రహదారుల పనులు వేగవంతంగా పూర్తికావాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, జగనన్న పచ్చతోరణం, వైఎస్సాఆర్ జలకళ, గ్రామీణ ప్రాంతాల్లో క్లాప్ కింద కార్యమ్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం, మరమ్మ ≫2



## ఒడిశా మంత్రిపై ఎఎస్ఐ

# కాల్పులు

### ఛాతీలోకి దూసుకెళ్లిన బుల్లెట్లు

### చికిత్స పొందుతూ మంత్రి మృతి

**భువనేశ్వర్, జనవరి 29:** ఎఎస్ఐ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన ఒడిశా ఆరోగ్యశాఖమంత్రి నబకిషోర్‌దాస్ మృత్యువుతో పోరాడ్తూ తుది శ్వాస విడిచారు. ఝార్సుగుద జిల్లా బ్రజ్‌రాజ్ నగర్‌లోని గాంధీస్క్వేర్‌లో ఆదివారం ఉదయం నబకిషోర్‌దాస్‌పై ఆ రాష్ట్రానికి చెందిన ఎఎస్ఐ కాల్పులు జరిపాడు. ఓ సమావేశంలో పాల్గొనేందుకు మంత్రి కారులోనుంచి దిగగానే ఎఎస్ఐ తుపాకీ తీసి నాలుగైదు రౌండ్ల కాల్పులు జరిపాడు. కిషోర్ ≫2

# టాప్ సిఎం నవీన్!

### రెండు మూడు స్థానాల్లో కేజ్రీవాల్, మమత

### తాజా సర్వేలో వెల్లడి

**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశంలోని 30రాష్ట్రాల్లో ఉత్తమ, పరిపాలనా దక్షత కలిగిన సిఎంలను ఎంపికచేసే సర్వేలో ఒడిశాకు చెందిన నవీన్‌పట్నాయక్ ముందువరుసలో ఉన్నారు. ఈ 30 రాష్ట్రాల్లోను 14 రాష్ట్రాలు భారతీయ జనతాపార్టీ సొంతంగాను లేదా మిత్ర పక్షాల సాయంతో ప్రభుత్వాల్లో నడు ≫2




## మార్చి రెండోవారంలో

# అసెంబ్లీ సమావేశాలు

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాలు మార్చి రెండో వారంలో ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. తొలుత ఈ సమావేశాలను ఫిబ్రవరి నెలాఖరుకు ప్రారంభించి మూడు వారాలకుపైగా నిర్వహించాలని భావించారు. ఈ క్రమంలో మార్చి3.5 తేదిల్లో విశాఖలో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ జరుగనుంది. ఈ హడావిడిలో ప్రభుత్వ అధికార యంత్రాంగం ఉంటుంది. ఈ క్రమంలో ఫిబ్రవరిలో సమావేశాలకు కొంత అధికారికపరమైన సహకారం లభించకపోవచ్చు. అందువలన గ్లోబల్ సమ్మిట్ తరువాతనే శాసన సభ సమావేశాలను పూర్తి స్థాయిలో చేపట్టాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చిందంటున్నారు. మార్చి రెండవ వారంలో సమావేశాలను మొదలు పెట్టి నెలాఖరు వరకు కొనసాగించాలని ప్రభుత్వం అభిప్రాయడుతుంది. ఇందుకు అనుగుణంగా తాజా కార్యచరణను రూపొందిస్తున్నట్లు సమాచారం.

ఇందుకు సంబంధించి ప్రభుత్వరంగ శాఖల నుంచి నివేదికలను సీఎస్ కోరినట్లు సమాచారం ఈ సారి అసెంబ్లీ సమావేశాల్లో న్యాయశాస్త్ర సూచనలకు అనుగుణంగా రూపొందించిన పరిపాలనా వికేంద్రీకరణ బిల్లులతో సహా పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్నది.



ఆదివారం శాంతిపురంలో ప్రసంగిస్తున్న నారా లోకేష్

## జగన్ పాలనలో

# పెరిగిన ఆత్మహత్యలు

### టిడిపి నేత నారా లోకేష్

**కుప్పం, జనవరి 29 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అధిక ధరలు, పన్నులతో సిఎం జగన్‌రెడ్డి పేదవాళ్ల రక్తాన్ని పీల్చుతున్నారని రానున్న ఎన్నికల్లో ఏముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశ్నించారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఆదివారం ≫2

# మాజీ మంత్రి వట్టి వసంత్ కుమార్ కన్నుమూత



వట్టి వసంత్‌కుమార్ (ఫైల్)

**తాడేపల్లిగూడెం,జనవరి29,ప్రభాతవార్త:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, రాష్ట్ర మాజీ మంత్రి వట్టి వసంత్‌కుమార్ (70) శనివారం అర్ధరాత్రి విశాఖపట్నం అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూసారు. ఆదివారం ఉదయం ఆయన మృత దేహాన్ని స్వగ్రామమైన భీమడోలు మండలం పూళ్ల సమీపంలోని పల్లపూరు గ్రామానికి తీసుకువచ్చారు. పలువురు ప్రముఖులు, అభిమానులు వసంత్ మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వసంత్ కుమార్ పశ్చిమగోదావరి జిల్లాలోని సుప్రసిద్ధమైన రాజకీయ కుటుంబానికి చెందిన వ్యక్తి. ఆయన

### పలువురు ప్రముఖుల నివాళులు

తాత పసల సూర్యచంద్రరావు 1952లో అలంపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉప సభాపతిగా పని చేసారు. ఆంధ్రప్రదేశ్ సంగీత,నాటక అకాడమీ అధ్యక్షునిగా, ఎమ్మెల్సీగా సేవలు అందించారు. వసంత్ తండ్రి వట్టి వెంకటరంగ పార్థసారధి డిసిసిబి ఛైర్మన్‌గా సేవలందించారు. అగ్రికల్చర్ బి.ఎస్.సి.,ఎం.బి.ఏ. పూర్తి చేసిన వసంత్ కొంతకాలం అధ్యాపకునిగా పని చేసారు. రాజశేఖర్ రెడ్డి సహచరునిగా కాంగ్రెస్ పార్టీ రాజకీ ≫2





| సంవత్సరం | లబ్ధిదారుల సంఖ్య | సాయం రూ. కోట్లలో |
|---|---|---|
| 2020-21 | 2,98,122 | 298.12 |
| 2021-22 | 2,99,116 | 299.12 |
| 2022-23 | 3,30,145 | 330.15 |
| మొత్తం | | 927.39 |



గమనిక: "జగనన్న చేదోడు" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 30 జనవరి, 2023 నాడు ఉదయం 11 గంటలకు పల్నాడు జిల్లా వినుకొండలో బటన్ నొక్కి ఆర్థిక సాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఆదివారం శ్రీనగర్‌లో జోడోయాత్రలో రాహుల్ తదితరులు

# పెరిగిన ఆత్మహత్యలు

నారా లోకేష్ శాంతిపురం, రామకుప్పం మండలాల్లో పాదయాత్ర చేపట్టారు. ఈసందర్భంగా మహిళలు, రైతులతో జరిగిన సమావేశాల్లో ఆయన ప్రసంగించారు. దేశానికి పట్టెడన్నం పెట్టే రైతుల మోటర్లకు మీటర్లు తగిలించి రైతుల మెడకు ఉరితాళ్లు వేస్తున్నారన్నారు. సిఎం జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్నదాతల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. దేశంలో రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు. వైఎస్సార్సీపీ పాలనలో పాడి రైతులు కుదేలయ్యారన్నారు. సహకార డెయిరీలను మూసేశారన్నారు. 650కోట్ల ఆస్తులు గల చిత్తూరు డెయిరీని అమూల్ సంస్థకు కట్టబెట్టారన్నారు. ఆ సంస్థపై ఎందుకంత ప్రేమ? అని ప్రశ్నించారు. పాడి రైతుల పేరిట మూడు వేల కోట్ల అప్పులు తీసుకుని అమూల్‌కు కట్టబెడుతున్నారని విమర్శించారు. సంగం, విజయ, విశాఖడెయిరీలను సైతం అమూల్‌కు కట్టబెట్టాలని చూస్తున్నారన్నారు. పాడి రైతులను అన్ని విధాలా గతంలో చంద్రబాబునాయుడు అండగా నిలిచారన్నారు. మరలా అధికారంలో వస్తే రైతులకు రెండురూపాయలకే కిలో గడ్డిని సరఫరా చేస్తామన్నారు.

**రోడ్లపై తిరగాలంటే మహిళలకు భయం**

సిఎం జగన్‌రెడ్డి పాలనలో మహిళలు రోడ్లపై తిరగాలంటే భయపడుతున్నారని నారా లోకేష్ పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ పాలనలో 900మంది మహిళలపై దాడులు జరిగాయని, దిశ చట్టం ఏమైందని ప్రశ్నించారు. అధికారంలో వస్తే సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని చెప్పిన సిఎం జగన్‌రెడ్డి తన బినామీలతో జె బ్రాండ్ మద్యాన్ని విక్రయిస్తూ మహిళల తాళిబొట్లు తెంచుతున్నారని ఆరోపించారు. సిఎం జగన్‌రెడ్డి దోపిడీ విధానాలతో పేద, మధ్యతరగతి మహిళలు ఇబ్బందులకుగురవుతున్నారన్నారు.

## సిఎం జగన్మోహన్‌రెడ్డి నేడు ఢిల్లీకి

విజయవాడ,జనవరి 29,ప్రభాతవార్త ప్రతినిధి: సిఎం జగన్ నేడు,రేపు ఢిల్లీ పర్యటించబోతున్నారు. ఈ నెల 31 సాయంత్రం 4 గంటలకు తాడేపల్లి నివాసం నుండి బయలుదేరి 6.45కు ఢిల్లీ చేరుకొంటారు. అక్కడ 1 జనపథ్‌లోని అధికారిక నివాసంలో రాత్రికి బస చేస్తారు. మంగళవారం ఉదయం 10.30 నుండి 5.30 గంటల వరకు ఢిల్లీ లీలా ప్యాలెస్ హోటల్‌లో దౌత్యవేత్తలతో జరుగనున్న ఏపీ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిడ్ రౌండ్ టేబుల్ సమావేశం-కర్టెన్‌రైజర్ కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం సాయంత్రం 6.05 గంటలకు ఢిల్లీ నుండి బయలుదేరి రాత్రి 8.50 గంగటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.31 ఉదయం నుంచి మధ్నాహం వరకు సీఎం జగన్ పల్నాడులో పర్యటిస్తారు. చేదోడు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 3గంటలకు తాడేపల్లి చేరుకుని కొంత విరామం అనంతరం ఢిల్లీ బయలు దేరతారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:29/01/23

DAY - SINGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 173649
2nd Prize Rs.7000/- 58525
3rd Prize Rs.3500/-
06267 13293 35203 49372 66050
68465 73053 87388 98430 99096
4th Prize Rs.200/-
0283 2522 3044 3346 5593 6451 7239
7531 8380 9944
5th Prize Rs.100/-
1692 3464 3579 3910 4244 4612 5212
5236 5366 8715
6th Prize Rs.50/-
0058 1141 2636 4073 5902 7035 9046
0172 1149 2655 4128 6052 7160 9071
0219 1387 2874 4145 6054 7501 9291
0334 1481 3079 4213 6135 7593 9427
0338 1521 3113 4386 6255 7630 9548
0394 1528 3115 4584 6309 7706 9638
0395 1653 3121 4657 6376 7977 9719
0550 1744 3266 4780 6463 8038 9880
0675 1801 3507 4943 6507 8359 9957
0806 1869 3510 5228 6612 8439 9995
0874 1881 3525 5303 6697 8674
0878 1925 3708 5610 6772 8685
0908 1999 3754 5648 6819 8768
1045 2263 3872 5663 6944 8896
1108 2567 3959 5762 7017 8985

DAY - KUIL SERIES Dr No:171
1st Prize Rs.100000/- 936482
2nd Prize Rs.7000/- 37477
3rd Prize Rs.3500/-
02287 08089 18483 23057 66932
68745 68772 69111 70789 83382
4th Prize Rs.200/-
2080 2809 4668 5646 6163 6479 6588
8502 8634 9774
5th Prize Rs.100/-
2741 2955 3250 4358 5160 6735 7025
8379 8399 9308
6th Prize Rs.50/-
0058 1549 3129 4300 6493 8302 9174
0071 1570 3218 4451 6730 8323 9426
0109 1575 3348 4583 6771 8420 9434
0120 1613 3476 4710 6913 8436 9452
0161 1844 3551 4819 7115 8477 9541
0176 1858 3615 4849 7164 8520 9566
0250 1963 3754 4999 7278 8542 9604
0519 2109 3766 5187 7325 8589 9686
0616 2386 3825 5199 7601 8606 9820
0701 2446 3838 5390 7621 8693 9927
0793 2463 3957 5492 7783 8873
0907 2767 4052 5547 7802 8991
1103 2796 4140 6029 7903 9032
1121 2820 4181 6139 7941 9113
1309 3004 4206 6377 8272 9127

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:29/01/23

DAY - ROSA SERIES Dr No:171
1st Prize Rs.100000/- 364894
2nd Prize Rs.7000/- 55083
3rd Prize Rs.3500/-
02684 13664 16602 32617 39180
60641 62667 64412 68516 71474
4th Prize Rs.200/-
0092 0152 0171 2548 3840 4850 5381
6239 7537 7881
5th Prize Rs.100/-
0204 0751 1177 2540 2739 3413 3414
5782 6594 8279
6th Prize Rs.50/-
0199 1670 3009 4803 6294 7442 8838
0272 1721 3125 4994 6483 7516 8996
0348 1785 3200 4999 6537 7668 9093
0351 1810 3647 5065 6681 7771 9150
0379 2411 3669 5236 6685 7791 9215
0394 2459 3682 5239 6716 7861 9424
0663 2547 3700 5292 6972 7962 9428
0749 2597 3724 5306 7056 8092 9455
0913 2642 3808 5340 7086 8121 9491
1034 2681 3847 5384 7174 8446 9561
1089 2688 3910 5528 7213 8636
1091 2755 3975 6070 7286 8644
1182 2863 4346 6122 7299 8700
1517 2923 4472 6170 7302 8717
1524 2939 4584 6214 7418 8721

DAY - DEAR SERIES Dr No:171
1st Prize Rs.100000/- 863125
2nd Prize Rs.7000/- 62129
3rd Prize Rs.3500/-
00028 25812 31231 32357 37878
38275 41339 43869 55101 87263
4th Prize Rs.200/-
1186 2014 2808 3219 3222 4056 4147
5027 9039 9192
5th Prize Rs.100/-
0448 1229 2588 3491 3688 4899 5667
6784 6853 8531
6th Prize Rs.50/-
0080 1653 2871 4451 6307 7593 9081
0124 1657 2887 4597 6541 7697 9215
0176 1696 2915 4637 6542 8038 9225
0196 2054 2930 4845 6553 8114 9233
0231 2075 3248 4908 6573 8153 9299
0451 2097 3345 4978 6669 8159 9609
0568 2273 3530 4990 6728 8209 9648
0726 2334 3619 5042 6747 8220 9701
0800 2411 3895 5168 6794 8280 9724
0946 2429 3928 5322 7101 8329 9749
1176 2515 3943 5592 7195 8352
1329 2673 4058 5637 7217 8390
1415 2745 4132 5680 7330 8433
1526 2775 4320 5872 7344 8792
1564 2813 4349 6071 7436 9036

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:29/01/23

DAY - THANGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 234267
2nd Prize Rs.7000/- 33270
3rd Prize Rs.3500/-
05482 23208 27463 43106 63215
68809 73395 73985 76504 97945
4th Prize Rs.200/-
0584 0785 4229 4857 5578 5665 6367
8523 9351 9883
5th Prize Rs.100/-
1367 1408 1930 3169 3250 4749 5133
5568 5687 6312
6th Prize Rs.50/-
0013 1856 3565 4605 5619 6799 9141
0091 1947 3571 4632 5796 6840 9147
0217 1973 3679 4707 5875 6960 9377
0235 2264 3718 4764 6037 7182 9419
0403 2363 3889 4890 6123 7347 9493
0547 2554 3896 4906 6161 7408 9557
0571 2665 3963 5049 6240 7577 9580
0659 2771 4022 5071 6408 7822 9669
1052 2824 4087 5199 6420 8089 9853
1175 3185 4234 5217 6555 8141 9890
1195 3187 4260 5297 6581 8256
1261 3246 4287 5406 6720 8470
1582 3257 4344 5497 6739 8588
1602 3272 4513 5515 6780 8848
1836 3559 4543 5541 6796 9037

DAY - VAIRAM SERIES Dr No:30
1st Prize Rs.50000/- 457328
2nd Prize Rs.7000/- 14759
3rd Prize Rs.3500/-
26270 30790 30966 33346 50887
65469 68600 74404 77855 78323
4th Prize Rs.200/-
0010 0256 0924 1164 1606 1697 4770
5599 8916 9017
5th Prize Rs.100/-
0029 0505 1116 2784 5353 6618 6654
7143 8338 8781
6th Prize Rs.50/-
0200 1632 3662 4826 6602 7557 9047
0235 1633 3778 4986 6759 7625 9297
0384 1796 3813 5455 6802 7877 9363
0552 1853 3821 5458 6836 7897 9409
0565 2553 3939 5496 6837 8059 9435
0737 2591 3999 5554 6850 8139 9442
0769 2623 4117 5778 6874 8177 9619
1137 2911 4150 5784 6895 8189 9626
1187 3185 4194 5871 7154 8233 9636
1315 3193 4220 6108 7161 8442 9902
1389 3235 4338 6225 7176 8557
1481 3387 4525 6345 7193 8559
1573 3426 4581 6449 7233 8610
1615 3515 4784 6543 7311 8891
1620 3599 4812 6569 7433 8912

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:29/01/23

DAY - NALLANERAM SERIES Dr No:171
1st Prize Rs.50000/- 341811
2nd Prize Rs.7000/- 81010
3rd Prize Rs.3500/-
09234 16093 20297 34363 44151
64395 65231 84642 92911 95354
4th Prize Rs.200/-
0816 1131 1238 1573 1616 2854 4658
6891 6983 9025
5th Prize Rs.100/-
0728 0885 1053 2466 4499 5121 5148
5960 9222 9361
6th Prize Rs.50/-
0115 1368 3227 4889 5998 7549 8924
0265 1457 3359 4937 6064 7649 8925
0424 1459 3363 4974 6156 7704 8940
0440 1708 3737 5126 6202 7805 9013
0579 1840 3826 5138 6242 7816 9028
0592 2316 3953 5368 6415 7842 9212
0635 2365 3988 5451 6567 7866 9580
0745 2425 4035 5665 6782 8117 9871
0754 2429 4141 5698 6796 8172 9923
0887 2586 4183 5714 7064 8209 9968
0896 2653 4184 5772 7092 8217
0969 2661 4331 5847 7100 8251
1019 2699 4353 5873 7244 8352
1128 2785 4386 5884 7313 8395
1340 3120 4854 5985 7383 8753

DAY - MANI SERIES Dr No:30
1st Prize Rs.50000/- 983443
2nd Prize Rs.7000/- 10735
3rd Prize Rs.3500/-
05008 10532 18191 28837 39691
52284 56478 73633 80976 86016
4th Prize Rs.200/-
0009 1882 3177 3286 5095 5815 7793
9144 9699 9799
5th Prize Rs.100/-
0619 1617 3272 5602 5816 6193 7402
8238 8479 9926
6th Prize Rs.50/-
0414 1836 3069 4772 7063 8861 9399
0617 1900 3338 5035 7191 8890 9442
0792 2080 3399 5071 7200 8981 9446
0838 2211 3691 5131 7223 8987 9498
0874 2234 3718 5239 7260 9010 9552
0926 2332 3757 5615 7283 9060 9658
0988 2396 3829 5797 7390 9152 9663
1095 2425 3832 6131 7486 9182 9730
1096 2507 4131 6373 7599 9211 9744
1208 2684 4135 6420 7829 9214 9993
1357 2718 4299 6506 8040 9221
1482 2792 4324 6533 8216 9241
1524 2847 4374 6678 8509 9298
1544 2976 4588 6870 8589 9333
1832 3029 4619 6985 8637 9393

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:29/01/23

DAY - KUMARAN SERIES Dr No:171
1st Prize Rs.50000/- 728722
2nd Prize Rs.7000/- 53450
3rd Prize Rs.3500/-
06197 15386 44431 45592 64117
68244 70696 73817 92914 96795
4th Prize Rs.200/-
1411 1805 4096 6394 7358 7526 7531
7658 8504 8984
5th Prize Rs.100/-
0513 0673 2033 2345 3831 5734 5812
7394 7725 9206
6th Prize Rs.50/-
0262 1283 2507 4396 5954 7711 9103
0429 1440 2520 4436 6281 7764 9228
0485 1529 2561 4639 6287 7878 9322
0796 1585 2726 4708 6539 8012 9420
0814 1631 2896 4860 6738 8053 9427
0829 1641 3176 4940 6781 8203 9497
0924 1675 3447 5057 6810 8237 9761
0938 1711 3559 5151 6933 8407 9909
0946 1717 3724 5157 7130 8500 9940
1010 1812 3886 5250 7316 8618 9960
1061 1818 3891 5260 7422 8715
1128 1993 3971 5511 7479 8851
1182 2257 3977 5568 7555 8895
1237 2378 4250 5595 7564 8937
1239 2443 4281 5640 7585 8940

DAY - VISHNU SERIES Dr No:171
1st Prize Rs.50000/- 847327
2nd Prize Rs.7000/- 63731
3rd Prize Rs.3500/-
17999 26123 31146 58290 75837
77827 82559 84720 87849 94945
4th Prize Rs.200/-
1908 2368 2937 4431 5865 6569 7681
9136 9518 9649
5th Prize Rs.100/-
0086 3567 3643 4311 7355 8130 8256
8342 8884 9262
6th Prize Rs.50/-
0034 1406 2835 5068 6167 7835 9298
0057 1528 2873 5168 6269 7880 9456
0155 1620 2965 5322 6290 7924 9480
0165 1817 3077 5383 6605 8086 9610
0190 1819 3385 5494 6645 8106 9643
0320 1880 3423 5541 6730 8233 9670
0359 1902 3472 5554 6808 8251 9693
0482 2255 3479 5596 6903 8413 9786
0835 2264 3668 5605 6913 8446 9904
1007 2332 3719 5828 7046 8605 9973
1010 2469 3727 5936 7114 8679
1011 2650 3900 5961 7297 8741
1082 2719 4246 5981 7598 8919
1243 2731 4693 6022 7718 9223
1353 2804 4993 6068 7784 9279

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:29/01/23

SWARNALAXMI SERIES Dr No:171
1st Prize Rs.50000/- 351760
2nd Prize Rs.7000/- 84221
3rd Prize Rs.3500/-
16882 27103 27935 38202 49439
51324 62475 73627 84579 95912
4th Prize Rs.200/-
4479 5293 5404 5518 5537 6630 7664
8006 8866 9768
5th Prize Rs.100/-
1117 2902 4089 4198 4853 4872 6384
8127 8286 9861
6th Prize Rs.50/-
0155 1271 3273 4629 5929 7274 8620
0157 1596 3436 4658 5953 7554 8663
0249 1608 3447 4699 6176 7563 8829
0452 1674 3537 4741 6195 7630 9078
0458 1681 3606 4796 6336 7667 9317
0527 1926 3634 4879 6350 7785 9563
0538 2111 3728 4901 6490 7847 9637
0544 2118 3849 4994 6703 7856 9745
0570 2192 3909 5084 6851 7894 9808
0710 2233 3963 5129 6878 7927 9895
0869 2253 4042 5223 6883 8144
0936 2298 4295 5479 6976 8374
0991 2415 4452 5499 6987 8477
1142 2696 4526 5735 7041 8548
1217 3078 4558 5848 7238 8602

DAY - LION SERIES Dr No:30
1st Prize Rs.50000/- 237148
2nd Prize Rs.7000/- 72958
3rd Prize Rs.3500/-
15436 26243 37539 48512 59159
59459 61735 72482 83336 94367
4th Prize Rs.200/-
0770 1889 2116 2492 5440 6028 6838
7390 7652 9321
5th Prize Rs.100/-
2869 2932 4898 4916 6743 6791 8573
8619 8779 9795
6th Prize Rs.50/-
0752 2079 3024 4719 6447 7611 8930
0788 2146 3090 4944 6595 7674 9021
0907 2181 3252 4994 6633 7887 9221
0922 2211 3273 5118 6673 7904 9285
0948 2217 3483 5277 6682 7963 9597
1060 2357 3598 5550 6693 8110 9606
1174 2370 3672 5577 6862 8165 9634
1235 2478 3673 5656 6915 8332 9744
1534 2484 3795 5828 6919 8408 9822
1721 2691 3837 5920 7028 8590 9930
1760 2762 3945 5944 7122 8600
1762 2804 4277 5966 7287 8656
1844 2843 4554 6102 7497 8723
1869 2972 4601 6317 7585 8749
1875 3021 4636 6444 7605 8910

# చికిత్సకు స్పందిస్తున్న తారకరత్న

## బెంగళూరు నారాయణ.. నిమ్‌హాన్స్ వైద్యుల పర్యవేక్షణలో తారకరత్న

### ఆస్పత్రికి చేరుకున్న జూనియర్ ఎన్టీఆర్.. కళ్యాణ్‌రామ్

### కర్ణాటక ఆరోగ్యశాఖమంత్రి సుధాకర్.. వైద్య నిపుణులతో భేటీ !

కుప్పం, జనవరి 29 ప్రభాతవార్త: సినీనటుడు నందమూరి తారకరత్న బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో తీవ్ర గుండెపోటుకుగురై చికిత్స పొందుతున్న విషయం విదితమే. ఆదివారం ఉదయం తారకరత్న సోదరులు నటులు జూనియర్ ఎన్టీఆర్, నందమూరి కళ్యాణ్‌రామ్, జూనియర్ ఎన్టీఆర్ సతీమణి నందమూరి ప్రణీత, నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణిలు బెంగళూరుకు ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. అక్కడ నుంచి నేరుగా నారాయణ హృదయాలయ ఆస్పత్రికి కర్ణాటక సిఎం బొమ్మై సూచనలతో కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి సుధాకర్‌తో సహా జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్‌లు చేరుకున్నారు. నారాయణ హృదయాలయ వైద్యులతో చర్చించారు. తారకరత్నకు నారాయణ హృదయాలయ వైద్యులతో పాటు నిమ్‌హాన్స్‌కు చెందిన వైద్య నిపుణుల చికిత్స అందిస్తున్నారు. తారకరత్నను కలసిన అనంతరం జూనియర్ ఎన్టీఆర్ బెంగళూరులో మీడియాతో మాట్లాడారు. కుటుంబ సభ్యుడిగా అన్నను చూశానన్నారు. అన్న తారకరత్న చికిత్సకు సహకరిస్తున్నారని ఆయనే ప్రమాదం నుంచి బయట పడినట్లు చెప్పలేమన్నారు.ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిద్దామని పేర్కొన్నారు. నారాయణ, ఎన్‌హెచ్ హాస్పిటల్ వైద్యులు అన్నకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన కూడా పోరాడుతున్నారు. వైద్యంతో పాటు ఆయన ఆత్మబలం, మనోబలంతో పాటు అభిమానులు, తాతగారి ఆశీర్వాదాలు ఉన్నాయన్నారు. త్వరలోనే అన్న త్వరగా కోలుకుని ఇదివరకు లాగే అందరితో ఆనందంగా గడపాలని కోరుకుంటున్నామన్నారు. నటుడు కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ అందరి అభిమానంతో తమ్ముడు త్వరగా కోలుకుని అందరి ముందుకు రావాలని మీరంతా దేవుడ్ని ప్రార్థించాలని కోరారు. కాగా చిన్నపేగునుంచి అధికరక్తస్రావం అవుతుండడంతో పలుశరీర భాగాలకు రక్త ప్రసరణ ఆగినట్లు వైద్యులు పేర్కొన్నట్లు తెలిసింది. మరోవక్క మెదడుకు సంబంధించి సైతం తారకరత్నకు నిమ్‌హాన్స్ వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. అంతకు ముందు ఆదివారం ఉదయం నటుడు బాలకృష్ణ సైతం మీడియాతో మాట్లాడారు. ఇంటర్నల్ బ్లీడింగ్ కారణంగా స్టంట్ వేయడం లేదని వైద్యులు చాలా జాగ్రత్తగా మానిటరింగ్ చేస్తూ చికిత్స అందిస్తున్నారన్నారు. నిన్నటితో పోల్చితే ఇవాళ్టికి తారకరత్న ఆరోగ్యం మెరుగుపడిందని మీ ప్రార్థనలు ఫలించి తారకరత్న త్వరగా కోలుకుంటాడని పేర్కొన్నారు.

**తారకరత్న ఆరోగ్యంపై కర్ణాటక ప్రభుత్వం ప్రత్యేక చొరవ**

సినీనటుడు నందమూరి తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోంది. స్వయంగా కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖ మంత్రి సుధాకర్ ద్వారా తారకరత్నకు అందిస్తున్న వైద్యంపై ఆరా తీస్తున్నారు. ఆదివారం తారకరత్న సోదరులు, నటులు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్‌లు బెంగళూరుకు ప్రత్యేక విమానంలో చేరుకోగా కర్ణాటక సిఎం ఆదేశాలతో కర్ణాటక ఆరోగ్య మంత్రి సుధాకర్ వారికి స్వాగతం పలికి వారితో పాటు నారాయణ హృదయాలయ ఆస్పత్రికి వెళ్లారు. తారకరత్న ఆరోగ్యంపై వైద్యులతో చర్చించారు. మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు. తారకరత్న త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తారకరత్న ఆరోగ్యంకు కర్ణాటక ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. సిఎం బసవరాజ్ బొమ్మై ఎప్పటికప్పుడు తారకరత్న ఆరోగ్యంపై తెలుసుకుంటూ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. నిమ్‌హాన్స్ నుంచి ప్రత్యేక వైద్యులను రప్పించి మంచి చికిత్స అందేలా చర్యలు తీసుకున్నామన్నారు.

# టాప్ సిఎం నవీన్!

స్తోంది. తాజాగా ఇండియా టుడే, సిఓటర్ మూడ్ ఆఫది నేషన్ పోల్ సర్వేలో పందిమంది ముఖ్యమంత్రుల్లో ఆరుగురిపట్ల అత్యంత ఎక్కువ సంతృప్తితో ఉన్నట్లు తేలింది. బిజెపి చెందిన రాష్ట్రాల సిఎంల పనితీరుపై సంతృప్తి వ్యక్తం అవుతోంది. ఆ తర్వాత బిజెపి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పాలిస్తున్న మూడు రాష్ట్రాల్లో బిజెపి జూనియర్‌భాగస్వామిగా ఉంది. ఇవి కూడా టాప్ రెండుస్థానాల్లో ఉన్నాయి. ఒడిశా సిఎం నవీన్‌పట్నాయక్ మొదటిస్థానంలో ఉంటే ఆయన ప్రాంతీయ పార్టీ బిజు జనతాదళ్‌ను కొనసాగిస్తున్నారు. ఢిల్లీ సిఎం ఆమ్ ఆద్మీపార్టీ సుప్రీమో అరవింద్ కేజ్రీవాల్ రెండో స్థానంలో ఉన్నాడు. రాష్ట్రంలో ఆయనకు బహుళ మెజార్టీ ఉన్నట్లుతేలింది. 69.2 శాతంమంది ఆయన పనితీరుపట్ల సంతృప్తిని వ్యక్తం చేసారు. అదే కేజ్రీవాల్‌కు ఆగస్టులోనిర్వహించిన సర్వేలో 58.9శాతం మాత్రమే రేటింగ్‌వచ్చింది. ఇక ఉత్తమ ముఖ్యమంత్రుల జాబితాలో బిజెపి పరంగా యుపి ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ పనితీరుపట్ల పూర్తి సంతృప్తి వ్యక్తంఅయింది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమంతా బెనర్జీ ఢిల్లీ, సిఎం కేజ్రీవాల్ లకు రెండుమూడుస్థానాలు లభించాయి. ఉత్తమ ముఖ్యమంత్రిగా వరుసగా నాలుగోసారి సిఎం యోగి నిలిచినట్లు బిజెపి నేత సత్యకుమార్ ట్వీట్‌చేసారు. తర్వాతస్థానాల్లో నితీష్‌కుమార్ కూడా నిలిచారు.



బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్

# ఒడిశా మంత్రిపై ఎఎస్ఐ కాల్పులు

దాస్ ఛాతీలోకి బుల్లెట్లు దూసుకుపోయాయి. అధికారులు వెంటనే ఆయణ్ని ఆస్పత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో భువనేశ్వర్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించారు. అక్కడే ఆయన ఐసియులో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన గుండెతోపాటు ఎడమ ఊపిరితిత్తిలో రక్తస్రావమైందని, దాంతో ఆయణ్ని బతికించేందుకు చేసిన చివరి ప్రయత్నాలు విఫలమయ్యాయని వైద్యులు తెలిపారు. ఎఎస్ఐ జరిపిన కాల్పుల్లో మంత్రి పక్కన ఉన్న ఓ పోలీస్ అధికారితోపాటు ఓ యువకుడికి కూడా బుల్లెట్ గాయాలైనట్లు తెలుస్తోంది. మంత్రిపై కాల్పులు జరిపిన ఎఎస్ఐ పేరు గోపాల్‌దాస్ అని అధికారులు తెలిపారు. అతడు యూనిఫాంలో ఉండి కాల్పులు జరిపాడని అధికారులు పేర్కొన్నారు. అయితే, అతడు కాల్పులు జరిపిన కారణమేమిటన్నది ఇంకా తెలియదు. ఎఎస్ఐని స్థానిక ప్రజలు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై క్రైంబ్రాంచ్‌లోని సీనియర్ అధికారులతో దర్యాప్తునకు ఆదేశించారు. కిషోర్‌దాస్ కుటుంబానికి ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. కిషోర్‌దాస్ 2019 ఎన్నికల్లో ఝార్సుగుడ నుంచి బిజెడి తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అంతకుముందు కిషోర్‌దాస్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేశారు. ఎన్నికలకు కొన్ని రోజులముందే ఆయన బిజెడిలో చేరారు.

# వసంత్ కుమార్ కన్నుమూత

యాలలో కొనసాగారు. 2004 నుంచి 2014 వరకు పది సంవత్సరాల పాటు ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహించారు. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి మంత్రివర్గాలలో అనేక కీలక శాఖలకు మంత్రిగా వట్టి వసంత్ కుమార్ పని చేసారు. గ్రామీణాభివృద్ధి, పర్యాటక, యువజన సర్వీసులు శాఖ మంత్రిగా పదవులు నిర్వర్తించారు.

**డిప్యూటీ సిఎం కొట్టు దిగ్భ్రాంతి**

మాజీ మంత్రి వసంత కుమార్ మృతి పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు వసంత్ ఎనలేని సేవలు అందించారని సంతాప సందేశంలో పేర్కొన్నారు. 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ఉంగుటూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది అనేక కీలక శాఖలకు రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి జిల్లా అభివృద్ధికి విశేషమైన కృషి చేసారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా ఆయనతో కలిసి పనిచేసిన అనుభవం తనకుందన్నారు. వసంత్‌మృతితో తాను వ్యక్తిగతంగా మంచి మిత్రుడిని కోల్పోయానని విచారం వ్యక్తం చేసారు. జిల్లా రాజకీయాలకు ఆయన మృతి తీరని లోటని నివాళులు అర్పించారు. వసంత్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు.

**జర్నలిస్టుల స్నేహశీలి : సోమసుందర్**

మాజీ మంత్రి వట్టి వసంత్ కుమార్ జర్నలిస్టుల స్నేహశీలి అని ఐ.జె.యు. జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎ.పి.యు.డబ్ల్యూ.జె. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వాధ్యక్షుడు డి.సోమసుందర్ అన్నారు. వసంత్ మృత దేహాన్ని ఆదివారం ఆయన స్వగ్రామం మల్కిమహ్మద్‌పురం (పల్లపూరు)లోని ఆయన నివాసంలో సోమసుందర్ సందర్శించి ఏపీయూడబ్ల్యూజే తరపున ఘనంగా నివాళులు అర్పించారు. వసంత్ కుమార్ మీడియాతో ఎంతో స్నేహ, సౌభ్రాతృత్వభావనతో ఉండేవారని, రాజశేఖర్ రెడ్డి హయాంలో జర్నలిస్టు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంలో ఏపీయూడబ్ల్యూజే చేసిన కృషికి నిరంతరం తోడ్పాటు ఇచ్చారని గుర్తు చేసారు.

మాజీ మంత్రి వట్టి వసంత్ కుమార్ మృత దేహాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులు అర్పించారు. సీనియర్ నేతలు కె.వి.పి.రామచంద్ర రావు, ఎన్.రఘువీరారెడ్డి, పితాని సత్యనారాయణ, పిల్లి సుభాష్ చంద్రబోస్; ఉండవల్లి అరుణ్ కుమార్, కొట్టు విశాల్ తదితరులు వసంత్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# ఉపాధి హామీ కీలకం

త్తులు, గ్రామీణ మంచినీటి సరఫరా తదితర కార్యక్రమాలపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు పలు కీలకాదేశాలు జారీ చేసారు.ఎక్కడైనా ప్రాధాన్యతా క్రమంలో ఉపాధి హామీని చేపట్టాలన్నారు. గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,వైఎస్సా ఆర్ హెల్త్‌క్లినిక్, వైఎస్సా ఆర్ డిజిటల్ లైబ్రరీల నిర్మాణాల పూర్తికి ఉపాధి హామీ పథకం పరిధిలో పూర్తిగా ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.అమూల్ పాల సేకరణ పథకం కింద రాష్ట్రానికి వస్తున్న నిధులను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యత క్రమంలో వీటిని పూర్తి చేయడానికి తగన కార్యచరణతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి జగన్ అన్నారు.బీఎంసీయూలను పూర్తి చేయాలన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి వస్తున్న నిధులను దృష్టిలో ఉంచుకుని ప్రయారిటీ క్రమంలో వీటిని పూర్తి చేయడానికి తగిన కార్యచరణతో ముందుకు సాగాలన్నారు.జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంపై సీఎం జగన్మోహనరెడ్డి సమీక్షను నిర్వహిస్తూ ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ, ప్రాసెస్టలపై అధికారులకు కీలక మార్గదర్శకాలు జారీ చేసారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.వివిధ గ్రామాల్లో మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలను ప్రత్యేక సర్వే ద్వారా గుర్తించిన అధికారులు అటువంటి ప్రాంతాలు దాదాపు 500ల వరకు గతంలో అధికారుల ఇచ్చిన నివేదికలను అనుసరించి పురోగతి తెలిపాలన్నారు..ఇక్కడ సాయిల్ బయెట్రీట్‌మెంట్,వెట్ ల్యాండ్ ట్రీట్‌మెంట్, వేస్ట్ స్టెబిలైజేషన్ పాండ్స్ తదితర పద్ధతుల్లో శుద్ధికి ప్రణాళికను అధికారులు సిఎం జగన్మోహనరెడ్డి అధికారులు నివేదికలకు అనుగుణంగా వ్యవహరించాలన్నారు. నిర్దేశిత పనులను వెంటనే చేపట్టాలన్నారు. వీటన్నింటిని పూర్తి చేయడానికి వ్యవధిని నిర్దేశించుకుని. పనులు పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. కమ్యూనిటి శానిటరీ కాంప్లెక్స్ నిర్వహణపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.నివాస ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండే పరిస్థితులు ఉండకూడదన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందాలన్నారు.ఎఫ్ఎస్‌టీపీ ప్లాంట్లు ఏర్పాటుపైన ప్రణాళికను సీఎం జగన్‌కు అధికారులు వివరించారు.వీటి నిర్వహణపైన దృష్టి పెట్టాలన్నారు.వైఎస్సార్ జలకళపైన సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి ఒక రిగ్గును అప్పగించాలన్నారు. ఆ రిగ్గు ద్వారా రైతులకు బోర్లు వేయాలన్నారు. దీని వల్ల బోర్లు వేసే క్రమంగా ముందుకు సాగుతుందన్నారు. బోరువేసిన వెంటనే మోటారును బిగించాలన్నారు. రోడ్ల నిర్మాణ,నిర్వహణ చాలా కీలకంశంగా గుర్తించాలని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు.గత ప్రభుత్వ హాయంలో రోడ్ల నిర్మాణాన్ని, మరమ్మత్తులను పూర్తిగా గాలికొదిలేసారన్నారు. విస్తారమైన వర్షాలు కారణంగా తమ ప్రభుత్వం వచ్చిన తరువాతరోడ్లు బాగా దెబ్బతిన్నాయన్నారు. వాటిని తక్షణం మరమ్మత్తులు చేయించి,ఉపయుక్తంలోకి తీసుకుని వచ్చామన్నారు.గత ప్రభుత్వం క్రమం తప్పకుండా చేయాల్సిన రోడ్లు నిర్వాహణను వదిలేయడంతో అన్ని రోడ్లను ఒకే సారి నిర్మించి,మరమ్మత్తు చేయాల్సి వచ్చిందన్నారు. ఈ సారి రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలన్నారు. భవిష్యత్తులో రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, నిర్వాహణపై అత్యుత్తమ కార్యచరణ ఉండాలన్నారు. ఏదశలో కుడా నిర్లక్ష్యానికి గురికాకుండా క్రమం తప్పకుండా మెయింటెనెన్స్ పనులు నిర్వహించాలన్నారు.

జగనన్న కాలనీల్లో రక్షిత మంచినీటి సరఫరా జరుగాల్సి వుందన్నారు. ఇందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేనాటికి అక్కడ మౌళిక సదుపాయాలు ఏర్పాటుపైన ధ్యాస పెట్టాలన్నారు. గ్రామాల్లో మంచినీటి పథకాల నిర్వాహణపై ప్రత్యేక శ్రద్ధను పెట్టాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. జగనన్న కాలనీల్లో అంతర్గత దారులు, ఇతర మౌలిక సదుపాయాలు మంచి ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు.ఈ కాలనీలన్ని ప్రత్యేక ఊర్లుగా అభివృద్ధి చెందాలన్నారు. పాఠశాలలు, విలేజీ క్లినిక్కులు,ఇతర సదుపాయాలు, ముఖ్యంగా డ్రెయినేజీ వ్యవస్థ సరిగ్గా ఉండాలన్నారు.జాతీయ స్థాయిలో ఇప్పటికే లక్ష్యాలను అదిగమించి ఉపాధి హామీని నిర్వహిస్తున్నామన్నారు.

జగనన్న కాలనీల్లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ(అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్)ను,అంతర్గత దారులు, మంచినీటి సరఫరా, విద్యుత్తు సదుపాయం,పారిశుద్యం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఈ క్రమంలో జరిగే పనుల్లో పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలుండాలన్నారు, కాలనీలంటే ఇళ్ల సుమహంగా ఉండటం కాదన్నారు, అవసరాన్ని బట్టి వీటిని ఊళ్లగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కాలనీల్లో సకల సదుపాయాలుండాలన్నారు.ఇవి మున్ముందు గ్రామాలు,నగరపంచాయతీలుగా అభివృద్ధి చెందే దిశలో చర్యలుండాలన్నారు.ప్రతి కాలనీలో విద్యాసంస్థ విలేజీ క్లినిక్, బస్‌బేలు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. మార్కెట్ నిర్వహణ ఉండాలన్నారు.ఈ కాలనీల్లో చేపట్టే ప్రతి పనిలోను క్వాలిటీ కన్పించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి జీపీఎస్, ప్రాసెసింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు.ప్రతి వీధి చివరల్లో తడి,పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్యం, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో చెత్త రహితంగా తీర్చిదిద్దే దిశలో చర్యలను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసారు. ఇందులో భాగంగా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమాన్ని పకడ్బందిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ దిశలో అధికారులు ప్రణాళికాయుతంగా కార్యచరణను చేపట్టాలన్నారు.ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు.

## వారం - వర్జ్యం

**30-1-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
నవమి మ.01-50; కృత్తిక రా.01-23
వర్జ్యం మ.12-58 ల 02-37
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**వృషభం:** కుటుంబ ఖర్చులు అధికం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**మిథునం:** భూ వివాదాలు తీరుతాయి. ప్రారంభించిన పనులు పూర్తవుతాయి.

**కర్కాటకం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఆదాయానికి మించిన ఖర్చులు.

**సింహం:** సాహస నిర్ణయం అమలు. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కన్య:** చిరు వ్యాపారులకు పోటీ వున్నా ఎవరి లాభాలు వారికి ఉంటాయి.

**తుల:** స్థిరాస్థి కొనుగోలు చేసే సూచనలు. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**వృశ్చికం:** విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు.సాహితీ మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** సోదరుల మధ్య ఐక్యత లోపిస్తుంది. నూతన వ్యక్తులతో పరిచయం.

**కుంభం:** చిన్ననాటి మిత్రులకు ఆర్థిక చేయూతనిస్తారు. ప్రయాణం లాభిస్తుంది.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆరోగ్యం కుదుట పడుతుంది. వాహన యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రూ.120కోట్లతో ఎస్వీ మ్యూజియంలో 3డి ప్రదర్శన



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవం, ఆనందనిలయంలో కొలువైన మూడునామాల శ్రీవేంకటేశ్వరుని లక్షలాదిమంది భక్తులు వీక్షించినంత అనుభూతి కలిగేలా తిరుమలలోని పురాతన ఎస్వీ మ్యూజియం అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే మ్యూజియంలో వడ్డీకాసుల వేంకటేశ్వరుడి వైభవాన్ని కళ్లకు కట్టినట్లుగా చూపేందుకు టాటా సంస్థ సహకారంతో 120కోట్ల అంచనాలతో అభివృద్ధి పనులు మొదలయ్యాయి. పురాతనకాలం నాటి కళాకృతులు, యుద్ధసామాగ్రి, పాత్రలు, దేవదేవుడికి అలంకరించి కొంతకాలంగా భద్రపరిచిన ఆభరణాలను 3డి విధానంలో వీక్షించి అనుభూతిచెందేలా ఎంతగానో తీర్చిదిద్దుతున్నారు. శ్రీవారి ఆభరణాల విశిష్టత తెలిపేలా ఎస్వీ మ్యూజియాన్ని టిటిడి సరికొత్తగా తీర్చిదిద్దుతోంది. తిరుమలలోని ఎస్వీ మ్యూజియంలో వేలాది పురాతన కళాకృతులు ఉన్నాయి. వీటన్నింటినీ గురించి భక్తులకు తెలిపేందుకు వీలుగా కంటెంట్‌ను టాటా సంస్థకు అప్పగించారు. తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులు ఇష్టదైవం వెంకన్న దర్శనానంతరం ఖచ్చితంగా మ్యూజియం సందర్శించేలా తీర్చిదిద్దుతున్నారు. మ్యూజియంలో గ్రౌండ్‌ఫ్లోర్, మొదటి,రెండవ అంతస్థుల్లో కళాకృతులు ప్రదర్శనకు ఉంచనున్నారు. ఇప్పటికే ఈ పనులు విషయంపై పూర్వ టిటిడి ఇఒలు అనిల్‌కుమార్‌సింఘాల్, డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పూర్వ జెఇఒ కెఎస్ శ్రీనివాసరాజు,ప్రస్తుత ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పనులు మరింత వేగవంతంగా జరిగేలా పర్యవేక్షిస్తున్నారు. మ్యూజియంలో కొన్ని వందల సంవత్సరాలక్రిందటి పురాతన విలువైన వస్తువులు ఉండటంతో వీటిని భవిష్యత్ తరాలవారికి తతెలిసేలా భద్రపరిచేలా చర్యలు తీసుకున్నారు. నిత్యం ఏడుకొండల వేంకటేశ్వర స్వామినిఆనందనిలయంలో దర్శించుకున్న భక్తులకు అదే అనుభూతి కలిగించేలా మ్యూజియం అభివృద్ధి చేయడం వల్ల ఆలయంలో చిన్నచిన్న అసౌకర్యానికి గురైన భక్తులకు ఆ లోటు కనిపించకుండా అనుభూతి చెందేలా మ్యూజియం ఉండేలా చూస్తున్నారు. దాదాపు నాలుగువేలవరకు పురాతన వస్తువులు మ్యూజియంలో ఉన్నాయి.

వీటన్నిటినీ ఎనిమిది గ్యాలరీల్లో ఉంచి ప్రదర్శనకు సిద్దం చేస్తున్నారు. ఏడుకొండలవాడికి రాజులకాలం నుంచి బ్రిటీష్ ప్రభువులు ,భక్తులు పలురకాలుగా కానుకలుగా సమర్పించుకున్న బంగారు,వజ్ర ఆభరణాలను కూడా మ్యూజియంలో 3డి విధానంలో ప్రదర్శించనుండటం ప్రత్యేకతగా నిలవనుంది. దశావతారాల ప్రతిరూపాలు కూడా ఇందులో పొందు పరుస్తున్నారు. ప్రస్తుతం ఎస్వీమ్యూజియాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నారు. ప్రతిరోజూ కూడా స్వామివారి ఆభరణాల 3డి ఇమేజ్ ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నారు. మరి రానున్న వెంకన్న బ్రహ్మోత్సవాలకు ఈ మ్యూజియంను అధునాతనంగా తీర్చిదిద్దే పనులు పూర్తిచేయడానికి కృషి చేస్తున్నారు.

# ఇస్రో సరికొత్త ప్రయోగానికి మళ్లీ ఏర్పాట్లు

## రీయూజబుల్ రాకెట్లలో ఇది మరో శకం

### మొట్టమొదటి రన్‌వే ల్యాండింగ్‌కి సిద్ధమవుతున్న శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట (తడ), జనవరి 29 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రీయూజబుల్ రాకెట్ల తయారీకి కొన్ని సరికొత్త ముందస్తు ప్రయోగాలు చేపడుతోంది. ఇందులో భాగంగా మొట్టమొదటి రన్‌వే ల్యాండింగ్‌కి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. గత నవంబర్‌లోనే ఇటువంటి ప్రయోగం జరగాల్సి ఉండగా, అనివార్య కారణాలతో వాయిదా పడింది. ఇప్పుడు కూడా ఈ ప్రయోగం ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ ఖచ్చితమైన తేదీ వివరాలు తెలియలేదు. అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన రాకెట్లను మళ్లీ పునర్వియోగించుకోవడానికి ఈ తరహా ప్రయోగాలు ఉపయోగపడతాయి. సమయంతో పాటు ఖర్చు కూడా కలిసి వచ్చే అవకాశం ఉన్న కారణంగా పునర్వినియోగ రాకెట్ల వైపు ఇస్రో దృష్టిపెట్టింది. ఇప్పటికే నాసా అనేక రాకెట్ల ప్రయోగాలలో పునర్వినియోగ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పింది. ఆ తరహాలోనే మనం కూడా ఇటువంటి రాకెట్ల తయారీ అవసరాన్ని గుర్తించి వివిధ పరిశోధనలు, ప్రయోగాలు చేపడుతోంది. ఇప్పటికే శ్రీహరికోట నుంచి ఆర్‌ఎల్‌వి టిడి తదితర ప్రయోగాలను విజయవంతంగా చేపట్టింది.

అయితే ఆ ప్రయోగాలు షార్ నుంచి చేపట్టినప్పుడు ఆకాశానికి వెళ్లిన రాకెట్ పరికరాలు సముద్రంలో క్షేమంగా పడితే షిప్‌ల ద్వారా వాటిని భూమికి చేరవేసి తిరిగి ఆ పరికరాలతో రాకెట్లు తయారు చేసుకునే అవసరాన్ని చాటిచెప్పారు. ప్రస్తుతం ఇలా కాకుండా రన్‌వే ల్యాండింగ్‌కి సిద్ధమవుతున్నారు. ఇస్రో ప్రధాన కార్యాలయం ఉన్న బెంగళూరుకు సమీపంలోని చిత్రదుర్గలో హెలికాప్టర్ ద్వారా రాకెట్ ప్రయోగం చేసి తిరిగి భూమికి క్షేమంగా చేర్చడం ఈ ప్రయోగ లక్ష్యం. రన్‌వే ఇందులో కీలక పాత్ర పోషిస్తుంది. హెలికాప్టర్‌ను ఇండియన్ నేవీ వారు సమకూర్చుతున్నట్లు తెలిసింది. రాకెట్ లాంటి పరికరాన్ని హెలికాప్టర్ ద్వారా ఆకాశంలోకి పంపించి తిరిగి పారాచూట్ల సహాయంతో అత్యంత నెమ్మదిగా భద్రంగా రన్‌వేకు చేర్చితే ఈ ప్రయోగం విజయవంతమైనట్లు లెక్క. అది జరిగితే రాకెట్లు కూడా అంతరిక్షంలో చేరిన తర్వాత ఉపగ్రహాలు కక్ష్యలో చేరిన వెంటనే రాకెట్‌లోని కీలక భాగాలు తిరిగి క్షేమంగా భూమికి చేర్చే అవకాశం ఉంటుంది. ఈ విధంగా జరిగినప్పుడు మానవ సహిత ఉపగ్రహాల ప్రయోగాల సమయంలోనూ శాస్త్రవేత్తలకు ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందని నమ్ముతున్నారు. దీనికితోడు ఇటీవల విభిన్న రాకెట్లను పదేపదే ప్రయోగించడం వల్ల క్షేమంగా వాటిని భూమికి చేర్చి ఎక్కువ సంఖ్యలో మళ్లీ రాకెట్లు దేశ విదేశీ ఉపగ్రహాలతో అంతరిక్షంలోకి దూసుకెళ్ల గలిగే సామర్థ్యాన్ని ఇస్రో అందిపుచ్చుకుంటుంది. ప్రైవేటు రాకెట్ల తయారీ, ప్రయోగాలు కూడా మొదలైన కారణంగా ఇటువంటి రీయూజబుల్ ప్రయోగాలకు భవిష్యత్‌లో మరింత ప్రాధాన్యత ఉంటుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు.



ఇస్రో జరపనున్న సరికొత్త ప్రయోగం ఇలా...

TTDevasthanams
TTD Official

## “టిటిదేవస్థానమ్స్” కొత్త మొబైల్ యాప్‌కు అనూహ్యస్పందన

### 24గంటల్లో 10లక్షల యూజర్లు డౌన్‌లోడ్

**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వచ్చే దేశవిదేశాల్లోని భక్తులకు మరింత సులభంగా స్వామిదర్శనం, సేవలు, వసతి తదితర వివరాలు భక్తుల అరచేతిలో తెలుసుకునేలా రూపొందించిన “టిటిదేవస్థానమ్స్” కొత్త మొబైల్ యాప్‌కు అనూహ్యస్పందన లభించింది. ఈ యాప్ ఆవిష్కరించిన 24గంటల్లో సుమారు 10లక్షలపైచిలుకు యూజర్లు మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ఐటి చరిత్రలో ప్రత్యేకతగా చెబుతున్నారు. ఈ యాప్ ద్వారా సామాన్యభక్తులకు కూడా తిరుమలలో శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం, సేవలు, వసతి, అంగప్రదక్షిణ, సర్వదర్శనం, శ్రీవారి సేవ బుక్‌చేసుకునే వెసలుబాటు కల్పించారు. ఈ యాప్‌ను శుక్రవారం ఉదయం తిరుమలలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి,టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆవిష్కరించిన విషయం విదితమే. ఈ మొబైల్ యాప్‌ద్వారానే దర్శనం, వసతి సౌకర్యాలతో బాటు విరాళాలు కూడా అందించే సదుపాయం కల్పించారు. తిరుమలకు సంబంధించిన సమస్తసమాచారం ఈ యాప్‌లో ఉంది. భక్తులు లాగిన్ కావడానికి యూజర్ నేమ్‌తోబటు ఓటిపి ఎంటర్‌చేయాల్సి ఉంటుంది. కంప్యూటర్ వాడటం తెలియని వారు కూడా వినియోగించేందుకు వీలుగా ఈ ప్రపంచస్థాయి యాప్‌ను రూపొందించారు.

## మహాశివరాత్రి ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి, జనవరి 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఫిబ్రవరి 13 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఈ నేపథ్యంలో అధికారులు పరుగులు తీస్తూ కార్యక్రమాలు రూపొందించుకొని ఆచరిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయంలో ఆహ్వాన పత్రికలను ఆలయ కార్యనిర్వహణాధికారి వి కె సాగర్‌బాబు, కొందరు ధర్మకర్తల మండలి సభ్యులు హాజరుకాగా ఆవిష్కరించారు. సాధారణంగా ఈ కార్యక్రమాలను హంగామాగా గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా నిర్వహించటం ఆనవాయితి. గత ఏడాది శివరాత్రికి ముందు ధర్మకర్తల మండలి లేదు. దాంతో శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారధ్యంలో ఆవిష్కరించారు.ఈ ఏడాది ధర్మకర్తల మండలి ఉంది. అయితే ఇప్పటికే ఆలస్యం అయ్యిందని ఆహ్వాన పత్రికలను దూర ప్రాంతా ల్లోని వారికి అందజేయాలని శాసనసభ్యుడు కానీ ధర్మకర్తల మండలి ఛైర్మన్ లేకుండానే నిరాడం బరంగా అదికారులు ఆవిష్కరించారు.

# శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం భక్తుల నిరీక్షణ

## ఉత్తరభారత దేశ కల్కిభక్తులతో కిట కిట



**శ్రీకాళహస్తి, జనవరి 29 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. ఓ వైపు ఆదివారం మరో వైపు శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని కల్కి ఆశ్రమంలో కల్కి, అమ్మాభగవాన్ దర్శనం అవకాశం (ఉత్తర భారత దేశం) కల్పించటంతో కిటకిట లాడారు. పక్కనే సోమవారం కావటంతో కావటంతో పూజలు చేయించుకోవటానికి భక్తులు కిటకిట లాడారు. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిటకిట లాడింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు సూచనలతో భక్తులకు ఎలాంటి ఇబ్బందు ల్లేకుండా ఏర్పాటు చేసారు. ఓ వైపు శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాటు మరోవైపు ఉత్సవాలు ఇంకోవైపు భక్తుల సదుపాయాల్ని పర్యవేక్షించారు. అలాగే తన సిబ్బందిని సమాయత్త పరచారు.తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనం జనం. ఆలయాధికారుల అంచనాల మేరకు ఆదివారం సుమారు 25 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా.

ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు, కర్ణాటకల సరిహద్దుల్లో ఉన్న ‘దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం భక్త జనంతో కిటకిటలాడింది’. కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఒ మోహన్ వారిసహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆయనే స్వయంగా సిబ్బందితో కలసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరుగుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమయ్యారు.ఆదివారం ఇఒ ఎఇఒ విశాఖపట్టణానికి వెళ్లగా ఇక్కడ టెంపుల్ ఇన్స్పెక్టర్లకు బాధ్యతలు అప్పగించారు.

**భక్తుల ఇక్కట్లు:**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్న భక్తులను స్థానికంగా ఓ వైపు ఆటోలు, మరోవైపు లాడ్జిల యజమానులు, ఇంకోవైపు దుకాణం దారులు విచ్చల విడిగా దోపిడిచేస్తున్నారు. ఆలయంలో అడుగుపెట్టినప్పటి నుంచి దళారులు జలగల్లా పీల్చి పిప్పిచేస్తున్నారు. దళారి వ్యవస్థను కట్టడి చేసే పరిస్థితిలేదు. ఇక్కడి దళారులు రాజకీయ నాయకుల నీడలో ఉండటంతో అధికారులు స్పందించే పరిస్థితిలేదు. ఇక్కడ విధి విధానాలు లేదు. పోలీసుల అదుపులేదు. ఎవరికి తోచిన విధంగావారు దోచుకోవటమే లక్ష్యంగా మారింది. బస్సు దిగిన యాత్రికుల్ని ఆటోల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు మభ్యపెడుతున్నారు.దేవస్థానంకు సంబంధించిన బస సదుపాయాలకు సంబంధించి విస్తృతప్రచారంఉన్నా భక్తులు గుర్తించలేకున్నారు. ఆలయానికి సంబంధించి దళారుల రాజ్యమనే విమర్శలు వచ్చినపుడు పరిశీలించి పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దాంతో ఇక్కడకు వచ్చిన భక్తులు నిలువు దోపిడికి గురౌతున్నారు. స్పీడ్ యుగంలో త్వర త్వరగా దర్శనం చేసుకొని వెళ్లాలనే తపనతో దళారులను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేయించుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణేమో సూపర్ కానీ ఫలితం మాత్రం శూన్యం అన్నట్లు మారింది.

# గిరిజన విద్యార్థి వైద్యసేవలకు ఎమ్మెల్యే కృషి



కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో గిరిజన విద్యార్థి

**రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాతవార్త:** పుట్టినప్పటి నుండి తలపెద్దదిగా అయ్యి హైడ్రోసిపలసిస్ వ్యాధితో బాధపడుతూ తల్లిదండ్రులు లేని గిరిజన కొండరెడ్డి తెగకు చెందిన విద్యార్థి వైద్యసేవలకు సహకారం అందించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వ్రాసిన లేఖపై సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహకారం అందించడానికి స్పందించారు. గిరిజన విద్యార్థిని కాకినాడ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివరాలు ఇలాఉన్నాయి. రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ కోసూరివారివీధి గ్రామానికి చెందిన తమదాల సంజీవరెడ్డికి తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోయారు. నానమ్మ సంరక్షణలో ఉంటూ ఇదే గ్రామంలో జిపియస్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడు. గత డిసెంబరు 30 తేదీన ఇదే గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యేకు తలపెద్దదిగా ఉంటూ ఇబ్బంది పడుతున్న గిరిజన విద్యార్థి అనారోగ్య పరిస్థితిని సర్పంచ్ తొంటా ఆదిరాజు స్వయంగా చూపించారు. విద్యార్థికి వెంటనే ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీకార్డు, రేషన్‌కార్డులో చేర్పించి నూతనంగా కొత్తకార్డులను తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహాశీల్దారు అల్లు సత్యనారాయణ, యంపిడిఓ బాపన్నదొర ఏర్పాటు చేసారు.

జెడ్డంగి పిహెచ్‌సిలో జనవరి 19 తేదీన డా.యామిని ప్రియదర్శిని విద్యార్థికి వైద్యపరీక్షలను చేసి కాకినాడ రిఫర్ చేసారు. ఐటిడిఏ అంబులెన్స్‌లో ఎఎన్‌ఎమ్ కుమారి, ఆశవర్కరు రాజులమ్మ విద్యార్థి వెంట వెళ్లారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో న్యూరాలజీ సర్జరీ వార్డులో విద్యార్థి సంజీవరెడ్డిని గిరిజనుల కోసం నియమించిన హెచ్‌వి నీలాద్రి లక్ష్మి ప్రత్యేకంగా చూసుకుంటున్నారు. కోసూరివారి వీధి పాఠశాల మిడ్డేమీల్స్ వర్కరు కోసూరి ధనలక్ష్మి, కుటుంబీకులు ప్రస్తుతం విద్యార్థి వద్ద ఉన్నారు. గత ఏడాది నవంబరు 18 తేదీన వార్తలో “తల్లి తండ్రి లేని గిరిజన బాలుడు వైద్యసమస్యను తీర్చరూ..”అంటూ కథనం వెలువడింది. విద్యార్థి ఆరోగ్య పరిస్థితులను మండల వైఎస్సార్సీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.

# చేనేతల సమస్యలపై సమావేశం

**మంగళగిరి, జనవరి 29, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశాలతో ఆదివారం సీఎంఓ అధికారులు చేనేతల అంశంపై చేనేత విభాగానికి చెందిన పలువురు నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చేనేతకు సంబందించిన పలు అంశాలపై చర్చించడం జరిగిందని తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు సింగరి సంజీవ్‌కుమార్, మంగళగిరి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, పోతుల సునీత, ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి,పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ జింకా విజయలక్ష్మీ, మాజీ ఆప్కో ఛైర్మన్ చిల్లపల్లి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ “యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా” వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి (“నియమాలు & షరతులు”) వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

అద్దంకి (13-02-23): PX19GOL3535440 అక్కయ్యపాలెం జీఎల్ (13-02-23): PI90GOL3540223, 3500208, 3607441, 3599584 అమలాపురం (13-02-23): P5T2GOL3586947, 3659885, 3557580, 3618390, 3553328, 3660633, 3528125, 3635057 అనకాపల్లి (13-02-23): P570GOL3635581, 3558975, 3605831, 3605964, 3601037, 3601090, 3558797, 3535151 అనంత్‌పూర్ (13-02-23): P567GOL3584033, 3541511, 3530400, 3618600, 3646966, 3612178 చీరాల (13-02-23): P6R9GOL3635918, 3501019, 3500906, 3539621, 3539362, 3594520, 3634796, 3587616, 3633788, 3504310, 3601514, 3574445, 3499253, 3651409 కడప (13-02-23): P583GOL3612815, 3605739 ధర్మావరం (13-02-23): P6Z7GOL3511594 ద్వారకానగర్ జిఎల్ (14-02-23): PI52GOL3535351, 3566122, 3554463, 3660437, 3632727, 3553822, 3496773, 3577997, 3568539 ఏలూరు (14-02-23): P566GOL3626935, 3634805, 3629828, 3632692, 3530138, 3629636, 3551633, 3629623, 3554420, 3634466 గిద్దలూరు (14-02-23): PU35GOL3522638, 3640266, 3586913 గుడివాడ (14-02-23): P563GOL3634865, 3505782, 3573290, 3499944, 3559732, 3585895 గూడూర్ (14-02-23): P5N7GOL3555339, 3613299, 3654056 గుంటూర్ (14-02-23): P443GOL3501950, 3500519, 3567925, 3629752, 3527310, 3584842, 3614278, 3523156, 3545011, 3568053, 3567991, 3544765, 3584869, 3602223, 3606386 హెచ్‌బీ కాలనీ జిఎల్ (14-02-23): PI58GOL3571655, 3613312, 3539883, 3518183, 3560423, 3559024 హిందూపూర్ (14-02-23): P4J6GOL3551031, 3515678, 3620170, 3647289, 3605561, 3620494, 3640139, 3620628 జగ్గయ్యపేట (14-02-23): P6I2GOL3645197 జంగారెడ్డిగూడెం (15-02-23): PU29GOL3573762, 3564473, 3600868, 3544368, 3584413, 3593658, 3606452, 3528055, 3652680 కాకినాడ (15-02-23): P469GOL3620710, 3516958, 3573677 కంచర పాలెం జిఎల్ (15-02-23): PI54GOL3641648, 3629640, 3646494, 3506457, 3642251, 3636171, 3636472, 3636392 కాశీబుగ్గ (15-02-23): P6X9GOL3552075, 3606145, 3552176, 3551850 కావలి (15-02-23): P6L6GOL3607156, 3607386, 3640170, 3606672, 3566724, 3552363, 3566575 కొత్తపేట గుంటూరు (15-02-23): P73FGOL3530233, 3644981, 3645073, 3553687, 3499647, 3552437 కూర్మన్నపాలెం జిఎల్ (15-02-23): PI57GOL3539816, 3647004, 3551368, 3621522, 3529937, 3530071, 3611823, 3579921 కర్నూలు (15-02-23): P482GOL3560873, 3566803, 3560854, 3506200, 3619467, 3606677, 3579623, 3560815, 3605558, 3565237 మదనపల్లె (16-02-23): P6Q8GOL3554901, 3554947, 3614258 మధురవాడ జిఎల్ (16-02-23): PI93GOL3594279, 3515960, 3633036, 3632847, 3547126, 3575328, 3580586 మార్కాపూర్ (16-02-23): PW03GOL3518592, 3546110, 3546064, 3546164, 3572203 ముద్రిపాలెం జీఎల్ (16-02-23): PI94GOL3651689, 3657899, 3657456, 3558710, 3621449, 3613340, 3605711, 3504834, 3541122, 3540943, 3545123, 3614342, 3595720, 3541442 నంద్యాల (16-02-23): P4J5GOL3645902, 3552812, 3641567, 3638744, 3574845, 3619743, 3558557, 3552612, 3552723 నరసారావ్‌పేట్ (16-02-23): P6W7GOL3500492, 3594444, 3594791, 3594623, 3509557, 3515707 నెల్లూరు (16-02-23): P468GOL3639714, 3547254, 3512724, 3512783, 3513007, 3557916, 3638639, 3546963, 3547398, 3513066, 3625872, 3512915, 3500820, 3547020, 3647587, 3599282, 3599203, 3608574, 3517865, 3557873, 3608510, 3575564, 3575595, 3572021, 3512678, 3551582 నెల్లూరు జిఎల్ (17-02-23): P19IGOL3546796, 3638454, 3618121, 3558456, 3540557, 3540491, 3510947, 3510866, 3580402, 3558370, 3606106, 3606300, 3540620, 3580643 కొత్త గాజువాక జిఎల్ (17-02-23): PI53GOL3506921, 3613476, 3639534, 3499520 పాత గాజువాక జిఎల్ (17-02-23): PB47GOL3601536, 3607727, 3645492, 3511433, 3639570, 3510419, 3512137, 3595520, 3574681, 3509334, 3500926, 3512205, 3512186, 3584355 ఒంగోలె (17-02-23): P564GOL3504861, 3647425, 3645256, 3564735, 3605339, 3653787, 3647262, 3592815, 3574512, 3592707 పాలకొల్లు (17-02-23): P6Y1GOL3510645, 3510595 పెద్దవాల్టైర్ జిఎల్ (17-02-23): PI56GOL3533428, 3564485, 3511610, 3568073 పెందుర్తి జిఎల్ (17-02-23): PI92GOL3502542, 3500755, 3509480, 3621140, 3521686, 3644921, 3658909, 3657480, 3510658, 3554208, 3632431, 3654548, 3528329, 3598681, 3635408, 3624900, 3524636, 3595680, 3533602, 3565705, 3645760, 3585892, 3552299, 3605873, 3602436, 3608391, 3510161, 3545250, 3516884 పిడుగురాళ్ల (17-02-23): PT59GOL3566920, 3652461, 3652398, 3540790 పిలేరు (17-02-23): P6U9GOL3565458, 3577777, 3550808, 3579178 రైల్వే కోడూరు (17-02-23): PW04GOL3641693, 3625217, 3584659, 3641762 రాజమండ్రి (17-02-23): P467GOL3567405, 3573948, 3574006, 3567477 రాజం (18-02-23): PU36GOL3606370 రాజంపేట (18-02-23): PT66GOL3607558 రవీంద్ర నగర్ జీఎల్ (18-02-23): PI95GOL3533024, 3517350, 3506830, 3600251, 3605613, 3600632, 3565297, 3560261, 3517744 రాయచోటి (18-02-23): P6Y3GOL3632365, 3554233, 3564551, 3578643, 3653078, 3613807, 3658463, 3515363, 3578081, 3641634, 3564537, 3638908 శ్రీకాకుళం (18-02-23): P525GOL3510195, 3511021, 3504238, 3511136, 3620885, 3595042 శ్రీకాళహస్తి (18-02-23): PX96GOL3500830, 3517795, 3633530, 3606733, 3634143, 3585392 సూళ్లూరుపేట (18-02-23): PT47GOL3644654 తాడిపత్రి (18-02-23): P6F5GOL3579155, 3645172, 3578645, 3579941, 3635182, 3578757, 3585340, 3566673, 3547319, 3579044, 3577899, 3547460, 3579937, 3560539, 3577996, 3541015, 3580081, 3585303, 3578919 తణుకు (20-02-23): P6I4GOL3573922, 3620600, 3522335, 3620681, 3605820, 3573686, 3599338 తెనాలి (20-02-23): P5L0GOL3618903, 3504408, 3504482 తిరుపతి (20-02-23): P442GOL3652288, 3638413, 3621212, 3554670, 3510944, 3554047, 3659362, 3554136, 3554654 తుని (20-02-23): P6I3GOL3645708, 3502697, 3626686, 3607785, 3598903, 3614189, 3646442 విజయవాడ (20-02-23): P409GOL3526886, 3516935, 3529546, 3532903, 3523461, 3516035, 3529617, 3528323, 3632665, 3619759, 3579625, 3639770, 3516108, 3538419, 3551509, 3538788 విజయవాడ అడిషనల్ (20-02-23): PA76GOL3523592, 3550740, 3499907 వైజాగ్ (20-02-23): P408GOL3651678, 3619063, 3500839, 3619962, 3632384, 3530126, 3618302, 3612481, 3618918, 3551046, 3544482, 3544466, 3510847, 3614394, 3618206, 3551605, 3573287, 3515507, 3529899, 3528079, 3515959, 3528116, 3619178, 3613004, 3594463, 3634797, 3619092, 3544510, 3554960, 3518131, 3608671, 3559165, 3595360, 3506024, 3506108, 3635131, 3602425, 3534023, 3608546, 3632587, 3571717, 3560647, 3634235, 3572783, 3515621, 3515652, 3595519, 3558646, 3558688, 3510044, 3593405, 3510125, 3530008, 3602514, 3521940, 3527421, 3572213, 3524308, 3584521, 3544519, 3544543, 3620293, 3639331, 3618836, 3638422 వైజాగ్ గోపాలపట్నం జిఎల్ (20-02-23): PB91GOL3629611, 3499268, 3660701, 3496791, 3505383, 3660713, 3645979, 3528856, 3660512, 3660620 విజయనగరం (20-02-23): P470GOL3510429, 3655187, 3655061, 3655064, 3655195, 3654517, 3523900, 3654960, 3654451, 3654753, 3627443, 3602020, 3601813, 3654575, 3654927, 3655134

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

ముఖం ముడతలు పడినా,
హృదయం ముడతలు పడనీయకు.
-తోరుదత్

# దేవుడిపై భారం వేసిన పాకిస్థాన్!

ప్రభుత్వాల నిర్వాకమో, లేక పాలనాపరంగా ఉన్న వైఫల్యాలైనా కావచ్చు. అదీకాదనుకుంటే పెచ్చుమీరిన అవినీతి, అక్రమాలు, ఆశ్రిత పక్షపాతమైనా కావచ్చేమోకాని ప్రస్తుతం పొరుగుదేశం పాకిస్థాన్ తీవ్ర ఆర్థికసంక్షోభంలో కూరుకునిపోయిఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ సైతం ఆంక్షలు ప్రకటించి పరిమితులు విధించడంతో బెయిలౌట్ ప్యాకేజి అందుతుందన్న ధీమా కూడా ఎక్కడా కనిపించడంలేదు. నిత్యావసర వస్తువులు చుక్కలనంటాయి. పెట్రోలు, డీజిల్ ఇలా ఒకటేమిటి అన్నింటికి చెల్లింపుల్లో డాలర్‌నిధులు లేకపోవడంతో పాక్‌ఇపుడు ఇతరదేశాల ఉదారతపైనే ఆధారపడింది. అంతేకాకుండా పాకిస్థాన్ ఆర్థికమంత్రి అయితే ఏకంగా అల్లాపైనే భారం వేసి ముందుకుపోతున్నామని చెప్పారు. సంస్థాగత లోపాలను సవరించుకుంటూ, సమతుల్యం చేసుకుంటూ ముందుకు పోవాల్సిన తరుణంలో తమదేశం అల్లాపేరుమీద ఏర్పడినందున భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండాలంటే అల్లాయే ఏదో ఒకటి చేయకపోరని మరీ చెప్పుకొచ్చారు. అదికూడా ఒక కీలకమైన ముఖ్యులు, పలువురు మేధావులు వివిధ రంగాల నిపుణులు పాల్గొన్న సమావేశంలో ఆర్థిక మంత్రి ఇషాక్‌ధర్ చేసిన వ్యాఖ్యలు అందరినీ నివ్వెరపోయేలా చేసాయి. పాకిస్థాన్‌ను అభివృద్ధిపథంలోకి తీసుకురావడం అల్లాదే బాధ్యత అనిఅన్నారు. ప్రపంచంలో ఒక్కపాకిస్థాన్ మాత్రమే ఇస్లామ్‌పేరిట ఏర్పాటయిందని అందువల్ల అల్లా అనుగ్రహంతో వచ్చినందున దేశ అభివృద్ధికూడా ఆయనదే బాధ్యత, ఆయనపైనే భారం వేసామని చెప్పుకొచ్చారు. అల్లాపాకిస్థాన్ సృష్టించినట్లయితే ఆయనే పరిరక్షిస్తారని, అభివృద్ధిచేసి ప్రకాశింపచేస్తారని మరీ ఆర్థికమంత్రి కుండ బద్దలుకొట్టినట్లు చెప్పారు. ఒక ప్రభుత్వ కేబినెట్‌లో అత్యంత కీలకమైన ఒకవిధంగా చెప్పాలంటే నెంబర్‌టూ స్థానంలో ఉన్నమంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రపంచం యావత్తూ నివ్వెరపోయేలాచేసింది. ప్రస్తుత ప్రభుత్వం ముందు అనేక సవాళ్లున్నాయని చెపుతూ ఇమ్రాన్‌ఖాన్‌పై విమర్శల దరువువేసారు. పనామా కుంభకోణాలపేరుతో నవాజ్‌షరీఫ్‌ప్రభుత్వాన్ని కూలదోసివచ్చిన ప్రభుత్వంఅనేక లోపభూయిష్ట విధానాలు అమలుచేయడంతో నేటి ఆర్థిక సంక్షోభానికి కారణమైందంటూ చెప్పుకొచ్చిన ఆర్థికమంత్రి తమ ప్రభుత్వం ఏంచేస్తుందన్నది మాత్రం స్పష్టంచేయలేదు. దక్షిణాసియాలో అద్భుత పనితీరు చూపిచేపాకిస్థాన్ స్టాక్ మార్కెట్‌లో స్టాక్స్ అన్నీ కుప్పకూలుతున్నాయి. నవాజ్‌షరీఫ్ కాలంలో ప్రపంచంలోనే ఐదోర్యాంకు సాధించింది. దిగుమతులు చెల్లింపులకు సైతం డాలర్‌కరెన్సీలేని పాకిస్థాన్ తీవ్ర ఆర్థికసంక్షోభంలో ఉంది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు 923 మిలియన్ డాలర్లు క్షీణించి 3.68 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. పాకిస్థాన్ ఐఎంఎఫ్ నుంచి 2019లో ఆరుబిలియన్ డాలర్లు బెయిలౌట్ ప్యాకేజిని అందుకోగలిగింది. మరో 1.1 బిలియన్ డాలర్లను గత ఏడాదే సాధించుకున్నప్పటికీ వరదల రూపంలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో పరిస్థితిలో ఎంతమాత్రం మార్పు రాలేదు. ఆర్థిక పునరేకీకరణలో విఫలం కావడంతో పాకిస్థాన్‌కు నిధులు పంపిణీని ఐఎంఎఫ్ నిలిపివేయడంతో మరోసారి దాయాది పరిస్థితి దిక్కుతోచని విధంగా తయారయింది. ప్రస్తుతం డాలర్‌తో రూపాయి మారకం విలువలు 200కి చేరిందంటేనే పాకిస్థాన్ సంక్షోభ పరిస్థితులను అర్థం చేసుకోవచ్చు. ఒక్కరోజులోనే 12 రూపాయలు క్షీణించింది. ఇంటర్‌బ్యాంక్ మారకం విలువల రేటులో అన్ని కరెన్సీల కంటే అత్యంత తక్కువస్థాయికి పడిపోయింది. చుట్టుముడుతున్న పరిస్థితులవల్లనేమో ఏమోకాని ఆర్థిక మంత్రి ప్రస్తుతం పాకిస్థాన్‌ను అల్లాయే కాపాడతాడంటూ వ్యాఖ్యలు చేసారనిపిస్తోంది. ప్రపంచంలో తమ దేశం మాత్రమే ఇస్లాం పేరిట స్థాపితం అయిందని, అందువల్ల అల్లా తమ దేశంపట్ల ప్రత్యేక శ్రద్ధతో చూస్తారన్న ధీమాను వ్యక్తం చేయడం చూస్తుంటే పాలకుల వైఫల్యాల నుంచి గట్టెక్కేపరిస్థితులు కనిపించక, తీవ్ర అసహనంతోనే ఈ వ్యాఖ్యలు చేసారనిపిస్తున్నది. అందులోనూ ఆర్థిక మంత్రిత్వశాఖ లాంటి కీలక శాఖను పర్యవేక్షిస్తున్న మంత్రి స్వయంగా ఈ వ్యాఖ్యలు చేయడాన్ని చూస్తుంటే ఎంతో చేయాలని తపనఉన్నా ఏమీ చేయలేని పరిస్థితిని, నిస్సహాయతను స్పష్టంచేసినట్లుగా కనిపిస్తోంది. అదేమి దురదృష్టమోకానీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం కింద పాలనాపగ్గాలు చేపట్టిన మరుసటిరోజు నుంచి పాకిస్థాన్‌లోని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి పెనుసవాళ్లు చుట్టుముట్టాయి. గల్ఫ్‌దేశాలనుంచి కానీ ఇస్లామిక్ దేశాల కూటమి నుంచి కూడా ప్రస్తుత పాలక ప్రభుత్వానికి అంతంతమాత్రంగానే సాయం అందుతోంది. నిన్నమొన్నటివరకూ పెద్దన్నగా అండగా నిలిచిన సౌదీ కూడా ఇపుడు ఆశించిన స్థాయిలో ఉదారతను చూపించడంలేదనే ఆక్రోశం పాక్ పాలకుల్లో కనిపిస్తోంది. మరో పక్క పెద్దదిక్కుగా నిలిచి ప్రాజెక్టులకు నిధులు సాయం చేస్తూ, భారీ ప్రాజెక్టులను ఆధునీకరించుకుంటూ స్వామి కార్యంతోపాటు స్వకార్యాన్ని కూడా చైనా చక్కబెట్టేసుకుంటున్నది. ఇచ్చిన రుణం, నిధులు ముక్కుపిండి మరీ వసూలు చేస్తోంది. ఈతరుణంలో అలిసి సొలిసిన ఆర్థిక మంత్రికి దేవుడుగుర్తుకురావడం సహజపరిణామమే. అందువల్లనే పరిస్థితులకు అనుగుణంగా తీవ్ర అసహనం, సవాళ్లకు ఎదురీత వంటి వాటితో పాకిస్థాన్‌ను అల్లాయే పరిరక్షించకపోతాడా అంటూ ఆర్థికమంత్రి తన వింతవైఖరిని బయటపెట్టుకున్నారు. అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవడంతోపాటు అగ్రరాజ్యాల నుంచి రుణసమీకరణ పెట్టుబడుల సమీకరణతో దేశాన్నిగట్టెక్కించాల్సిందిపోయి అంతాఆయనే అన్నీఆయనే అంటూ దేవుడిపై భారంవేసి చేతులుదులిపేసుకుంటే పాలక ప్రభుత్వ మనుగడకు చివరిరోజులు దాపురిస్తాయని గుర్తెరగాలి.


> కాలం మారినా, స్థలం మారినా మనసు మారదు. దాని స్థలంలోనే అది ఉంటుంది.
>
> మిల్టన్



> పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.
>
> రహీమ్‌ఖాన్



## ప్రజావాక్కు



### అధికారులపై దురుసు ప్రవర్తన?

ప్రభుత్వ పాలనలో ప్రజాప్రతినిధులు, అధికారుల పనితీరు ఎంతో ముఖ్యం. ఇరువురి సమన్వయంతోనే ప్రజాసమస్యలు, సర్కారు అభివృద్ధి పనులు ముదుకు సాగుతాయి. అయితే అక్కడక్కడ వీరిసమన్వయ లోపంతో అధికారులపై ప్రజాప్రతినిధులు దురుసుగా ప్రవర్తిస్తూ అవమానిస్తున్నారు. అందులో ఎక్కువగా మహిళా ప్రజాప్రతినిధుల భర్తలు ఉండడం గమనార్హం. దీనికి గణతంత్ర దినోత్సవం రోజున కరీంనగర్ జిల్లా మానుకొండూరు మండల పరిషత్తు కార్యాలయంలో ఏఇ తిరుపతిపై ఎంపిపి సులోచన భర్త శ్రీనివాస్ రెడ్డి దురుసుగా ప్రవర్తించి నీటిసీసా విసరడమేనిదర్శనం. పిహెచ్‌సి నిర్మాణ భూమి పూజ గురించి ఎఇని ఎంపిపి భర్త అడిగే హక్కు ఎక్కడిది. ఇది అధికారపార్టీ ప్రజాప్రతినిధుల దురహంకారంగా భావించవచ్చు. అధికారుల స్థాయిని మరచి చిల్లరగా ప్రవర్తిస్తున్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థలో ఇది ఎంతవరకు సమంజసం. వారి పట్ల దురుసు ప్రవర్తనా? అధికారుల విధులకు ఆటంకం కలిగించినా, దూషించిన సామాన్యులపై కేసులు మోపుతున్నారు. మరి ప్రజప్రతినిధులపై ఎందుకు చర్యలు తీసుకోరు?

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### ఎరువుల కొరత పట్టదా?

ముఖ్యమంత్రి సొంత జిల్లాతోసహా రాష్ట్రవ్యాప్తంగా రబీ పంటలకు కావల్సిన ఎరువులు లభించక రైతులు ఇబ్బందిపడుతున్నారు. క్షేత్రస్థాయిలో ఆర్‌బికెలు చేష్టలుడిగి చోద్యం చేస్తున్నాయి. వ్యవసాయశాఖలో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో సమస్య మరింత జటిలమయింది. పాలకుల నిష్క్రియాప్రియత్వంతో రైతులు అన్నివిధాలా నష్టపోతున్నారు. ఈ ప్రభుత్వంలో ఎక్కువగా నష్టపోతున్నది రైతాంగం అని చెప్పకతప్పదు. 70శాతం మంది వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తున్న రాష్ట్రంలో ఇలాంటి దుస్థితి రావడం దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రహస్యం ఎందుకు?

ఆంధ్రప్రదేశ్‌కు జిఎస్టీ ఇతర రూపాల్లో వచ్చిన రూ.982 కోట్లు కేంద్రం వెనక్కి తీసుకోలేదని మంత్రి బుగ్గన వివరణ ఇచ్చారు. ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు సాంకేతిక సమస్యల వలన వారం, పది రోజులు ఆలస్యమవుతున్నాయని చెప్పారు. పనిలో పనిగా గత ప్రభుత్వంపై బురద జల్లి, తాను తక్కువ వడ్డీకి అప్పు తీసుకువస్తున్నట్లు సమర్థించుకున్నారు. అయితే తీసుకువస్తున్న అప్పుల నుండి, విడుదల చేస్తున్న జి.ఓల వరకు ఎందుకు రహస్యంగా ఉంచుతున్నారు.

-కె. అశోక్‌కుమార్, విజయవాడ

### ప్రాతిపదిక ఏది?

జనసేనతో పొత్తు కొనసాగుతుందని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పదేపదే ప్రకటనలు చేస్తున్నారు. అయితే జనసేన పార్టీతో ఏ సందర్భంలోనూ రాష్ట్ర బిజెపి వారు కలిసిపాల్గొన్న దాఖలాలు లేవు. పొత్తుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ లేదు. కనీస ఉమ్మడి కార్యాచరణ లేదు. అలాగే బిజెపి వారు తెలుగుదేశంతో పొత్తు లేదంటుంటే అందుకు విరుద్ధంగా జనసేన పావులు కదపడం చూస్తున్నాం. ఈ పోకడ ఇరు పార్టీలకు మంచిదికాదు. ప్రజాక్షేత్రంలోస్పష్టత, పారదర్శకత లేకుండా ప్రజావిశ్వాసాన్ని పొందలేరు. బిజెపి విషయానికి వస్తే వారు అధికార పార్టీతో లాలూచీ రాజకీయం నెరుపుతున్నారన్న భావన ప్రజల్లో బలంగా ఉంది. జనసేన పార్టీ వారు ఈ వాస్తవం పరిగణనలోకి తీసుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అహర్నిశలు శ్రమించాలి

భారత్‌లోని మొత్తం సంపదలో 40 శాతం కేవలం ఒక్క శాతం ధనవంతుల దగ్గరే ఉన్నదని, అట్టడుగున ఉన్న 50 శాతం జనాభా వద్దకేవలం మూడు శాతం సంపద మాత్రమే ఉన్నదని ప్రముఖ హక్కుల సంస్థ ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ భారత్‌లోని ఆర్థిక అసమానతలపై సర్వైవల్ ఆఫ్ ది రిచెస్ట్ ఆర్థిక వేదిక వార్షిక సమావేశం సందర్భంగా నివేదికను వెల్లడించింది. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా భారత్‌లో పరిస్థితి ఇంత దారుణంగా ఉండటం, ధనవంతులు మాత్రమే బాగుపడడం మిక్కిలి శోచనీయం. మేము అదిచేసాం, ఇదిచేసాం అని గొప్పలు చెప్పుకునే నాయకులు ఇకనైనా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఒట్టి మాటలు కట్టిపెట్టి, గట్టిమేలు తలపెట్టాలి. అట్టడుగున ఉన్న వారి అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### ప్రచార సాధనంగా రేడియో

మోడీ పాల్గొనే ప్రతి ఒక్క కార్యక్రమాన్ని తప్పనిసరిగా ప్రత్యక్ష ప్రసారం చేస్తుంటుంది ఆల్ ఇడియా రేడియో. జాతీయ వార్తల్లోనే కాక ప్రాంతీయ వార్తలు, గంట గంటకు ప్రసారమయ్యే వార్తల ముఖ్యాంశాల్లోనూ మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి చెబుతుంటుంది. ఇవి చాలక ప్రత్యేక కార్యక్రమాలను కూడా ప్రసారం చేస్తుంటుంది. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకేమో అంతగా ప్రాధ్యాత ఇవ్వడం లేదు. నామ్‌కే వాస్తేగా చెప్పి ఊరుకుంటోంది. మోడీ ప్రధాని అయ్యాక అన్ని వ్యవస్థలు భ్రష్టుపట్టిపోయాయి. విశ్వసనీయతను కోల్పోయాయి. ఆల్ ఇండియా రేడియో వాటిల్లో ఒకటిగా ఉంది.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యా ప్రగతిలో మన ప్రస్థానం?

**స్వాతంత్య్రంవచ్చిన తొలినాళ్లలో కేవలం 12శాతంఅక్షరాస్యత, 2.10లక్షల పాఠశాలలతో ప్రారంభించిన ప్రయాణం నేడు 77.70 శాతం అక్షరాస్యత, 15,09,136 లక్షల బడులతో విరాజిల్లుతుంది. నేటికి మనదేశం విద్యాప్రగతి పథంలో పయనిస్తున్నప్పటికీ, ఇంకా వేగాన్ని పెంచుకొని ప్రపంచ దేశాలకు మనదేశం విద్యా ప్రధాన కేంద్రంగా బాసిల్లేలా పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయాలి. ప్రపంచ జనాభాలో చైనాదేశాన్నిమించి మనం మొదటిస్థానం చేరుతున్నట్టు తెలుస్తుంది. అలాంటివేళ పాలకులు ఇంకా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సమకాలీనసవాళ్లకు ధీటైనవిధాన నిర్ణయాలతోపాలన సాగించాలి. ఇదే తక్షణ కనీస బాధ్యతనేది విస్మరించరాదు.**



మేకిరి దామోదర్

ఆది మానవ దశ నుంచి ఆధునిక మానవుని సమకాలీన వికాసానికి, శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి, చైతన్యానికి ప్రధాన కారణం విద్య. లోకాలు నశించినా విద్యనశించదు. నిజంగా చెప్పాలంటే సంపద అంటే విద్య మాత్రమే. దీనిని పాలకులు, వారసులకు బాధ్యతతో అందించాల్సి ఉంది. మిగిలినది ఏది అసలైన సంపద కానేకాదు. అలా పూర్వకాలం నుండే మన భారతదేశం ప్రపంచ దేశాలకు విద్యాధామంగా విరాజిల్లింది. గణితం, ఖగోళం, ఆయుర్వేదం, తత్వశాస్త్రం వంటి వాటికి కేంద్రబిందువు. ఆ కాలంలో చైనా, ఇండోనేషియా, కొరియా, జపాన్, పర్షియా, మయన్మార్, టర్కీ మొదలగు దేశాల విద్యార్థులు ఇక్కడే విద్య నేర్చుకున్నారు. నాటి నుండి భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా మనదేశం నిలిచింది. స్వాతంత్య్రానికి ముందే ఆంగ్లేయులు మద్రాస్, బొంబాయి, బెంగాల్ తదితర ప్రాంతాల్లో ఓ సర్వే చేశారు. ప్రాంతీయ భాషల్లో పాఠశాలలు విరివిగా ఉన్నాయని, నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఆ సర్వేలో తెలుసుకున్నారు. అంతేకాదు ఐరోపా ఖండంలోని పాఠశాలలన్నీ కలిపినా భారతదేశంలోని బడులకు సరిపోవని ఆ సర్వే నిర్ధారించింది. ఒకసారి బ్రిటిష్ పార్లమెంట్‌లో 1835 ఫిబ్రవరి రెండున మైకేల్ అనే పార్లమెంటేరియన్ ప్రసంగిస్తూ నేను భారతదేశమంతటా పర్యటించాను, అక్కడ దారిద్య్రమే లేదు. ఆ దేశంలో మహత్తర సంపద ఉండుటకు కారణం ఆదేశ విద్యావిధానమే అన్నారు. భారతీయ విద్యావిధానాన్ని ధ్వంసం చేయకపోతే దానిని బానిసగా మార్చలేం అన్నారు. అలా మొదలైన ఆంగ్లేయ పాలకుల కుట్రలు, కబంధహస్తాల్లో మన సంపద దోపిడీతోపాటు దేశంలో మెకాలే విద్యావిధానాన్ని ప్రవేశపెట్టి గురుకుల విద్యను ధ్వంసం చేశారు. ఆనాటి నుండి మొదలైన విద్యావిధ్వంసంతో మన చదువుల రూపురేఖలు మారిపోయి, భారతీయ సమాజాన్ని బానిస బతుకులుగా మార్చబడినాయి. మనదేశానికి స్వాతంత్య్రం వచ్చాక విద్యావ్యవస్థను సరిదిద్దే క్రమంలో అనేక ఆటుపోటులు ఎదుర్కొని నిలదొక్కుకుంటుంది. ఓనమాల దశ నుంచి విశ్వవిద్యాలయ, సాంకేతిక విద్యల వరకు ఎన్నో విజయాలు సాధించాం. మేధాసంపత్తి, నైపుణ్యాలలో మన భారతీయులే ప్రముఖులై నేడు వారు ప్రపంచ దిగ్గజ సంస్థలకు, కంపెనీలకు అధిపతులైనారు. వారంతా మన దేశంలోనే విద్య నేర్చుకున్నారు, మనవారే. మనదేశంలో విద్యాభివృద్ధి కొనసాగుతున్నప్పటికీ, ఇంకా చేరుకోవలసిన గమ్యాలు, ఛేదించాల్సిన సవాళ్లు చాలానే ఉన్నాయి. స్వాతంత్య్రం అనంతరం దేశ విద్యారంగంలో మార్పుల కోసం విద్యాకమిషన్లు వేశారు. భారత ప్రభుత్వచట్టం 1935 ప్రకారం విద్యను అందించే బాధ్యత రాష్ట్రాలది. అలా కాకుండా దేశవ్యాప్తంగా ఒకే విద్యావిధానం ఉండాలని జాతీయ విద్యావిధానం నిర్దేశించడంతో 1976లోరాజ్యాంగ సవరణ చేపట్టి, విద్యను ఉమ్మడిజాబితాలో చేర్చారు. జాతీయ చట్టాల స్ఫూర్తి దెబ్బతినకుండా రాష్ట్రాలు తమ అవసరాల మేరకు వాటిని మార్పులతో అమలు చేస్తున్నాయి. ఇలా కేంద్ర, రాష్ట్రాల ఉమ్మడి కృషితో విద్యాభివృద్ధి కొనసాగుతున్నది. 1947లో విద్యకు కేంద్ర బడ్జెట్ రూ.1.38 కోట్లు కేటాయించగా నేడు రూ. 1.04 లక్షల కోట్లు. నాడు అక్షరాస్యత 12 శాతం ఉంటే నేడు 77.70 శాతం. విద్యార్థుల సంఖ్య నాడు (పాఠశాల, ఉన్నత విద్య కలిపి) 39.50 లక్షలుంటే నేడు అది30.29 కోట్లు. మనకు స్వాతంత్య్రం వచ్చేనాటికి 20 విశ్వవిద్యాలయాలుగా ఉండగా ఇప్పుడు అవి 1,055కు పెరిగినాయి. అలాగే నాడు ఇంజినీరింగ్ కళాశాలలు



కేవలం 33 ఉండేవి. ఇప్పుడవి ఏకంగా 3,600లకు చేరాయి. దేశంలో ప్రస్తుత విద్యార్థుల సంఖ్య 44.50 కోట్లకు చేరినారు. ఇది రష్యా, పాకిస్థాన్, బ్రిటన్ల మొత్తం జనాభాతో సమానం. అలాగే 1947 లో కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి చేసిన ఖర్చు రూ.1.38 కోట్లు. అదే నేడు రూ.1.04 లక్షల కోట్లు. అమెరికా తర్వాత ప్రపంచంలో అత్యధికంగా ఆంగ్లం మాట్లాడుతుంది మన భారతీయులే. మనదేశం తర్వాత స్వాతంత్య్రం పొందిన దేశాలు విద్యాపరంగా మనకంటే ముందున్నాయి. విముక్తిలో వెనుక, విద్యలో ముందు 1948లో విముక్తి పొందిన దక్షిణ కొరియా 100 శాతం అక్షరాస్యతకు చేరుకుంటుంది. ప్రతిష్టాత్మకంగా క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్ పొందిన తొలి వంద యూనివర్సిటీల్లో ఏకంగా ఆరు వీరివే. పరిశోధనలకు అత్యధికంగా జిడిపిలో 4.91 శాతం ఖర్చు చేస్తున్న రెండవ దేశం ఇదే. 1948లో విముక్తి పొందిన ఇజ్రాయిల్, బర్మా అలాగే 1961లో విముక్తి పొందిన దక్షిణాఫ్రికా దేశాలు సంపూర్ణ అక్షరాస్యత దిశగా పయనిస్తున్నాయి. పరిశోధనలపై జిడిపిలో అత్యధికంగా ఇజ్రాయిల్ 4.95 శాతం ఖర్చు చేస్తుంది. 19-24మధ్య వయసు భారతీయుల్లో ఐదుశాతం మంది వృత్తి విద్యను నేర్చుకుంటుండగా అదే అమెరికాలో 52 శాతం, జర్మనీలో 75శాతం, దక్షిణ కొరియాలో 96 శాతం మంది శిక్షణ పొందుతున్నారు. 2021గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 132దేశాల్లో భారతదేశం 46వస్థానం. ఇలా ప్రపంచస్థాయిలో మనకంటే వెనుకకు విముక్తి పొందిన దేశాలు ముందడుగు వేయడం గమనార్హం. వారి విధానాల నుండి స్ఫూర్తి పొంది, మనం ముందుకు వెళ్లాల్సి ఉంది. భారతదేశానికి స్వాతంత్య్రం సిద్ధించి 75వసంతాల అమృతోత్సవాలు జరుపుకున్నాం. వందశాతం అక్షరాస్యత సాధనలక్ష్యంగా సాగుతున్న దశాబ్దాల విద్యాకృషిలో అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాం. సమర్థులైన బోధకులు, మౌలిక వసతులు, నిధుల కొరత వేధిస్తూనే ఉంది. అయినా దృఢ సంకల్పంతో మనదేశం ముందడుగు వేస్తుంది. ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యాకేంద్రంగా మనదేశం పరిఢవిల్లుటకు నిపుణులు కొన్ని సూచనలు చేశారు. ప్రభుత్వాలు విద్యకు బడ్జెట్‌లో జిడిపిలో ఆరుశాతం నిధులు కేటాయించాలి. విద్యావ్యవస్థలో అన్ని స్థాయిల్లో సమర్థులైన బోధకులను తయారు చేసుకోవాలి. అత్యుత్తమ పాఠ్యప్రణాళికలు, మూల్యాంకన పద్ధతులను పాటించాలి. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల్ని, నైపుణ్యాల్ని మెరుగుపరచాలి. శాస్త్ర, సాంకేతిక, ఇంజినీరింగ్, గణిత, సైన్స్ రంగాల్లో బోధన, పరిశోధనల్లో బలోపేతం చేయాలి. యువతను ఉపాధి, ఉద్యోగ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే సంస్కృతిని చదువుల్లో భాగం చేయాలి. ఇంటర్ విద్యలోని 27శాతం మందే ఉన్నతవిద్యలో అడుగుపెడుతున్నారు. దాన్ని 2035 నాటికి 50 శాతానికి పెంచాలి. అందరికీ విద్యను అందుబాటులోకి తెచ్చి 100 శాతం అక్షరాస్యత పాటించాలి. ప్రతి విద్యార్థికి ఉద్యోగ, ఉపాధులు లభించేలా దేశంలో వృత్తి విద్యల ప్రాధాన్యతపెంచాలి. దేశంలో పరిశోధన అభివృద్ధి పత్రాల సమర్పణకే పరిమితం కాకుండా ఉత్పత్తి దశకు తీసుకెళ్లేలా పారిశ్రామిక ఆధారిత పరిశోధనలను ప్రోత్సహించాలి. ప్రపంచ ర్యాంకింగ్‌లో పటిష్ట ప్రణాళికలతో సమర్థ ఆచరణతో అంతర్జాతీయ సహకారం తీసుకొని విద్యానాణ్యత ప్రమాణాలు గణనీయంగా పెంచుకోవాలి. ప్రపంచదేశాల్లో విద్యాప్రగతి పథంలోని దేశాలస్ఫూర్తిని, విధానాలను, నిపుణుల సూచనలమేరకు మన పాలకులు అనేక సవాళ్లను అధిగమిస్తూ, మనదేశ విద్యారంగం గణనీయమైన ప్రగతిని సాధించాలి. స్వాతంత్య్రంవచ్చిన తొలినాళ్లలో కేవలం 12శాతంఅక్షరాస్యత, 2.10లక్షల పాఠశాలలతో ప్రారంభించిన ప్రయాణం నేడు 77.70 శాతం అక్షరాస్యత, 15,09,136లక్షల బడులతో విరాజిల్లుతుంది. నేటికి మనదేశం విద్యాప్రగతి పథంలో పయనిస్తున్నప్పటికీ, ఇంకా వేగాన్ని పెంచుకొని ప్రపంచ దేశాలకు మనదేశం విద్యా ప్రధాన కేంద్రంగా బాసిల్లేలా పాలకులు చిత్తశుద్ధితో కృషిచేయాలి. ప్రపంచ జనాభాలో చైనాదేశాన్నిమించి మనం మొదటిస్థానం చేరుతున్నట్టు తెలుస్తుంది. అలాంటివేళ పాలకులు ఇంకా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సమకాలీనసవాళ్లకు ధీటైనవిధాన నిర్ణయాలతోపాలన సాగించాలి. ఇదే తక్షణ కనీస బాధ్యతనేది విస్మరించరాదు. ●

# ఆర్థిక మాంద్యం ముంగిట యావత్ ప్రపంచం

ఐ.ప్రసాదరావు

ఈ సంవత్సరంలో, 2008 ఆర్థిక మాంద్యాన్ని మించిన మాంద్యం ప్రపంచాన్ని చుట్టనుందని ఐక్యరాజ్య సమితి, ఐ.ఎమ్.ఎఫ్ నివేదికలు హెచ్చరిస్తున్నాయి. దీనిలో భాగంగా ప్రపంచంలో పేరుపొందిన టెక్ కంపెనీలు వేలసంఖ్యలో ఉద్యోగాలు తొలగిస్తున్నాయి. తాజాగా గూగుల్ సంస్థ 12వేల మందికి ఉద్వాసన పలకడంతో యావత్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇటీవలకాలంలో మెటా, ట్విట్టర్, ఇన్ఫోసిస్, మైక్రోసాఫ్ట్, బైజుస్, అమెజాన్, సిగ్గీ వంటి సంస్థలు వేల సంఖ్యలో ఉద్యోగస్తులను ఇంటికి పంపుతున్నాయి. ఇప్పటికే అనేక మందిని క్యాంపస్ సెలక్షన్‌ద్వారా సెలక్షన్ చేసినా, కాల్ లెటర్స్, నియామక ఉత్తర్వులు ఇవ్వడం లేదు. చాలా మంది నిరాశలో ఉంటూ, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి. 2025 వరకూ ఈ ఆర్థిక సంక్షోభం కొనసాగుతుందని వివిధ అంతర్జాతీయ సంస్థలు అంచనా వేయడం జరిగింది. దీనికి ప్రధాన కారణం కొవిడ్‌కాలంలో అన్ని పరిశ్రమలు మూతపడ్డా, సాఫ్ట్‌వేర్ రంగం మాత్రం అన్నిదేశాల్లో ఊపందుకుంది. అన్ని పనులు ఆన్‌లైన్‌లో జరగడంతో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగినాయి. సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులు కూడా భారీగా పెరిగాయి. ఆన్‌లైన్ ద్వారా విద్య, మెడిసిన్, మీటింగ్‌లు, రకరకాల సేవలు, వ్యాపారాలు భారీఎత్తున జరగడంతో ఉవ్వెత్తున సేవారంగం ఎగిసింది. ప్రస్తుతం సామాన్య పరిస్థితులు నెలకొనడంతో మిగిలిన వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు యధావిధిగా పనిచేయడంతో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు తీసేపనిలోవివిధ కంపెనీలు నిమగ్నమై ఉన్నాయి. దశలవారీగా ఇంటికి పంపే పనిలో ఉన్నాయి. దీనికితోడు ద్రవ్యోల్బణం, అధిక ధరలు, బ్యాంక్ వడ్డీరేట్లు, నిర్వహణాభారం పెరుగుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కూడా ఉద్యోగాల కోతకు కారణం అని గుర్తెరగాలి. ఇక రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కూడా సప్లయ్ చైన్‌కు ఆటంకం, ధరలు పెరుగుదలకు కారణం అవడంతో చాలా టెక్ కంపెనీలు, ఖర్చుతగ్గించుకునే క్రమంలో వేలసంఖ్యలో ఉద్యోగులను ఇంటికి సాగనంపుతున్నాయి. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ముప్పై లక్షల ఉద్యోగాలు గాలిలో కలిశాయి. దీంతో నిరుద్యోగం పెరిగి, కొనుగోలు శక్తి పడిపోతుంది. వస్తు ఉత్పత్తి తగ్గి, పారిశ్రామిక రంగం కుదేలైపోతుంది. ఈ విధంగా ఎగుమతులు తగ్గి దాదాపు అన్ని దేశాలు విదేశీ మారక ద్రవ్యం కోల్పోయి, ఆర్థికాభివృద్ధి రుణాత్మక దిశగా పయనించి, అనేక దేశాలు మరెన్నో శ్రీలంకలుగా కళ్లముందు కదలాడే పరిస్థితి దాపురించనుంది. ఈ ఆర్థిక సంక్షోభం ప్రస్తుతం యూరోప్ దేశాల్లో చురుగ్గా దావానలంలా చుట్టుముడుతుంది. ఈ పరిస్థితి మనకు కూడా ఈ సంవత్సరం జూన్ నెల తర్వాత నుంచి కనపడుతుంది అని పలువురు ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికీ మనదేశంలో స్వాతంత్య్రం అనంతరం నాలుగుసార్లు 1956,1966, 1973, 1980 సంవత్సరాల్లో వచ్చి, దేశ ఆర్థికాభివృద్ధి మైనస్‌లో పడినట్లు దేశ ఆర్థిక చరిత్ర చెబుతుంది. తస్మాత్ జాగ్రత్త. ప్రస్తుతం రాబోయే ఆర్థికమాంద్యాన్ని తట్టుకోవడానికి ప్రజలు తమవద్దఉన్న ధనాన్ని అనవసర, అనుత్పాదక, విలాస వస్తువులపై ఖర్చు చేయరాదు అని పలువురు ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ●

# తలరాతలు మార్చిన వరదాత గాంధీ!



రమాప్రసాద్ ఆదిభట్ల

'అహింసా పరమో ధర్మః' అనేది ఉపనిషత్ వాక్యం. ఈ మహత్తర ధర్మాన్ని తన జీవితంలో ఆచరించి, మానవాళిని పరిపుష్టం చేసిన మహోన్నత వ్యక్తి, మహత్తర శక్తిమహాత్మాగాంధీ. ఆయన జీవన తత్వం, జీవితతత్వం సర్వులకు స్ఫూర్తివంతం. దీప్తివంతం. అందుకే 'చరకా యంత్రం చూపించి / స్వదేశీ సూత్రం నేర్పించి/ గుప్పెడు ఉప్పుని పోగేసి/ నిప్పుల ఉప్పెనగా చేసి' అని కవితాత్మకంగా గాంధీజీని ఆవిష్కరించేరు సినీ గేయకవి సిరివెన్నెల సీతారామశాస్త్రి. గాంధీ పథాన్ని, విధాన్ని, విధానాన్ని, తత్వాన్ని, తాత్వికతను వివరిస్తూ 'రామ నామమే తలపంత/ ప్రేమ ధామమే మనసంతా/ కర్మయోగమే జన్మంత/ధర్మక్షేత్రమే బతుకంతా' అంటూ కవితాత్మకతతో, తాను గాంధీజీని దర్శించి లోకానికి దర్శనం చేయించేరు సీతారామశాస్త్రి. 'భరతమాత తలరాతను మార్చిన విధాతరా గాంధీ. తరతరాల యమ యాతన తీర్చిన వరదాతరా గాంధీ' అని గాంధీజీని అభివర్ణించేరు సిరివెన్నెల. 'ఆంగ్లేయుల రాక్షస అణచివేతకు వ్యతిరేకంగా గాంధీజీ ప్రదర్శించిన త్యాగనిరతి, అంకితభావం, దక్షిణాఫ్రికాకు, యావత్ ప్రపంచానికి గొప్ప వారసత్వం అని గాంధీజీని ప్రశంసించేరు నెల్సన్ మండేలా. అంతేకాకుండా 'లోకానికి మోహన్‌దాస్ కరంచంద్ గాంధీని భారతీయులు ఇచ్చేరు. మహాత్మాగాంధీజీని లోకానికి దక్షిణాఫ్రికా వాసులు అందించేరు' అని శ్లాఘించారు మండేలా. అవును దక్షిణాఫ్రికా వెళ్లిన తర్వాతే కదా గాంధీజీలో విభిన్నమైన పెనుమార్పు వచ్చింది. నాయకత్వ పటిమ, కార్యదీక్ష, స్వాతంత్య్రకాంక్ష, పరివర్తనా క్రమం వెళ్లానుకుంది. 'గాంధీజీ కళ్ల వెనుక ఏముందో, ఏ సుదూర నేల ఆ కళ్లను బంధించిందో తెలుసుకునేందుకు మేం ప్రయత్నిస్తూనే ఉన్నాం. ఆయన మాకు తరచూ అవగాహన అవుతుండురు. గాంధీజీతో మేం వాదిస్తాం. ఒక్కొక్కప్పుడు గాంధీజీపై కోపగిస్తాం కూడా. సమచిత్తం కోల్పోయినందుకు ఆ తర్వాత మేం చాలా సిగ్గుపడుతుంటాం అని అనంటారు గాంధీజీ గురించి చెబుతూ పండిట్ జవహర్‌నెహ్రూ. గాంధీజీ ఋజు వర్తనాన్ని, అంతర్గతశక్తిని, అంకితభావాన్ని, మనోధైర్యాన్ని, ఇతరులపైన వేసిన బలమైన ముద్రను, ఇతరులను ప్రభావితం చేసిన తీరును నెహ్రూజీ చెప్పిన ఈ మాటలు చెప్పకనే చెబుతాయి. ఆటంకాలు ఎన్ని ఎదురైనా ఒక దీక్షగా, మనో తపస్సుగా, సంకల్పబలంతో ముందుకు కదిలేరు గాంధీజీ. మానవాళికి ఆయన అందించిన విలువలు అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీఅందరికీ ఆరాధ్యనీయమైనవే. 'గాంధీ సమస్త మానవ కోటికి చెందినవారు. బుద్ధుని తర్వాత సకల మానవ సమాజానికి గొప్ప సందేశం ఇచ్చిన మహాపురుషుడు గాంధీ ఒక్కరే. గాంధీజీ విధానం, గాంధీజీ జీవన తత్వం, జీవిత తత్వాలు, జాతికి అందించిన సందేశం, సమస్త ప్రపంచానికి, సర్వమానవ కోటికీ మార్గదర్శకమే అనంటారు రాహుల్ సాంకృత్యాయన్. 'పిడుగు పడితే పాడయ్యేది ఒక ఊరో ఒక వాడో. అగ్ని పర్వతం బద్దలైతే బూడిదయ్యేది ఒకటి, రెండు పరగణాలే. భూకంపం సంభవిస్తే ఒకరాష్ట్రమో ఒక దేశమో. ప్రకృతి ప్రదర్శించిన, ఈ భయానక రూపాల కంటే శతాధికంగా, సహస్ర విధాలుగా భయానకమైనది మహాత్మాగాంధీ హత్య అనంటారు గాంధీజీ హత్యమీద రాసిన సంపాదకీయంలో ప్రముఖ సంపాదకులు కీ.శే నార్ల వెంకటేశ్వరరావు గారు. సత్యం ధర్మం శాంతి ప్రేమ అహింసలు, మానవ రూపం లో ఈ ధరాతలంలో నడయాడి, సమస్త మానవాళికి ఓ సందేశంలా నిలిస్తే, ఆ రూపం పేరు మహాత్మా గాంధీ. జీవితాన్ని సత్యం అహింసల జీవన వ్రతంగా సాగించి, తన జీవితమే తన సందేశమని, లోకానికి చాటి చెప్పిన జగజ్జేత మహాత్మాగాంధీ. అహింస అనేది ఓ తిరుగులేని బలమైన ఆయుధంగా, ప్రపంచానికి తెలిసి వచ్చింది గాంధీజీవలనే. అలాగే గాంధీజీ అస్పృశ్యత నివారణా ఉద్యమం చేపట్టిన తర్వాతే అంటరాని తనం అమానుషమైన సాంఘిక దురాచారంగా అంతా గమనించేటంతటి స్థాయిన ప్రజల దృష్టిలో పడింది. బాల్య వివాహాలను ఎదిరించేరు గాంధీజీ. వితంతు వివాహాలను ప్రోత్సహించారు. బోధించిన ప్రతి విషయాన్ని ఆచరించి చూపించేరు గాంధీజీ. గాంధీజీ జీవించిన కాలంలోనే షిర్డీ సాయిబాబా, భగవాన్ రమణ మహర్షి, యుక్తేశ్వర బాబా మొదలైన ఆధ్యాత్మిక మహనీయులు జీవనం సాగించేరు. ఆధ్యాత్మిక జ్యోతులను మానవాళికి అందించేరు. కానీ వారిని ఎవ్వరినీ ఎప్పుడూ గాంధీజీ కలిసినట్లు కానీ, వారి సహకారం తీసుకున్నట్లు గానీ మనకు కనపడదు. అయితే రమణమహర్షి, గాంధీజీ ఇద్దరి ప్రయత్నాలు సంపూర్ణ విముక్తి కోసమే. సంపూర్ణ వికాస సమున్నత కోసమే అని చెప్పుకోవాలి. ఇద్దరూ బంధరహిత సత్య మార్గాన్ని అన్వేషించడం కోసమే తపించేరు. తేడా ఏంటంటే రమణ మహర్షిది అంతర్ముఖ యత్నం. గాంధీజీది దేశవ్యాప్త బహిర్ముఖ ప్రయత్నం అని పెద్దలు అంటారు. దీనికి రుజువుగా ఓ దృష్టాంతాన్ని చెబుతారు కొందరు పెద్దలు. అదేంటంటే ఓ పర్యాయం బాబూ రాజేంద్రప్రసాద్‌గారో, జమ్నాలాల్ బజాజ్‌గారో రమణ మహర్షిని కలిసి, గాంధీగారు చేస్తున్న పోరాటానికి ఆధ్యాత్మిక సహకారం ఇమ్మని అడిగేరట. దానికి రమణులు 'నేను ఇక్కడ చేస్తున్నదే, గాంధీజీ అక్కడ చేస్తున్నారని' అన్నారనేది. గాంధీజీ వ్యక్తిత్వంలో, జీవనంలో, సేవకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. సేవకుడు కానివాడు నాయకుడు కాలేడు. కింకరుడు కానివాడు శంకరుడు కాలేడు. సేవే సర్వం. సేవే సకలం. సేవే సర్వస్వం అని ఆచరించి చూపేరు గాంధీజీ. నువ్వెలా జీవించేవో నీ చేతులు చెప్పాలి. నువ్వెలా మరణించేవో ఇతరులు చెప్పాలి అనంటారు గాంధీజీ. సామాజిక న్యాయం మార్గంలో అవరోధాలుగా మారే అనైతికమైన ఈ యేడు అంశాలను ఏడు సామాజిక పాపాలని చెప్పేరు గాంధీజీ. నియమాలు, నిజాయితీ నిష్ఠలు లేని రాజకీయాలు, మానవత లేని శాస్త్ర విజ్ఞానం, అంతఃకరణ లేని ఆనందం, త్యాగం లేని పూజ, నీతిలేని వాణిజ్యం, పనిలేని సంపద, శీలం లేని విద్య. మహాత్మాగాంధీ జీవనంలో రామనామానికి, నామస్మరణకు ఎంతో ప్రాముఖ్యత కనిపిస్తుంది. రామనా స్వరణతో సత్యశోధనా విధంలో, ఆత్మదర్శనాపథంలో, జీవితాన్ని పరిపూర్ణం చేసుకున్నారు గాంధీజీ. మానవతా మూర్తిత్వంగా ఎదగగలిగేరు. సందేశ స్వరూపంగా నిలబడగలిగేరు. భగవద్గీతాసారం, భారతీయత, మానవత, దేశభక్తి, సత్యసంధత, జాతీయ భావాల కలబోత గాంధీతత్వం. 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్బందర్లో కరంచంద్ గాంధీ, శ్రీమతి పుత్లీబాయి పుణ్యదంపతులకు గాంధీజీ జన్మించేరు. పూర్తిపేరు మోహన్‌దాస్ కరంచంద్‌గాంధీ. కస్తుర్బా గాంధీ గాంధీజీ సతీమణి. న్యాయవాద విద్యలో పట్టభద్రులయ్యేరు. 1893లో దక్షిణాఫ్రికా వెళ్లి 21ఏళ్లు అక్కడే ఉన్నారు. తెల్లవాడు కాని కారణంగా దక్షిణాఫ్రికాలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. 1921లో జాతీయ కాంగ్రెస్‌కు నాయకునిగా ఎన్నికయ్యేరు. 1948 జనవరి 20న ఢిల్లీలో నాథూరాం గాడ్సే చేతిలో 78 ఏళ్ల వయసులో హత్యకు గురయ్యేరు. 1914లో దక్షిణాఫ్రికాలో గాంధీజీని మొదటిసారి 'మహాత్మ' అని అన్నారు. మహాత్ముడు అనే బిరుదుతో రవీంద్రనాథ్ ఠాగూర్ భారత్‌లో మొదటగా గాంధీజీని ప్రస్తావించేరు. అలాగే అందరికన్నా ముందుగానే నేతాజీ గాంధీజీని 'జాతిపిత' అని సంబోధించేరు. వెరసి గాంధీ మహాత్ముని లాంటి నరుడు ఒక్కరు ఈ ధరాతలంలో నడయాడిన యీనాటి సంగతి, భావి తరాలకు నమ్మశక్యం కానిదిగా అనిపించవచ్చు అని గాంధీజీ గురించి ఐన్‌స్టీన్ మహాశయుడు చేసిన వ్యాఖ్య గాంధీజీ మహోన్నత వ్యక్తిత్వానికి నిలువెత్తు నిదర్శనం. ●



నేడు మహాత్మాగాంధీ వర్ధంతి

# ప్రజల భాగస్వామ్యంతోనే 'గణతంత్ర'వ్యవస్థ శక్తిమంతం

మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశ ప్రజలు గణతంత్ర స్ఫూర్తిని మరింతపటిష్టంచేసేందుకు నిరంతరం కృషిచేయాలని, ప్రజల భాగస్వామ్యంతోనే మరింతగా శక్తివంతం అవుతుందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. నెలవారీ 97వ మన్‌కీబాత్‌లో మోడీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని, దేశం కోసం ప్రతి ఒక్కరూ పని చేసినప్పుడే మన గణతంత్రవ్యవస్థ శక్తివంతం కాగలదని అన్నారు. ఇటీవల పద్మా అవార్డులు సాధించిన విజేతలన్నుప్రశంసించారు. వారంతా కూడా 'మొదట దేశం' అన్న స్ఫూర్తితోనే ముందుకు నడిచారని గుర్తుచేసారు. పద్మా విజేతల్లో ఈసారి గిరిజన ప్రాంతంనుంచి ఎక్కువమంది సాధించుకున్నారని ఇది ఎంతో గర్వకారణమన్నారు. తోతో, హోక్యుయు, కువి, మండా తెగల గిరిజనులకు పద్మా అవార్డులు లభించడం దేశంలో వారుచేస్తున్న నిరంతర కృషికి నిదర్శనమన్నారు. దేశప్రజలందరికీ ఎంతో గర్వకారణం అన్నారు.వారి జీవితాలను మొత్తం 'మొదట దేశం' అన్న నినాదంతోనే అంకితంచేసారని అంకితభావంతో పనిచేసే ఎన్నడూ అవార్డులు రివార్డులజోలికి పోలేదని మోడీ అన్నారు. తాము చేపట్టిన పని పూర్తి అయిన తర్వాత లభించే సంతృప్తినే వారు పెద్ద అవార్డుగా పరిగణించారని గుర్తుచేసారు. ఇలాంటి గర్వకారణమైన ప్రముఖులను గౌరవించుకోవడం ద్వారానే దేశప్రతిష్ట కూడా మరింత ఇనుమడిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. అదేవిధంగా 1200 ఏళ్లనాటి గ్రామంలో మినీ రాజ్యాంగ పీఠికను ఈసందర్భంగా ప్రస్తావించారు. తమిళనాడు లోని ఉత్తిర్మేరూర్ గ్రామంలో 1200 ఏళ్లనాటి మినీ రాజ్యాంగం ఉందని, గ్రామ సభను ఎలా నిర్వహించాలి, సభ్యులను ఎలా ఎంపిక చేయాలి అన్నివి వీటిలో పూర్తిగా వివరించిన శిలాశాసనం అక్కడ ఇప్పటికీ దర్శనమిస్తుందన్నారు. అదే విధంగా 12వ శతాబ్దంనాటి బసవేశ్వరుని అనుభవమండపం కూడా చరిత్రాత్మకమని అన్నారు. స్వేచ్ఛగా చర్చలు జరిగేవని గుర్తుచేసారు. కాకతీయ రాజుల కాలంలోని వరంగల్‌రాజులు కూడా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. పశ్చిమదేశంలో భక్తిమార్గాలు దేశ సంస్కృతిని మరింత ప్రతిబింబించేలా చేసాయన్నారు. యోగా, చిరుధాన్యాలకున్న ప్రాధాన్యతలను వివరించిన మోడీ మనం చేసిన విస్తృతప్రచారంవల్లనే నేడు అంతర్జాతీయంగాప్రజలు యోగాను అనుసరిస్తున్నారని, ఫిటినెస్ అనేది వారి జీవితాల్లో భాగంగా మారిందన్నారు. అదేవిధంగా చిరు ధాన్యాలను కూడా భారీ ఎత్తున వినియోగిస్తున్నారన్నారు. వారి ఆహారంలో చిరుధాన్యాలు ఒక భాగం అయ్యాయన్నారు. వీటివల్ల ఇపుడు సన్న చిన్నకారు రైతులకు ఎంతో మేలుజరుగుతున్నదన్నారు. నూడిల్స్,తృణధాన్యాలు, చిరుధాన్యాలనుంచి తయారయిన ఆరోగ్య రసాలు ఇపుడు జి20 వేదికల్లో ప్రదర్శనకు ఉంచుతున్నట్లు మోడీ వివరించారు. రీసైకిల్ అండ్ రీయూజ్ వ్యవస్థలో ఇవేస్ట్ ఇపుడు కీలకంగా మారుతోందన్నారు. ఇ వ్యర్థాలద్వారా 17 రకాల విలువైన ఖనిజాలను వెలికి తీస్తున్నారని, వాటిని వివిధ పద్ధతుల్లోఉపయోగిస్తున్నారన్నారు. వాటిలో బంగారం, వెండి, రాగి, నికెల్ వంటివికూడా ఉన్నాయని గుర్తుచేసారు. కరోకో కంచగోగా నేడు ఇవేస్ట్ మారిందన్నారు. చిత్తడినేల రెండవ తేదీన ప్రపంచ చిత్తడినేలల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, ఈ భూములుఇపుడు అంతర్జాతీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయన్నారు. రామసార్ సైట్‌ప్రాధాన్యత పెరిగిందని, స్థానికప్రభుత్వాలు, స్థానిక ప్రజాబృందాలే వీటిని పరిరక్షించడంలో ముందున్నారని, వివిధ్యవైవిధ్యాలతో కూడిన ఈ చిత్తడి నేలల పరిరక్షణ ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాముఖ్యతను సంతరించుకున్నదన్నారు.



## పాకిస్థాన్‌లో లోయలో పడిన బస్సు, 42మంది మృతి

**ఇస్లామాబాద్, జనవరి 29:** పాకిస్తాన్ నైరుతిప్రాంతంలో ఓవంతెనపైనుంచి బస్సు లోయలో పడిన ఘటనలో 42మంది మృతి చెందారు. ప్రమాదం అనంతరం బస్సులో మంటలు లేవడంతో మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని లస్బెల్లా జిల్లాలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం నుంచి ముగ్గురు సురక్షితంగా బయటపడినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో బస్సులో 48మంది ప్రయాణీకులున్నారు. మృతదేహాలను గుర్తించేందుకు డిఎన్ఎ పరీక్షలు చేయిస్తామని లస్బెల్లా జిల్లా అసిస్టెంట్ కమిషనర్ హమ్జా అంజుమ్ తెలిపారు. బస్సు కరాచీ నుంచి క్వెట్టాకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వంతెనపై ఓ స్తంభాన్ని ఢీకొట్టి లోయలో పడిందని చెబుతున్నారు. అతివేగం కూడా ఈ ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు.

# 62మందితో సమాజ్‌వాది జాతీయ కార్యవర్గం

## అధ్యక్షుడుగా అఖిలేష్, ప్రధానకార్యదర్శిగా శివ్‌పాల్ యాదవ్




**లక్నో, జనవరి 29:** సమాజహవాది పార్టీ కొత్త కార్యవర్గాన్ని ప్రకటించింది. 62మందిసభ్యులున్న జాతీయ కార్యవర్గ సమావేశంలో మాజీ సిఎం అఖిలేష్‌యాదవ్‌ను జాతీయ అధ్యక్షుడుగాను, ఆయన మేనమామ శివపాల్ యాదవ్‌ను ప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకుంది. ఆదివారం మొత్తం జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించారు. 14 మంది ప్రధాన కార్యదర్శుల్లో స్వామిప్రసాద్ మౌర్య, సీనియర్‌నాయకుడు అజామ్‌ఖాన్‌లు కూడా ఉన్నారు. శివపాల్, అఖిలేష్ యాదవ్‌లు 2016లోనే వేరుకుంపట్లు పెట్టుకున్నారు. తర్వాత మైయిన్‌పురి లోక్‌సభ ఉప ఎన్నికల సందర్భంగా మళ్లీ ఒక్కటి అయ్యారు. పార్టీ వ్యవస్థాపకులు ములాయంసింగ్‌యాదవ్ మరణం తర్వాత జరిగిన ఉప ఎన్నిక సందర్భంగానే ఆయనమళ్లీ అఖిలేష్‌యాదవ్‌ను కలిసారు. 62 మంది సభ్యుల జాతీయ కార్యవర్గాన్ని పార్టీ తన ట్విట్టర్ హ్యాండిల్‌పై ప్రకటించింది. 2016లో శివపాల్‌యాదవ్ పార్టీ యుపి యూనిట్ అధ్యక్షుగా పనిచేసారు. ముఖ్యమంత్రి అఖిలేష్‌యాదవ్‌పై బహిరంగంగానేయుద్ధంప్రకటించారు. దీనితో యుపి కేబినెట్‌నుంచి ఉద్వాసనకు గురయ్యారు. ఆ తర్వాత శివ్‌పాల్‌యాదవ్ ప్రగతిశీల్‌సమాజ్‌వాదిపార్టీ (లోహియా)ను 2018లో స్థాపించారు. ఫిరోజాబాద్ నుంచి తన మేనల్లుడు అక్షయ్‌యాదవ్‌పై పోటీచేసారు. మోయిన్‌పురిలో ఐక్యతా రాగం వినిపించారు. మళ్లీ ఆయనకు పార్టీలో ప్రవేశం కల్పిస్తారని అప్పుడే వినిపించింది. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంలో మాజీ మంత్రిగాపనిచేసిన మౌర్య బిజెపినుంచి ఎస్‌పిలోకి 2022 యుపి ఎన్నికల సందర్భంగానే వచ్చారు. అంతే కాకుండా ఫాజిల్‌నగర్‌స్థానం నుంచి ఓటమి పాలయ్యారు. ఇతర ప్రధాన కార్యదర్శులపరంగా రవిప్రకాష్ వర్మ, మల్‌రామ్‌యాదవ్, విశ్వంబర్‌ప్రసాద్ నిషాద్, అవధేష్‌ప్రసాద్; ఇంద్రజీత్‌సరోజ్, రాంజీలాల్ సుమాన్, లాల్జీవర్మ, రామ్ అచల్ రాజ్‌బర్; జె ఆంథోని, హరేంద్రమాలిక్, నీరజ్‌చౌదరిలున్నారు. అఖిలేష్ జాతీయ అధ్యక్షుడుగానే కొనసాగుతారు. కిరణ్మయినందా జాతీయ ఉపాధ్యఓఉలుగాను, రామ్‌గోపాల్‌యాదవ్ జాతీయ ప్రధాన ప్రత్యేకకార్యదర్శిగాను కొనసాగుతారు. సుదీప్ రంజన్‌సేన్ పార్టీ కోశాధికారిగా ఉంటారు. అలాగే 19 మంది జాతీయ కార్యదర్శులుంటారు. వారిలో మధు గుప్తా, కమల్ అఖ్తర్, రాజేంద్రచౌదరి, రాజీవ్‌రాయ్, అభిషేక్‌మిశ్రాలుంటారు. జయాబచ్చన్, అబూసిమ్ అజ్మి, రామ్‌గోవింద్‌చౌదరి, పవన్‌పాండే, లీలావతి కుష్వాహ్, ఉజ్వల్‌రమణ్‌సింగ్, అక్షయ్‌యాదవ్, తేజ్‌ప్రతాప్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, రాజ్‌కుమార్‌మిశ్రాలు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు.

# ఆస్పత్రిపై ఉక్రెయిన్ రాకెట్ దాడి, 14మంది మృతి



**మాస్కో, జనవరి 29:** ఉక్రెయిన్ జరిపిన రాకెట్‌దాడిలో 14మంది చనిపోయారని రష్యా రక్షణశాఖ వెల్లడించింది. లుగాన్స్క్ పీపుల్స్ రిపబ్లిక్‌లోని ఓ ఆస్పత్రిపై ఈదాడి జరిగిందని తెలిపింది. అమెరికాలో తయారైన హిమార్స్ రాకెట్ లాంఛర్లతో ఈ దాడి జరిపినట్లు పేర్కొంది. భారీగా పేలుడు పదార్థా లున్న రాకెట్లను ఉపయోగించడంతో ఆస్పత్రిలోని రోగులు, వైద్య సిబ్బందిలో మరో 24మంది గాయపడ్డారని రష్యా తెలిపింది.

**మూడో ప్రపంచ యుద్ధం వస్తే మిగిలేది బూడిదే : మరోసారి హెచ్చరించిన రష్యా**

మూడో ప్రపంచమనేది వస్తే అది యుద్ధ ట్యాంకులతోనో, విమానాలతోనో మొదలు కాదని, అదే జరిగితే ప్రపంచంలోని ప్రతిదీ బూడిదవుతుందని రష్యా భద్రతామండలి డిప్యూటీ చైర్మన్ మెద్వెదేవ్ హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు ఆయుధాలను సరఫరా చేస్తున్న దేశాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తన టెలిగ్రాం అకౌంట్‌లో మెద్వెదేవ్ ఈ హెచ్చరికల్ని పోస్ట్ చేశారు. ఇటలీ రక్షణ మంత్రి గైడో క్రోసెట్టో చేసిన ప్రకటనను ఉటంకిస్తూ మెద్వెదేవ్ ఈ హెచ్చరికలు చేయడం గమనార్హం. రష్యా యుద్ధ ట్యాంకులు కీవ్‌నుగానీ, యూరప్ సరిహద్దుల్నిగానీ చేరుకుంటే మూడో ప్రపంచ యుద్ధం వస్తుందని అంతకుముందు గైడో వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలకు కౌంటర్‌గానే మెద్వెదేవ్ తాజా వ్యాఖ్యలు చేశారన్నది గమనార్హం.

# హురియత్ కేంద్రకార్యాలయానికి ఎన్ఐఎ సీల్!



**శ్రీనగర్, జనవరి 29:** జాతీయ చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద శ్రీనగర్‌లో ఉన్న హురియత్ కేంద్ర కార్యాలయాన్ని ఎన్ఐఎ అధికారులు ఆదివారం సీల్‌వేసారు. ఢిల్లీకోర్టు యుఎపిఎ పరిధిలో ఈ కార్యాలయం జప్తునకు ఆదేశించడంతో ఎన్ఐఎ అధికారుల బృందం వెనువెంటనే శ్రీనగర్‌చేరుకుని సీల్ వేసింది. అంతేకాకుండా రాజ్‌బాగ్‌లోని బహుళ అంతస్తుల భవనంలో ఉన్న కేంద్రకార్యాలయం ముందుభాగంలో ఎన్ఐఎ బృందం ఒక నోటీసును అంటించింది. ఉగ్రనిధుల సమీకరణ, సాయం అభియోగాలపై ఎన్ఐఎ అధికారులు నమోదుచేసినకేసుల్లో అన్ని వేర్పాటువాద సంస్థల కూటమి హురియత్ కాన్ఫరెన్స్ కేంద్ర కార్యాలయాన్ని ముందు సీల్‌చేయాలని ఎన్ఐఎ అధికారులు భావించారు. ఇందులోభాగంగానే ఢిల్లీ కోర్టును సంప్రదించి కేసు విచారణలోభాగంగా ఈ పిటిషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. శ్రీనగర్ ప్రధాన కార్యాలయంలోని గేటుకు ఒక జప్తు నోటీసును అంటించారు. 2017 జులై 24వ తేదీ అరెస్టు చేసిన నయీమ్‌ఖాన్ దేశీయంగాను, విదేశాలనుంచి వివిధ మార్గాల్లో నిధులు సమీకరించారని, విరాళాలు వసూలు చేసారని హవాలా మార్గంలోకూడా వేర్పాటువాదుల కోసం ఆందోళనకోసం ఉగ్రవాద కార్యకలాపాలకోసం నిధులు సమీకరించినట్లు ఎన్ఐఎ అభియోగాలు నమోదుచేసింది. మహ్మద్ హాఫీజ్‌సయీద్ ఇతరులకేసులకు సంబంధించి కూడా ఇలాంటికేసులే నమోదయ్యాయి. అయితే నయీమ్‌ఖాన్‌కు సంబధించి పూర్తి ఆధారాలున్నాయని తేల్చింది. ఎన్ఐఎ హురియత్ ఇతర మిలిటెంట్ సంస్థల నిధుల సమీకరణ కార్యకలాపాలను దర్యాప్తుచేస్తోంది. 1993లో స్థాపించిన హురియత్ కాన్ఫరెన్స్ 26 వేర్పాటు వాద సంస్థలకూటమిగా ఏర్పడింది. 2019 ఆగస్టునుంచి ఈ హురియత్ కార్య కలాపాలు నిలిచిపోయాయి. అంతేకాకుండా కార్యాల యాన్ని కూడా మూసివేసారు. హురియత్‌కాన్ఫరెన్స్ వ్యూహాత్మక నిరసనలకు దిగుతూనే సెక్యూరిటీ దళాలపై రాళ్లు రువ్వడం, నిరుద్యోగ యువ తను రిక్రూట్‌చేసుకుని వారిని చట్టవ్యతిరేక కార్యకలాపాలవైపు ప్రోత్సహించడం,ఉగ్ర కార్యక లాపాలవైపు ప్రోత్సహించడం, భారత ప్రభుత్వంపై పాత జమ్ము కాశ్మీర్‌వైపు నుంచి యుద్ధం ప్రకటించడం వంటిచర్యలు చేపట్టిందని వీటికి హురియత్ ఆజ్యం పోసిందని కేంద్ర స్థావరంగా నిలిచిందని ఎన్ఐఎ వాదించింది. ఐపిసి, యుఎపిఎ చట్టాలకింద పాకిస్తాన్ కేంద్రంగా ఉన్న హాఫీజ్, ఎపిహెచ్‌సి సభ్యులు, నిషేధిత మిలిటెంట్‌సంస్థలు హిజ్బుల్ ముజాహిదీన్, లష్కరే తాయిబా వంటి సంస్థలనుంచి నిధులు సమీకరణ, నిధుల అందచేత కూడా చేపట్టినట్లు కేసులు నమోదుచేసారు. జమ్ముకాశ్మీర్‌లో వీరు ఉగ్రకార్యకలాపాలకు ఊతం ఇచ్చారని చెపుతూనే యుఎపిఎ చట్టంలో సెక్షన్ 33 (1)కింద హురియత్ ఆస్తుల జప్తునకు కూడా చర్యలు తీసుకుంది.

# ఢిల్లీకి ఖలిస్థాన్ సంస్థల నుంచి ముప్పు

## ఇంటెలిజెన్స్‌వర్గాల నివేదిక

**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశ రాజధాని ఢిల్లీకి ఖలిస్థాన్ ఉగ్రవాద సంస్థల నుంచి ముప్పు ఉన్నదని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. ఉగ్ర సంస్థలకు చెందిన స్లీపర్ సెల్స్ చురుగ్గా పని చేస్తున్నాయని ఇంటెలిజెన్స్ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఢిల్లీలోని చాలా చోట్ల ఖలిస్థాన్ అనుకూల పెయింటింగ్‌లు, గోడలపై రాతలు కనిపిస్తున్నాయి. వికాశ్‌పురి, జనక్‌పురి,పశ్చిమ్ విహార్, పీరాగర్హ్, పశ్చిమ ఢిల్లీలోని ఇతర ప్రాంతాల్లో ఇలాంటి రాతలు కనిపించగా పోలీసులు తొలగించారు. రిపబ్లిక్ డే రోజున ఢిల్లీలోని చాలాచోట్ల ఖలిస్థాన్ పోస్టర్లు వెలిశాయి. సిక్ ఫర్ జస్టిస్, ఖలిస్థానీ జిందాబాద్, రెఫరెండం 2020 నినాదాలతో ఇవి ఉన్నాయి. వీటిని అంటించినవారిని ఇప్పటివరకు గుర్తించలేదు. పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఆ మార్గాల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచి, సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. రిపబ్లిక్ డే వేడుకలకు ముందు సిక్ ఫర్ జస్టిస్(ఎస్ఎఫ్‌జె)కు చెందిన గురుపత్వంత్‌సింగ్ విడుదల చేసిన వీడియో కలకలం సృష్టించింది. రిపబ్లిక్ డే రోజున ఉగ్రదాడులకు పాల్పడ్తామని ఆ వీడియోలో హెచ్చరించారు. జనవరి 26న ఇళ్లల్లోనే ఉండండి. లేదంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఢిల్లీనే మా లక్ష్యం. అదే రోజున ఖలిస్థాన్ జెండాను ఆవిష్కరిస్తాం అని గురుపత్వంత్‌సింగ్ ఆ వీడియోలో హెచ్చరించాడు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 109, మృతి ఒకరు

## దేశంలో మొత్తం బాధితులు 4,46,82,639

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 109 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు, ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,639కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,057మంది కోలుకోగా 1842 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,740కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,120కి చేరగా, 79,88,619 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,632కి చేరింది. అందులో 67,56,874మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,861 చేరింది.అందులో 40,32,371మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,647కి చేరింది. అందులో 35,56,549 మంది కోలుకున్నారు. 38,049మంది మరణించారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా పూర్ణా-తిరుపతిల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 29 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే పూర్ణా-తిరుపతి-పూర్ణాల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. పూర్ణా నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07607 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఫిబ్రవరి 06, 13, 20, 27 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 12:40 గంటలకు పూర్ణానుంచి బయల్దేరి, నాందేడ్ 1:10/15, ముద్ఖేడ్ 01:58/2:00, ధర్మాబాద్ 02:50/51, బాసర్ 3:00/01, నిజామాబాద్ 3:20/22, కామారెడ్డి 04:10/12, మేడ్చల్ 05:30/31, సికింద్రాబాద్ సాయంత్రం 6:35/50, నల్గొండ రాత్రి 8:39/50, మిర్యాలగూడ 08:58/59, నడికూడి 9:29/30, సత్తెనపల్లి 10:09/10, గుంటూరు 11:00/05, తెనాలి 11:55/57, బోపట్ల అర్ధరాత్రి 12:38/40, ఒంగోలు 1:38/40, నెల్లూరు 03:25/27, గూడూరు 04:20/22, శ్రీకాళహస్తి 06:19/20, రేణిగుంట 6:58/7:00, తిరుపతికి మంగళవారం ఉదయం 7:50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి పూర్ణా వెళ్లే నెంబర్ 07608 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఫిబ్రవరి 07, 14, 21, 28 తేదీల్లో ప్రతి మంగళవారం రాత్రి 8:15 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, రేణిగుంట 8:28/30, శ్రీకాళహస్తి 8:54/55, గూడూరు 9:48/50, నెల్లూరు 10:40/42, ఒంగోలు అర్ధరాత్రి 12:10/12, బాపట్ల 01:18/20, తెనాలి 02:00/02, గుంటూరు 02:30/35, సత్తెనపల్లి 3:05/06, నడికూడి 4:00/01, మిర్యాలగూడ 04:50/51, నల్గొండ 05:25/27, సికింద్రాబాద్ ఉదయం 07:30/50, మేడ్చల్ 08:30/31, కామారెడ్డి 10:00/02, నిజామాబాద్ 11:00/02, బాసర 12:00/02, ధర్మాబాద్ 12:00/02, ధర్మాబాద్ 12:20/21, నాందేడ్ 02:00/10, పూర్ణాకు బుధవారం మధ్యాహ్నం 03:10 గటలకు చేరుకుంటుంది.

# పాకిస్థాన్‌లో ఘాటెక్కిన ఉల్లి

## కరాచీలో కిలో ధర రూ.250



**కరాచీ, జనవరి 29:** పాకిస్థాన్‌లో ఉల్లిధర ఘాటెక్కింది. కరాచీలో ఉల్లిగడ్డలు కిలో ధర రూ.250కి చేరింది. దేశంలోని మిగతా ప్రాంతాల్లో ఉల్లి కిలో ధర రూ. 200 నుంచి రూ.320 వరకూ ఉన్నదని ఆ దేశ మీడియా కథనంలో పేర్కొన్నారు. సింధు, బలూచిస్తాన్ నుంచి సరఫరాలు తగ్గిపోవడం, దిగుమతి చేసుకునే ఉల్లిగడ్డలపై పన్నుల భారం అధికంకావడం వల్లే ఉల్లిధర అనూహ్యంగా పెరిగిందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. అక్కడి సెన్సిటివ్ ప్రైస్ ఇండెక్స్ డేటా ప్రకారం జనవర్ 26తో ముగిసిన వారంలో ఉల్లి కిలో ధర జాతీయసగటు రూ.200 నుంచి 320. జనవరి 5తో ముగిసిన వారంలో సగటు ధర రూ.180 నుంచి రూ.280గా నమోదైంది. ఇస్లామాబాద్‌లో ఈ ధర రూ.260 నుంచి రూ.320గా నమోదైంది.దిగుమతి చేసుకునే ఉల్లిగడ్డలపై గతేడాది డిసెంబర్ 31 వరకూ ఎలాంటి పన్నులూ లేవని, ఇప్పుడు కిలోకు రూ.18 నుంచి రూ.20 వరకు పన్ను రూపంలోనే చెల్లించాల్సి వస్తోందని పాకిస్థాన్ ఎక్స్‌పోర్టర్స్, ఇంపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వహీద్ అహ్మద్ తెలిపారు.పంట దిగుబడి తగినంత లేకపోవడంతో అఫ్ఘానిస్థాన్, ఇరాన్‌ల నుంచి ఉల్లి సరఫరాలు నిలిచిపోయాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈజిప్ట, టర్కీ,చైనా, దుబాయ్ నుంచి వచ్చే ఉల్లి దిగుమతులపై ఆధారప డుతున్నామని ఆయన తెలిపారు. జాతీయ డిమాండ్ నెలకు 150,000 టన్నులు కాగా, బలూచిస్థాన్, సింధు రాష్ట్రాల నుంచి 25,000 నుంచి 30,000 టన్నులమేరకే ఉల్లి దిగుమతి అవుతోందని ఆయన తెలిపారు. ధర తగ్గాలంటే కనీసం నెలకు లక్ష టన్నుల ఉల్లి సరఫరా జరగాలని ఆయన పేర్కొన్నారు.

# ఎల్ఎసి సమీపంలో వ్యూహాత్మక రహదారి నిర్మాణం ప్రారంభం

## రెండేళ్లలో పూర్తి కానున్న ప్రాజెక్ట్

**న్యూఢిల్లీ, జనవరి 29:** చైనాతో సరిహద్దుగా భావించే వాస్తవాధీన రేఖ(ఎల్ఎసి) సమీపంలోని తూర్పు లద్దాఖ్ ప్రాంతంలో భారత్ సరికొత్త రహదారి నిర్మాణం చేపట్టింది. ఈ రహదారి నిర్మాణంతో పాంగాంగ్ సరస్సు దక్షిణ ప్రాంతంలోని చుషుల్‌కు, తూర్పు లద్దాఖ్‌లోని దెమ్‌చోక్‌కూ మధ్య అనుసంధానం ఏర్పడుతుంది. ఈ ప్రాంతాల్ని కలిపే 135 కిలోమీటర్ల రహదారిని నిర్మించనున్నారు. ఇది టిబెట్ నుంచి వచ్చే శరణార్థులు మన దేశానికి చేరుకోవడానికి ఉపయోగపడుతుంది. ఇటీవల ప్రారంభమైన ఈ రహదారి నిర్మాణ పనులు రెండేళ్లలో పూర్తి కానున్నాయి. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ దీని నిర్మాణ పనులను చేపట్టింది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా లోమా ప్రాంతంలోని సింధూ నదిపై ఉన్న ఇనుప వంతెనను తొలగించి కాంక్రీట్ వంతెన నిర్మించనున్నారు. చైనాతో సరిహద్దు వివాదం జరిగిన ప్రాంతానికి భారీ ట్యాంకులను ఈ రహదారి ద్వారా తరలించే అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం చుషూల్ నుంచి ఉన్న రోడ్డు లోమా వంతెన మీదుగా వెళ్తుంది. అయితే, ఈ మార్గం తరచూ మట్టి లేదా ఇసుకలో కూరుకుపోతుంది. దాంతో,దాదాపు మట్టిరోడ్డుపైనే ప్రయాణించాల్సి ఉంటుంది. ఇప్పుడు చేపట్టిన రహదారి పనులు పూర్తయితే చుషూల్..దెమ్‌చోక్ మార్గంలో ఎల్ఎసి వెంట మౌలిక వసతులు మెరుగవుతాయని లద్దాఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ చైర్మన్ తాషీ గ్యాల్సన్ తెలిపారు.

# 2025లో అమెరికా..చైనా మధ్య యుద్ధం?

## అమెరికా సీనియర్ సైనికాధికారి జనరల్ మైక్‌మినిహన్

**వాషింగ్టన్, జనవరి 29:** అమెరికా, చైనా మధ్య 2025లో యుద్ధం తలెత్తే అవకాశమున్నదని యుఎస్ ఎయిర్ మొబిలిటీ కమాండ్(ఎఎంసి) చీఫ్ జనరల్ మైక్ మినిహన్ అంచనా వేశారు. ఎఎంసిలో 50,000మంది సిబ్బంది పని చేస్తున్నారు. 500 విమానాలున్నాయి. సైనిక దళాలకు సంబంధించిన రవాణా, ఇంధన సరఫరాను ఈ కమాండ్ పర్యవేక్షిస్తుంది. ఇండో..పసిఫిక్ ప్రాంతంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ రెండు దేశాలు ఇటీవల ఒకరికొకరు హెచ్చరికలు జారీ చేసుకున్న విషయం తెలిసిందే. తైవాన్ విషయంలో తరచూ ఈ రెండు దేశాల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల పరిస్థితిని చూశాం. తైవాన్‌ను తమ దేశంలో ఒక భాగంగా చైనా చెబుతోంది. తైవాన్‌ను తమ నుంచి ఎవరూ వేరు చేయలేరంటూ పరోక్షంగా అమెరికాను హెచ్చరిస్తూ వస్తోంది. తైవాన్‌లో 2024లో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే 2025లో అమెరికా, చైనా మధ్య యుద్ధం జరిగే అవకాశమున్నదని జనరల్ మైక్ మినిహన్ అంచనా వేసి ఉంటారు. తైవాన్ విషయంలో ముందుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఇప్పటికే తమ సైన్యాన్ని ఆదేశించారు. ఆ దిశగా తీసుకుంటున్న చర్యల్ని తనకు ఫిబ్రవరి 28 వరకెల్లా నివేదించాలని జిన్‌పింగ్ ఆదేశించారు. చైనా సన్నద్ధతపై అమెరికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిన్ గత నెల స్పందించారు. తైవాన్ జలసంధి వద్ద చైనా తమ సైనిక కార్యకలాపాలను ముమ్మరం చేస్తోందని తాము అనుమానిస్తున్నామన్నారు. తైవాన్ ఆక్రమణకు చైనా సిద్ధమవుతోందనడానికి దానిని ఓ సంకేతంగా భావిస్తామన్నారు. అయితే, అమెరికా, చైనాల మధ్య యుద్ధం విషయంలో తన అంచనాలు తప్పయ్యే అవకాశాలు కూడా ఉన్నాయని జనరల్ మైక్ మినిహన్ అన్నారు. మరోవైపు మినిహన్ వ్యాఖ్యల్ని అమెరికా రక్షణశాఖ అభిప్రాయంగా తీసుకోవద్దని ఆ దేశ ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు.


# ప్రపంచదేశాల్లో 67.48 కోట్లకు చేరిన కరోనా కేసులు

## 67.59 లక్షలకు పెరిగిన మరణాలు


**జెనీవా, జనవరి 29:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి ఇప్పటికీ ఎక్కడా తగ్గలేదు. చిన్నచిన్న దేశాల్లో వెలుగులోకి వస్తున్న ఉపవేరియంట్లు మరింత భయపెడుతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 67.48 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.59 లక్షలమంది చనిపోయారు. మరో 42,237 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 64.61కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.11కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.47 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.04 లక్షలమంది చనిపోయారు. మరో 6556 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.03కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.89 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.32 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.95 లక్షలమందిచనిపోయారు. మరో 8796 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.81 కోట్లకుపైగా నమోదుకాగామరో 34.87లక్షలమందిఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.25 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 15.27 లక్షలమందిచనిపోయారు. మరో 16,022 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.70 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.76 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.47 లక్షలమందిచనిపోయారు. మరో 10,239 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.18 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తంకరోనా కేసులు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,487 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,55,808 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.38 కోట్లమందికిపైగాకరోనా బాధితులుంటే వారిలో 25,205 మందిచనిపోయారు. రికవరీలు 1.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,47,485 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నట్లు ఆదేశాలు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు పంపించాయి.

# పాకిస్థాన్‌లో భారీ భూకంపం

## 6.3 తీవ్రత, పలు ప్రాంతాల్లో ప్రకంపనలు



**ఇస్లామాబాద్, జనవరి 29:** పాకిస్థాన్‌ను భారీ భూకంపం కుదిపేసింది. దేశ రాజధాని ఇస్లామాబాద్‌తోపాటు పంజాబ్ ప్రావిన్స్‌లోని కొన్ని ప్రాంతాలు భూకంపం ధాటికి కదిలిపోయాయి. భూకంపలేఖినిపై దీని తీవ్రత 6.3గా నమోదైంది. తజకిస్థాన్ సమీపంలో 150 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు నేషనల్ సీస్మిక్ మానిటరింగ్ సెంటర్ తెలిపింది. ఆదివారం మధ్యాహ్నం 12.54 నిమిషాలకు భూప్రకంపనలు మొదలయ్యాయని అధికారులు పేర్కొన్నారు. ఈ భూకంపం ప్రభావం రావల్పిండి, ముర్రీ, ఖైబర్ ఫఖ్తూన్‌ఖ్వా, పెషావర్‌లలో కనిపించిందని పాక్ మీడియా పేర్కొంది. ఈ భూకంపం ప్రభావం ఇరాన్, భారత్‌లోని సరిహద్దు ప్రాంతాల్లోనూ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ప్రాణ, ఆస్తి నష్టం గురించి సమాచారం తెలియాల్సి ఉంది. 2005లో పాక్‌ను భారీ భూకంపం కుదిపేయగా దాదాపు 74వేల మంది ప్రాణాలు కోల్పోయారు.



# సత్యదేవుని దర్శించిన మంత్రి వేణు గోపాలకృష్ణ



**అన్నవరం జనవరి 29 (ప్రభాతవార్త)**
అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్నా రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి చెల్లు బోయిన వేణు గోపాలకృష్ణ . ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికిన పిఆర్ఓ కృష్ణారావు, అధికారులు. ఆదివారం సాయంత్రం మంత్రి వేణు విచ్చేసి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.దర్శనం అనంతరం వేదపండితుల ఆశీర్వచనం చేసారు. ఆలయ పిఆర్ఓ కృష్ణారావు స్వామి వారి ప్రసాదం, పటం అందించారు.ఆలయ సూపర్నిడెంట్ రమణ, పల్నాటి లక్ష్మీ నారాయణ, తదితర అధికారులు పాల్గొన్నారు.




## నిర్లక్ష్యపు నీడలో

# కూతవేటు దూరం



**కోనసీమ బ్యూరో, జనవరి 29, ప్రభాతవార్త:**
కోనసీమ వాసుల చిరకాలం వాంఛ కోటిపల్లి - నర్సాపురం రైల్వే లైను కాగా, రెండు దశాబ్ధాలుగా రైలు కూత వినాలని తతహతహలాడుతున్నారు. పలు మార్లు వెనక్కు వెళ్లిపోయిన ఈరైల్వే ప్రాజెక్టును స్వర్గీయ జీఎంసీ బాలయోగి తెరమీదకు తెచ్చి ఆశలు చిగురింప చేశారు.
అయితే ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం పూర్తిగా కొరవడడంతో కేంద్రం కూడా వెనక్కు వెళ్లిపోయింది. 25 శాతం మార్జిన్ మనీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడంతో నిర్మాణ సంస్థ పనుల వేగాన్ని తగ్గించేసి తూతూమంత్రంగా పెండింగ్ పనులను సాగిస్తోంది. ప్రభుత్వ నిర్లక్ష్యంపై ధ్వజమెత్తుతూ కోనసీమ రైల్వే యువ సాధన సమితి, కోనసీమ జేఏసీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ రైల్వే సాధన సమితిలు గళమెత్తుతున్నాయి. ఇందులో భాగంగా జేఏసీ నాయకులు కోనసీమ ప్రజాప్రతినిధులను

12 లో..







- పచ్చని సీమలో రైలు కూత వినబడేదెప్పుడు..?
- పాలకుల నిర్లక్ష్యం శాపంగా మారిందా..
- ఉద్యమాలు ఊతమిస్తాయా..
- కలగా మారిన కోనసీమ రైలు..

## విద్యా నైపుణ్యాలతో పాటు శారీరక, మానసిక

# ఆరోగ్యాన్ని పెంచుకోవాలి

### - విద్యార్థులతో జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా



**కాకినాడ జనవరి 29, ప్రభాత వార్త బ్యూరో**
కెరీర్ పరంగా నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు విద్యా నైపుణ్యాలతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా విద్యార్థులకు సూచించారు. కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీకి ఎదురుగా ఉన్న ప్రభుత్వ బాలుర ఆనంద నిలయంలో 1969-81 మధ్య ఉండి, చదువుకున్న 45 మంది పూర్వ విద్యార్థులు ఇక్కడ ప్రస్తుతం చదువుకుంటున్న 96 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించే కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమానికి

తరువాయి 7లో..

# బైక్ ర్యాలీ చేపట్టిన రైల్వే సాధన సమితి



**అయినవిల్లి, జనవరి 29 ( ప్రభాత వార్త ) :**
కోనసీమ ప్రజల చిరకాల వాంఛ అయిన కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ నిర్మాణం పూర్తి చేయడానికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలాని కోరుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లా రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో అయినవిల్లి మండలం ముక్తేశ్వరం నుంచి సకఖినేటిపల్లి వరకు ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే సాధన సమితి సభ్యులు మీడియాతో మాట్లాడుతూ కోటిపల్లిబి నరసాపురం రైల్వే లైను నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేయాల్సిన వాటా రూ. 354 కోట్లను తక్షణమే విడుదల చేయాలని కోరారు. కోనసీమ అభివృద్ధి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూపుతున్న నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ నినాదాలు చేశారు. రైల్వే లైన్ విషయంలో తమ న్యాయమైన కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోతే వివిధ రూపాల్లో తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్యాలెస్ ను ముట్టడి చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు , ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డోరియా రేకులు తొలగించిన అధికారులు

## వార్త కథనానికి స్పందన

న్యూస్ ఎఫెక్ట్

### -సత్రం భూములను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు ఎమ్మెల్యే కన్నబాబు



**కాకినాడ , జనవరి 29 (ప్రభాతవార్త):**
రూరల్ మండలం సర్పవరం గ్రామంలో బొగ్గవరపు వారి సత్రం ఒక ఎకరం భూమి కబ్జా పై పరిశీలనాత్మక ప్రత్యేక కథనం వార్త జాతీయదినపత్రిక లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించి దేవాదాయ శాఖ అధికారులు సిబ్బందితో వచ్చి ప్రత్యేక వాహనంతో డోరియా రేకులు తొలగించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సర్వేనెంబర్ 35 భూమి బొగ్గవరపు వారి సత్రం దేవాదాయ శాఖకు సంబంధించినదని దీనిని ఎవరు అతిక్రమించి, ఆక్రమణలు చేసిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. స్థానిక శాసనసభ్యులు కురసాల కన్నబాబు తమ స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన భూములును, సత్రంలకు సంబంధించిన ఆస్తులు పైన ఎటువంటి అక్రమాలు, కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం జిల్లాదేవాదాయ శాఖ అధికారి పి. నారాయణమూర్తి, బొగ్గవరపు వారి సత్రం ఈవో జి శివ బాబుతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ గతంలో యండమూరు గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానా నికి చెందిన 25 ఎకరాలను తప్పుడు పత్రాలను చూపి కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిని అడ్డుకోవడం జరిగిందని, సర్పవరం గ్రామంలో బొగ్గవరపు వారి సత్రానికి చెందిన ఎకరం భూమిపై కోర్టులో కేసు నడుస్తుంది అని కొంతమంది తప్పుడు దారిలో కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని దేవస్థానం భూములను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని తెలిపారు. బొగ్గవరపు వారి సత్రం భూమిని కబ్జాకోరుల నుండి రక్షించిన వార్త యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు




దేవాదాయ భూమి కబ్జా..?



# ఇసుక దోపిడీ

- జగనన్న కాలనీ లేఅవుట్ల ఇసుక పక్కదారి....
- చోద్యం చూస్తున్న అధికారులు..

- మిగతా 12 లో..





## ముగ్గుళ్ళు మురళీకృష్ణ అధ్యక్షతన జిల్లా టైలర్స్ స్టీరింగ్ కమిటీ సమావేశం

**కొత్తపేట జనవరి29 ప్రభాతవార్త:**
బాల యోగి ట్రైలర్స్ వెల్ఫేర్ అసోషియేషన్- డాఎం బి.ఆర్. అంబేద్కర్ కోనగామ జిల్లా. స్టీరింగ్ కమిటీ సమావేశము . ముగ్గుళ్ళు ముర కృష్ణ అధ్యక్షతన మందపల్లి గ్రామంలో స్వామి టైలర్ షాపు వద్ద జరిగినది. సమావేశంనకు ముందుగా జిల్లా ట్రైలర్స్ అందరికీ నూతన సంవత్సర సంక్రాతి శుభాకాంకులు తెలియజేయటం జరిగింది. అదేవిధంగా ఈ మధ్య కాలంలో చనిపోయిన ట్రైలర్స్ అందరికీ పేరున శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబాలకు ప్రగాడ సానుభూతిని తెలియపరిస్తూ శద్ధాంజలి ఘటించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న 29 సొసైటీలను బలోపేతం చేయడానికి కార్యక్రమం రూపొందించటం జరిగింది. ఈ సమావేశం ప్రధానంగాం, ట్రైలర్స్ సొసైటీలకు వెంటనే ప్రభత్వం గుర్తింపు ఇవ్వాలని, 2, జగనన్న చేదోడు పదకం కావలసినను సమయం తక్కుగా ఉన్నందున ప్రభుత్వం మరికొంత సమయం ఇవ్వాలని ప్రభుత్వన్ని కోరడమైనది. 3 ఫిబ్రవరి 28న ట్రైలర్స్ డే సందర్భంగా జిల్లాలో ఉన్న 29 సొసైటీలలో సహావేశాలు జరిపి టైలర్ మొక్క సమస్యల పై మరియు సొసైటీల గుర్తింపుకోసం ప్రతి తాలుకా తహసిల్దార్ లకు మెమోరాండం సమర్ధించాలని తీర్మానించడం అయినది. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటి చైర్మన్ జి. నాగరాజు. సంఘఅదికార ప్రతినిధి. శ్యామ్ , వైస్ ప్రశిడెంట్ వెంకటేశ్వరరావు, వారా బాస్కర రావు.జిల్లా వర్మింగ్ ప్రెసిడెంట్ జక్కంశెట్టి స్వామి సి .హెచ్. నాగరాజు, రేక నూకరాజు, ట్రెజరర్ రాంబాబు . మహిళా అధ్యక్షురాలు కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు



## సత్తెమ్మతల్లి జాతర మహోత్సవం

**అనపర్తి జనవరి 29 ప్రభాతవార్త :-**
అనపర్తి మండలం పెడపర్తి గ్రామంలో వెలసి ఉన్న సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ జాతర మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు రావడం విశేషం, అలాగే 15 రకాల పసందైన వంటకాలతో కని,విని ఎరుగున రీతిలో అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ అన్నసమరాధన కార్యక్రమానికి పెడపర్తి పరిసర గ్రామ ప్రజలు సుమారు నాలుగువేల మంది వరకు రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెడపర్తి సర్పంచ్ నల్లమిల్లి కాంతమ్మ అమ్మిరెడ్డి, ఎంపిటిసి తమలంపూడి మనీ ,అను పోజు శ్రీను ,కోసనా సత్యనారాయణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు

### -యమధర్మరాజు వేషధారణలో అవగాహన

**గండేపల్లి జనవరి 29 (ప్రభాతవార్త):**
జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం జాతీయ రహదారి ప్రమాదాలు జరిగే కూడలిలో బాటసారులకు యమధర్మరాజు వేషధారణలో ద్విచక్రం వాహనాలపై వెళ్తున్న ప్రజానీకానికి హెల్మెట్లు ధరించిన వారికి అవగాహన నిర్వహించారు.నేషనల్ హైవే అథారిటీ వారి సూచనల మేరకు టోల్ ప్లాజా యాజమాన్యం సేఫ్ వే కన్సెషన్స్ మరియు టీ.బీ.అర్ ఇన్రా వారు సంయుక్తంగా జగ్గంపేట, గండేపల్లి, ఏలేశ్వరం, శంఖవరం, కిర్లంపూడి మండలాల్లోని జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న కృష్ణవరం, జగ్గంపేట, గండేపల్లి, ఎర్రవరం, ప్రత్తిపాడు, కత్తిపూడి గ్రామాల్లో యమధర్మరాజు వేశాధారణలో ద్విచక్ర వాహనదారులకు అందరికి శిరస్త్రానం యొక్క ఆవశ్యకత, నిర్ణీత వేగం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీట్ బెల్ట్ ఆవశ్యకతల గుర్చి వివరించి, జాగ్రత్తలు తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్లాజా మేనేజర్ కరీముల్లా మాట్లాడుతూ ఈ మధ్య జరిగిన చాలా ప్రమాదాలలో మరణించిన వారిలో ద్విచక్ర వాహనదారులే అధికమని, హెల్మెట్ ధరించడం వల్ల మరణశాతం తగ్గించొచ్చని, ద్విచక్ర వాహనదారులు వేగాన్ని తగ్గించుకుని, హెల్మెట్ ధరించడం ద్వారా జాగ్రత్తగా గమ్యం చేరవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్లాజా మేనేజర్ కరీముల్లా (టీ.బీ.అర్ ఇన్రా), సీనియర్ సేఫ్టీ ఆఫీసర్ ప్రసన్నజిత్ బిస్వాల్ (సేఫ్ వే కన్సెషన్స్), ఐ ఎం టి అధికారి ధనకుమార్ (టీ.బీ.అర్ ఇన్రా), ఆయా పరిధులకు చెందిన పోలీస్ సిబ్బంది మరియు హైవే పెట్రోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## పలు పనులకు బడ్జెట్ ఆమోదం

**ఏలేశ్వరం జనవరి 29 (ప్రభాతవార్త):**
పలు పనులకు బడ్జెట్ ను ఏకగ్రీవ తీర్మానం ద్వారా కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఏలేశ్వరం నగర పంచాయతీ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశాం చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో పట్టణంలో పలు అభివృద్ధి పనులకు కేటాయించిన బడ్జెట్ ను పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంతో ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రానున్న వాసవికాలం దృష్టిలో పెట్టుకుని త్రాగునీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ఈ సమావేశాలు కౌన్సిలర్లు అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపాలకృష్ణ (గోపి) శిడగం త్రివేణి, మసిరిపు బుజ్జి, ఎండగుండి నాగబాబు, కమిషనర్ కే శ్రీనివాసరావు, ఆర్ ఐ రవి తదితర అధికారులు ఉన్నారు.

# ప్రజలు బంగాళాఖాతంలో కలుపుతారు

## పిఠాపురం జనసేన నాయకులు పిల్లా శ్రీధర్ దీపిక....

**పిఠాపురం, జనవరి 29, ప్రభాతవార్త :**
జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని 2024 ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు బంగాళాఖాతంలో కలిపేస్తారని పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ డాక్టర్ పిల్లా దీపికలు తెలిపారు . ఈ మేరకు ఆదివారం జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలతో మండలం బి .పత్తిపాడు గ్రామంలో జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ డాక్టర్ పిల్లా దీపికలు పర్యటించారు. తొలుత గ్రామంలో జనసేన నాయకులతో కలిసి రాష్ట్ర జనసేన పార్టీ మత్స్యకార విభాగం నాయకుడు కంబాల దాసు చేతుల మీదుగా జనసేన జెండాను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ పిల్లా శ్రీధర్, డాక్టర్ పిల్లా దీపికలు గ్రామంలో పర్యటిస్తూ జనసేన పార్టీకి మద్దతుగా నిలవాలని ప్రజల్ని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ పిల్లా శ్రీధర్ డాక్టర్ పిల్లా దీపిక నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ దీపికలు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడొచ్చినా జనసేన పార్టీని అధికారంలోకి తెచ్చేంత వరకు జన సైనికులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. రానున్న ఎన్నికలలో వైసిపి పార్టీని ప్రజలు బంగాళాఖాతంలో కలపడం



ఖాయమన్నారు.ఉచిత వైద్య శిబిరంలో సుమారు 1000. మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గరగ సత్యానందం, దుడ్డు రాంబాబు, బొజ్జ గోపాలకృష్ణ, బొజ్జ బుల్లిరాజు, పేర్నిడి చక్రనారాయణ, సానా మరిడియా, చోడిశెట్టి లచ్చన్న, బొజ్జ అయ్యరాజు, ఊట రాంబాబు, పెనుబోతుల శివ, బొజ్జ శివ, ఊట శీను, పల్నాటి మధు, ఇంటి వీరబాబు, గొల్లపల్లి శివ, మైలపల్లి రాజు, పిల్లా శివశంకర్ జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య గంగాధర్‌కు ఉత్తమ సేవా పురస్కారం

**గండేపల్లి జనవరి 29 (ప్రభాతవార్త):**
గండేపల్లి మండలం సూరంపాలెం. బ్రహ్మ కుమారిస్ శాంతి సరోవర్ గచ్చిబౌలి హైదరాబాద్ లో జరిగిన స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా నేనుసైతం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్లాన్నింగ్ కమిషన్ వైస్ చైర్మన్ శ్రీ వి.వినోద్ చేతుల మీదుగా ఆదిత్య సూరంపాలెం క్యాంపస్ మీడియా మేనేజర్ ఇంజనీరింగ్ కళాశాల క్యాషియర్ తోటకూర గంగాధర్ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నట్లు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డా ఎన్ సతీష్ రెడ్డి తెలిపారు. గత 20 సంవత్సరాలుగా తమ ఆదిత్య సంస్థలకు చెందిన ఆదిత్య ఇంజనీర్ కళాశాల క్యాషియర్ మరియు మీడియా మేనేజర్ గా సేవలందిస్తున్న



గంగాధర్ శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు గా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజసేవ చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ ప్రతీ పుట్టినరోజుకు మరియు తన మిత్రుల పుట్టినరోజుకు మొక్కలు నాటడం, పంచడం అలవాటుగా చేసుకున్నారు. ఈ విధంగా లక్షకు పైగా మొక్కలు నాటడం ద్వారా 2019 సవత్సరం లో రాష్ట్ర ప్రభుత్వం నుండి జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు అందుకున్నారు అని డా.సతీష్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య అధినేత డా .ఎన్ శేషారెడ్డి,వైస్ చైర్మన్ డా ఎన్ సతీష్ రెడ్డి, డైరెక్టర్%ు%ప్రిన్సిపల్ డా. ఎం.శ్రీనివాస్ రెడ్డి, ఆదిత్య కన్స్రక్షన్ విభాగం డైరెక్టర్ మేడపాటి భాస్కర్ చంద్రారెడ్డి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది గంగాధర్ ను అభినందించారు.

# సేవలకు ప్రత్యేక గుర్తింపు

### అవార్డు గ్రహీత యాళ్ల పద్మజ...

**పిఠాపురం, జనవరి 29, ప్రభాతవార్త :**
మనిషి జీవితంలో సాధ్యమైనంత వరకు ఎంతో కొంత వారి వారి స్థాయిలో ప్రజలకు సేవ చేయాలని తద్వారా సేవలకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని జాతీయ అవార్డు గ్రహీత యాళ్ల పద్మజ పేర్కొన్నారు. ఆదివారం ఆమె హైదరాబాద్ గచ్చిబౌలి మానస సరోవర్ బ్రహ్మకుమారిస్ నందు స్పందన ఈదా అంతర్జాతీయ సంస్థ వారు ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ భలవన్మరన లేని భారత దేశం కావాలనే సదుద్దేశంతో స్పందన బ్రహ్మకుమరీస్ నందు 2రోజుల శిక్షణా కార్యక్రమాలు జరిగాయన్నారు. అంతర్జాతీయంగా ఏర్పాటు చేయబడిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపిక కాబడిన ఏడుగురు ఉపాధ్యాయులు పాల్గొన్నారన్నారు. చిన్న వయసులోనే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో క్షణికావేశంతో తీసుకున్న నిర్ణయాలు తల్లిదండ్రులకు తీరని లోటు మిగులుస్తున్నారన్నారు. ముఖ్యంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రేమ పేరు చెప్పి, ఇతర కారణాలతో తీసుకున్న నిర్ణయాలు మంచివి కావని ముందస్తు అవగాహన కార్యక్రమాలు ఈ సంస్థ చేస్తుందన్నారు. దీనిలో భాగంగా పాఠశాలలు, వివిధ కలాశాలలో ప్రస్తుతం జరుగతున్న బలవన్మరణముల గురించి



చర్చించుట జరిగిందని అన్నారు. పిఠాపురం మండలం కుమారపురం జిల్లా ప్రజా పరషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నా తనను స్పందన అంతర్జాతీయ సంస్థ లో తూర్పుగోదావరి జిల్లా సభ్యురాలుగా ఈ సంస్థ గతంలో తనను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ సంస్థ ద్వారా పిల్లలకు పాఠశాల స్థాయి నుంచి జీవితం యొక్క విలువ గొప్పతనాన్ని చెప్పడంతో పాటు జీవించి ఉన్నప్పుడు మాత్రమే ఏదైనా సాధించగలరని అవగాహన కల్పించడం తో పాటు మనిషి మనుగడ కోసం వివరించడం జరుగుతుందన్నారు. హైదరాబాదులో ఏర్పాటు చేసిన శిక్షణ కార్య క్రమాలు అనంతరం స్పందన ఈద ఇంటర్ నేషనల్ సంస్థ అధినేత ఈదా శామ్యూల్ తెలంగాణ రాష్ట్ర ప్రణాలికా అభివృద్ధి శాఖ మంత్రి , ప్రభుత్వ చీఫ్ విప్ బి వినోద్ కుమార్ ల చేతుల మీదుగా తాను చేసిన సేవలను సంస్థ గుర్తించి సన్మానించి సత్కరించడం జరిగిందన్నారు. ప్రముఖుల మధ్య తనను సత్కరించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పద్మజా తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు ప్రముఖ మానసిక వైద్య నిపుణులు, సినీ ప్రముఖులు మేధావులు, యువతి యువకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## రూ.8 కోట్లతో 2వేల మందికి మహిళల

# జీవనోపాధులు మెరుగుదల సహకారం

### డిపిఎం వి.పరమేష్

**రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాత వార్త**
రంపచోడవరం డివిజన్ లో గల 7 మండలాల్లో మహిళా సంఘాల్లో జీవనోపాధులు మెరుగుదల 200 గ్రూపులకు చెందిన 2 వేల మంది కి .రూ.8 కోట్లను తక్కువ వడ్డీతో రుణ సౌకర్యాన్నిఅందిస్తున్నట్లు డివిజనల్ వెలుగు లైలీఉడ్ . డిపియం.వి.పరమేష్ తెలిపారు. రాజవొమ్మంగి మండలం వెలుగు కార్యాలయానికి వచ్చిన ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రధానమంత్రి పి.యం.ఎఫ్.యం.ఇ పథకంలో భాగంగా చిరు వ్యాపారాలలో భాగంగా బేకరీలు, వడియాలు, తయారీ



టెంట్ హౌస్ లు, జిరాక్సులు, పెక్సీల తయారీ ఇలా 48 మందికి 33 శాతం సబ్సిడీపై రూ 70 లక్షలు రుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఎస్.సి, ఎస్.టి లకు రూ 5 శాతం లబ్దిదారుని వాటా చెల్లించాలన్నారు. రూ. 50 మందికి మరో రూ.2 లక్షలు ఇదే తరహాలో ప్రతీ మండలానికి రుణాలను ఇచ్చేలా చూడాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారన్నారు. రాజవొమ్మంగి మండలంలో రైతు ఉత్పాదక సంఘాలలో 8 గ్రూపులకు రూ.25.70 లక్షలు బ్యాంకు రుణాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైఖ్య ప్రతినిధులు కొనకం వరలక్ష్మి, పూసం లింగమ్మ,.డి పి యం. వి. పరమేష్. , వేలుగు ఏపియం ఆదినారాయణ, వెలుగు సిసిలు నిర్మల, గౌరమ్మ, పూర్ణమ్మ, ఆదినారాయణ, సూర్యనారాయణ, నాని బాబు, సింహాచలం, సిబ్బంది రాజశేఖర్, అనూష, విజయరాజ్, పాల్గొన్నారు.





## సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

### నాగులపల్లిలో సూర్య నమస్కారముల పోటీ

**యు.కొత్తపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త) :**
సంస్కృతి సంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆర్ఎస్ఎస్ రాజమండ్రి విభాగ కార్యవాహ సుబ్బారావు అన్నారు. రథసప్తమి వేడుకలను పురస్కరించుకుని మండలంలోని నాగులపల్లి లో ఆదివారం పలు గ్రామాలలోని విద్యార్థిననీ విద్యార్థులకు సూర్య నమస్కారాల పోటీని సేవా భారతి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ప్రతిరోజు సూర్య నమస్కారములు, యోగా చేయడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆయూషుని పెంచుకోవచ్చు అన్నారు. బాలురు, బాలికలు సీనియర్ జూనియర్ విభాగాలుగా ఈ పోటీ నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వారికి షీల్డ్ లను బహుకరించడంతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## పొలం బడి పై అవగాహన, శిక్షణ తరగతులు

**ఏలేశ్వరం జనవరి 29 (ప్రభాతవార్త):**
మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రమణయ్య పేట గ్రామంలో విఏఏ, వీహెచ్ఏ, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి పొలంబడిపై అవగాహన మరియు శిక్షణ తరగతులను వ్యవసాయ అధికారి బి జ్యోతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పొలం బడి పై తొలిత బోర్డుపై వ్యవసాయం చేసే పద్ధతులను, శత్రు, మిత్రు పురుగులను గుర్తించడం పై అవగాహన కల్పించామన్నారు . అనంతరం పంట పండించే పొలాల్లోకి వెళ్లి శత్రువు మిత్రు పురుగులను వేరుచేసి వ్యవసాయం చేసే విధానాన్ని శిక్షణ ఇచ్చారు.



## నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం అవ్వాలి

**జగ్గంపేట జనవరి29 ప్రభాతవార్త**
టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం అవ్వాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గయ్యపేట మండలం రామవరం గ్రామంలో ఆదివారం టిడిపి రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వర ఆధ్వర్యంలో నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం అవ్వాలని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా రంగవల్లి నగర్ లో ఉన్న చర్చిలో పాస్టర్ యేసుపాదం ప్రత్యేక ప్రార్ధన నిర్వహించి అక్కడ ఉన్న పేదవారికి దుప్పట్లు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అక్కడే ఉన్న హాస్టల్ విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేసి వారితో కలిసి సహబంతి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా అడబాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మా యువనేత లోకేష్ పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేయాలని ప్రత్యేక ప్రార్ధనలు చేసి మా అభిమాన నాయకులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలి అని ఆయన ఆరోగ్యం బాగుండాలని ప్రార్థించాలని కోరారు. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పరిపాలన అంతమొందించడానికి ఒక పరినీతి చెందిన రాజకీయ నాయకుడిగా యువనేత నారా లోకేష్ బాబు యువ గళం పాదయాత్ర చేస్తున్నారని ఆయనకు ఆ ప్రభువు ఆశీస్సులు ఉండాలని దేవాలయాలు ఉన్నవి రాజకీయాలకు కాదని మేము ఓట్లు కోసం రాలేదని ప్రజల బాగోగులు తెలుసుకోవడానికి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర 400 రోజులు 4000 కిలోమీటర్లు దిగ్విజయంగా పూర్తి చేయాలని మీ ఆశీస్సులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, జీను మణిబాబు, పీలా మహేష్, బొల్లం రెడ్డి రామకృష్ణ, అడబాల పెద్దబాబు, మండపాక అప్పన్న దొర, దాట్ల రమేష్, మండపాక పెద్దకాపు, అడపా బూరయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సత్యసాగర్‌కు రూ.30 వేలు ఆర్థిక సాయం

**కొత్తపేట జనవరి 29 ప్రభాతవార్త :**
ఇటీవల సంక్రాంతి ఉత్సవాల్లో గాయపడ్డ కొత్తపేట సంతోష్ నగర్ కు చెందిన సత్యసాగర్ అమలాపురం సాయి సంజీవిని ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సత్యసాగర్ ఆరోగ్య వివరాలు తెలుసుకుని ఈరోజు బోరుసు వారి సావరం జనసేన యూత్ నాయకులు 30,000 ఆర్థిక సహాయం అందజేశారు.



## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు పుల్లేటికుర్రు విద్యార్థులు..

**అంబాజీపేట, జనవరి 29, ప్రభాతవార్త..**
రాష్ట్రస్థాయి షుటింగ్ బాల్ పోటీలకు పుల్లేటికుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎ%శీ%పికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.ఎల్. వరప్రసాద్, పిడి అ%శీ%దే సూర్యనారాయణలు తెలిపారు. ఈ నెల 19న ఊబల్లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి షుటింగ్ బాల్ పోటీలలో పుల్లేటికుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వర్రే జస్వంత్ నాగేశ్వర్,గంటి బాలాశ్రీ సూర్య తేజ,గుత్తుల అభిరామ్,గొర్రెల నాగేంద్ర శ్రీహరి,గొర్రెల పావని, దొమ్మేటి హాసిని,రాపాక మేరీలు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి అండర్-17 పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. బాపట్లలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను జడ్.పి.టీ.సీ సభ్యురాలు బూడిద వరలక్ష్మి, ఎమ్.పి.పి. దొమ్మేటి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ జల్లి బాలరాజు, ఎంపీటీసీలు వదలి కృష్ణమూర్తి, పబ్బినీడి రాంబాబు,కుసుమ వెంకటేష్,ఎస్.ఎమ్.సి చైర్మన్ మర్రి ఏడుకొండలు,ఎస్.ఎం.సి. సభ్యులు,ఉపాధ్యాయ సిబ్బంది గ్రామస్తులు అభినందించారు.



## టిడిపి నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

**రావులపాలెం, జనవరి 29 (ప్రభాతవార్త) :**
తెలుగుదేశం పార్టీ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ రావులపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో టిడిపి నాయకులు వినతిపత్రం సమర్పించారు. రావులపాలెం పార్టీ కార్యాలయంలో ఆదివారం టిడిపి నాయకులు మాట్లాడుతూ కొత్తపేట మండలం పలివెల గ్రామంలో బండారు కాలనికి వెళ్ళే రోడ్డు బాగుచేసుకుంటున్న స్థానికులు, తెలుగుదేశం కార్యకర్తలు, గ్రామ సర్పంచ్ భర్త సాదే శ్రీనివాసరావు పై అధికారపార్టీ నాయకులు ఒత్తిడితో పోలీసులు పెట్టిన అక్రమకేసులును తక్షణం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రావులపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో అక్రమకేసులు ఎత్తివేయాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అద్యక్షులు గుత్తుల పట్టాభి రామారావు, మాసాబత్తుల ఆనందరావు, కాసా విజయ సాగర్, మేడపాటి కాసురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆక్వా రైతులకు బిఎంఆర్ భరోసా....

**అమలాపురం రూరల్ , జనవరి 29, (ప్రభాత వార్త):**
ఆక్వా సాగులో రైతులకు పోషక మిశ్రమాలతో కూడిన సీ ఫుడ్స్ ను అందించి తద్వారా ఆక్వా రైతులకు ఆర్థిక భరోసా కల్పించాలన్నదే బిఎంఆర్ ప్రధాన ఉద్దేశ్యమని టెక్నికల్ మేనేజర్ సెల్వ కుమార్ స్పష్టం చేశారు. బిఎంఆర్ ఆధ్వర్యంలో అమలాపురం క్షత్రియ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆక్వా రైతుల అవగాహన సదస్సులో బీఎమ్ఆర్ భరోసా టెక్నికల్ మేనేజర్ సెల్వ కుమార్ మాట్లాడారు. ప్రస్తుతం ఆక్వా రంగంలో రైతులు ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని, ఇకనుండి వాటిని అధిగమించి అదే ఆక్వా రంగంలో ఆర్థికంగా ఎదగాలన్న సదుద్దేశ్యంతో వివిధ పరిశోధనల అనంతరం నూతన టెక్నాలజీతో తయారు చేసిన సీ ఫుడ్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న సీ ఫుడ్స కంటే బిఎంఆర్ అందించే సీ ఫుడ్స లో మిశ్రమాలతో కూడిన అధిక నాణ్యత ఉంటుందన్నారు. ఈ సీ ఫుడ్స్ ను ఆక్వా సాగులో వాడడం వల్ల రైతులు అధిక ఉత్పత్తులు సాధించవచ్చునని మేజర్ వివరించారు. ధరలు కూడా అందుబాటులో ఉండేలా సీ ఫుడ్స్ ను తయారు చేశామన్నారు. అనంతరం ఆక్వా రైతుల సందేశాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆక్వారైతులను ఘనంగా సన్మానించారు. తొలుత ఆక్వా రైతులు కోసం బిఎంఆర్ భరోసా సీ ఫుడ్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాళ్ల దొరబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, పొత్తూరి రామరాజు, సంస్థ ఎగ్జిక్యూటివ్ లు తదితరులు పాల్గొన్నారు.

# యానంలో సూర్య నమస్కారాల పోటీలు

## విజేతలకు బహుమతులు అందించిన సేవా భారతి సహ కార్యదర్శి అమ్మిరాజు




**యానం జనవరి 29, ప్రభాతవార్త:**
యానం నియోజకవర్గం యానం జి ఎం జి బాలయోగి క్రీడా ప్రాంగణంలో రథసప్తమి సందర్భంగా సేవా భారతి, ఆర్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో సూర్య నమస్కారాల పోటీని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సేవా భారతి సహకార దర్శి అమ్మి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు సూర్య నమస్కారాలు చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అమ్మిరాజు అన్నారు. ఈ పోటీలలో సుమారు 154 మంది విద్యార్థిని విద్యార్థుల ఉత్సాహంగా పాల్గొని సూర్య నమస్కారాలు చేశారు. వీరిలో సుంకరపాలెం శ్రీ విద్యాలయం విద్యార్థి కే సిద్ధార్థ మొదటి బహుమతిని సాధించగా, రీజెన్సీ పబ్లిక్ స్కూల్ కి విద్యార్థి ఎం లక్ష్మణ్, ద్వితీయ బహుమతిని , మెట్టకూరు ఆర్ జె ఎన్ హై స్కూల్ విద్యార్థి ఎం రాముడు తృతీయ బహుమతిని సాధించారు. అలాగే కే చరణ్, పి మధు మహాలక్ష్మి రావు, ఎన్ పవన్ ప్రోత్సాహక బహుమతులను సాధించారు. ఈ కార్యక్రమంలో చేకూరి రవివర్మ, కంచర్ల వీర్రాజు, ఎన్ పి వి రామారావు, నల్ల వెంకన్న, తుపాకుల ప్రసాదరావు, ఎం సుబ్రహ్మణ్యం, రామరాజు, నరహరిశెట్టి అబ్బులు, యానాం శాఖ ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు పాల్గొన్నారు,

# ముఖ్యమంత్రి చొరవతో గిరిజన విద్యార్థికి వైద్యసేవలు



**రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాతవార్త**
దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూ తల్లిదండ్రులు లేని గిరిజన కొండరెడ్డి తెగకి చెందిన తమదాల సంజీవరెడ్డి కి తక్షణ వైద్య సేవల అందించడానికి ముఖ్యమంత్రి వై. ఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఎమ్మెల్యే తీసుకొని వెళ్లగా సి.యం స్పందించారు.. వివరాలు ఇలా ఉన్నాయి.
రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ కోసూరివారివీధి గ్రామంలో గడప గడప కూ మన ప్రభుత్వ కార్యక్రమంలో అదే గ్రామానికి చెంది పుట్టికనుండి తల పెద్దది కావడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాడు. స్థానిక జి.పి.ఎస్ పాఠశాలలో తమదాల సంజీవరెడ్డి నాలుగో తరగతి చదువుతున్నాడు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి దృష్టికి సర్పంచ్ తొంటా అదిరాజు తీసుకొని వచ్చారు. విద్యార్థిని స్వయంగా చూపించారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. ముఖ్యమంత్రి వై. ఎస్.జగన్మోహన్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లి సి.ఎం. రిలీఫ్ ఫండ్ నిధులు నుండి వైద్యసేవలకు ఏర్పాట్లు చేశారు. గత 9 సం. లుగా అనారోగ్య సమస్యకు పరిష్కారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి విద్యార్థిని తరలించారు. రేషన్ కార్డ్ లో. పేరు చేర్చి ఆరోగ్యశ్రీ, కార్డు ను చేయడంతో తహసీల్దార్ వై. వి.సుబ్రహ్మణ్యాచారి, డిప్యూటీ తహసీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీఓ బాపన్నదొర, సచివాలయ ఉద్యోగులు వేగవంతంగా చేశారు. జడ్డంగి పీహెచ్ సిలో డా.సుజి విద్యార్థికి వైద్య పరీక్షలు చేసి కాకినాడ రిఫర్ చేశారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో గిరిజనుల సహాయక ఏ. ఏ న్.యం నీలాద్రి లక్ష్మి విద్యార్థి వైద్యపరీక్షలకు అనుక్షణం చూస్తున్నారు. ఆసుపత్రిలో న్యూరాలజీ వార్డు లో. 11 నెంబర్ బెడ్ లో ఉండి వైద్యసేవలు పొందుతున్నాడు. గత ఏడాది నవంబరు 18 తేదీన వార్తలో తల్లి తండ్రి లేని గిరిజన బాలుడికి వైద్య సమస్యను తీర్చరూ.. అంటూ కథనం వెలువడింది. ప్రస్తుతం కోసూరివారి వీధి స్కూల్ వర్కర్ కోసూరి ధనలక్ష్మి, బంధువులు ఉండి విద్యార్థిని చూసుకొంటున్నారు..విద్యార్థి యొక్క ఆరోగ్య సేవలను మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ ఎప్పటికప్పుడు తెలుసుకుని ఎమ్మెల్యే కు తెలియజేస్తున్నారు.

# ప్రజల వద్దకు పాలనే గడపగడపకు : ఎమ్మెల్యే చిట్టిబాబు

**అయినవిల్లి, జనవరి 29 ( ప్రభాత వార్త ) :**



పజల సమస్యలు స్వయంగా తెలుసుకుని వాటిని తక్షణం పరిష్కరించేందుకు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించేందుకు నేరుగా గడపగడపకూ వస్తున్నామని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మండలంలోని క్రాప - క్రాప్ పాలెం గ్రామాలలో అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రతి ఇంటికి చిరునవ్వుతో పలకరిస్తూ గత మూడు సంవత్సరాల్లో ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలు , అభివృద్ధి గురించి బుక్ లెట్ ను అందజేశారు. రోడ్డు సమస్య, వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు స్థానికులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. నవరత్నాల పథకాలు అమలు చేస్తూ పేదల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పథకాలు వల్ల ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవన్నీ హామీలు చేస్తూ సీఎం జగన్ ఆదర్శంగా నిలుస్తున్నారు అని కొనియాడారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకుని పరిష్కరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకే వస్తున్నామన్నారు. సమస్యలు ఉంటే తెలుసుకుని పరిష్కరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకే వస్తున్నామన్నారు. సమస్యలు లేని ఇల్లు చూడాలన్నదే జగనన్న ఆశయం అన్నారు. వాలంటీర్లు , సచివాలయం సిబ్బంది నిష్పక్షపాతంగా పనిచేయాలన్నారు. పూరి గుడిసెల్లో నివసించే వారికి ప్రభుత్వం ఇల్లు నిర్మిస్తుందని , ప్రతి ఒక్కరూ కట్టుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో బొక్క కామేశ్వరరావు , గుత్తుల శ్రీరామమూర్తి , కుడుపూడి రామకృష్ణ , చెల్లుబోయిన శ్రీనివాస్ , గుత్తుల మహాలక్ష్మి, చిలువూరి సాయిరాజు , కుడుపూడి విద్యాసాగర్ , వార జయ సావిత్రి లక్ష్మీనరసింహారామ్, గుత్తుల నాగబాబు, బొంతు రాజేంద్రప్రసాద్, పులిదిండి ప్రభాకర్, కుసుమ లిల్లీ మంగేష్కర్ సునీల్ కుమార్ , కాశి వీర వెంకట సత్యనారాయణ వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీలు , సొసైటీ చైర్మన్లు , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది , వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా నైపుణ్యాలతో పాటు శారీరక, మానసిక
# ఆరోగ్యాన్ని పెంచుకోవాలి

(మొదటి పేజీ నుంచి)
కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా.. కుటుంబ సభ్యులతో హాజరై విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించారు. విద్యార్థుల ఇంగ్లిష్ నైపుణ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు జరగడం ఆనందంగా ఉందని.. పూర్వ విద్యార్థుల మిత్ర బృందం ఇక్కడ ప్రస్తుతం ఉంటున్న విద్యార్థులకు మార్గదర్శకులు అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆనంద నిలయంలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు పూర్వ విద్యార్థులు ఆర్థికేతర మద్దతు అందించాలని కోరారు. ఇంతమంచి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ఆనంద నిలయం పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థుల మిత్ర బృందం ఆనంద నిలయానికి గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంగ్లిష్, ఇతర విద్యా నైపుణ్యాలతో పాటు విద్యార్థులు ఫిట్‌నెస్‌ను పెంపొందించుకోవాలని సూచించారు. 8వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన బైజూస్ కంటెంట్ ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి: డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ఆనంద నిలయంలో చదువుకుంటున్న విద్యార్థులు బాగా చదివి ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత స్థానాలను అందుకోవాలని సూచించారు. తాను ఓ సాధారణ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న సమయంలో పాఠశాలకు విచ్చేసిన జిల్లా కలెక్టర్‌ను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఐఏఎస్ సాధించినట్లు వివరించారు. ఆనంద నిలయం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన ఇంతమంచి కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. వివిధ మార్గాల ద్వారా ఆనంద నిలయానికి చేకూరుతున్న మౌలిక వసతులు దీర్ఘకాలం పాటు వినియోగంలో ఉండటం ముఖ్యమన్నారు. అదే విధంగా ఈ వసతులను సద్వినియోగం చేసుకొని చిన్నారులు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని హిమాన్షు శుక్లా విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జె.రంగలక్ష్మీదేవి, ఆనంద నిలయం సంక్షేమ అధికారి పి.లోవరాజు, ఆనంద నిలయం పూర్వ విద్యార్థుల మిత్రుబృందం సమన్వయకర్త సీహెచ్ మోహన్‌రావు, పూర్వ విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.



## విద్యార్థుల్లో సృజనాత్మకతకు ప్రాజెక్టులు దోహదం

**మామిడికుదురు.జనవరి29 ప్రభాతవార్త.**
విద్యార్థుల్లో ఆలోచనా శక్తి ,సృజనాత్మకత పెంపొందించటానికి ప్రాజెక్టు వర్కులు దోహద పడతాయని రాజోలు యల్.ఐ.సి.బ్రాంచ్ మేనేజర్ పి వి వి ఎస్ ఎన్ కె మురళి పేర్కొన్నారు. గోగన్నమఠం గ్రామానికి చెందిన యు.సంతోష్ రాజమండ్రి శ్రీ చైతన్య పాఠశాలలో సివిల్స్ బ్యాచ్ లో 8 వ తరగతి చదువుతున్నాడు. దసరా సెలవుల్లో ఆ పాఠశాల యాజమాన్యం ఇచ్చిన ప్రాజెక్టు వర్క్ ను సంతోష్ పూర్తి చేసాడు. ఆ వర్క్ ను ఆదివారం ఎల్ ఐ సి బ్రాంచ్ మేనేజర్ మురళి పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిభా పాటవాలు చూపిన సైనికుల కు ఇచ్చే గాలంట్రీ అవార్డ్ ల పై విద్యార్థి చేసిన ప్రాజెక్ట్ వర్క్ స్ఫూర్తిదాయకంగా ఉందని ఆయన అభినందించారు.



## బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశానికి సన్నాహాలు

**మామిడికుదురు.జనవరి29 ప్రభాతవార్త**
ఫిబ్రవరి 2వ.తేదీన జరుగనున్న బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశానికి సన్నాహాలు చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మెండా ఆదినారాయణ స్వగృహం వద్ద జరిగిన సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రి చిట్టిబాబు,ప్రధాన కార్యదర్శి అడబాల సత్యనారాయణ ముఖ్య అతిధులు గా విచ్చేశారు. చిట్టిబాబు మాట్లాడుతూ ఫిబ్రవరి1వ.తేదీన మామిడికుదురు,పి.గన్నవరం,రాజోలు మండలాల్లో విస్తారక్ యోజన ద్వారా శక్తి కేంద్రాలలో ఉన్న బూత్ కమిటీలను పూర్తి చేసి ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యలను గుర్తించి ఫిబ్రవరి2వ.తేదీన చాకలిపాలెం లో జరిగే జిల్లా కార్యవర్గ సమావేశంలో చర్చించి ఆయా శాఖల అధికారులతో మాట్లాడడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షుడు విళ్ల దొరబాబు,పితాని శ్రీనివాసరావు,యర్రంశెట్టి సాయిబాబు,వడ్లమూడి ప్రకాష్,అడపా వెంకటరత్నం, పితాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పట్టుదలతో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

**అమలాపురం,జనవరి29,ప్రభాతవార్త**
అమలాపురం సూర్యానగర్ లో పట్టణ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి అధ్యక్షతన కాంగె)స్ పార్టీ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో డాక్టర్ బిఆర్ అంబేత్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల పదవులు పొందిన కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులకు నేతలు సన్మానించారు. యూత్ కాంగె)స్ అధ్యక్షుడు గంటి ప్రవీణ్ కుమార్, పట్టణ కార్యదర్శి మొల్లేటి వెంకటేశ్వరరావు లను సమావేశం అభినందించింది. ఈ సందర్భంగా సభాధ్యక్షుడు బాబి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప)వీణ్ కుమార్ పట్టుదలతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీకి మంచిపేరు తీసుకొని రావాలని అన్నారు. పిసిసి అధికార ప)తినిది ముషిణి రామకృష్ణా రావు మాట్లాడుతూ యువతే పార్టీకి వెన్ను ముకఅని ఎన్నికలు దగ్గిర పడుతున్న సమయంలో పార్టీ విజయం కోసం కృషి చేయాలని అన్నారు. తదనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా యూత్ కాంగె)స్ అధ్యక్షులు గంటి పవీణ్ కుమార్ ని, పట్టణ కార్యదర్శి మెల్లేటి వెంకటేశ్వర రావును నాయకులు శాలువా కప్పి పుష్ప గుచ్చం ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుపూడి శీ)ను,జిల్లా ఉపాధ్యక్షులు సుగ్గ ప)సాద్,రాష్ట్ర ఎసి డిపార్ట్ మెంట్ స్టేట్ కన్వీనర్ డాక్టర్ రాజేంద్ర బాబు, సీనియర్ నాయకులు యార్లగడ్డ రవీంద్ర,పేరి శర్మ, సుభ)మణ్యం,కట్టోజు శీ)ను,యూత్ లీడర్స్ మేడిశెటి సురేష్,సతీష్,టింకు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు .



## కాంపిటీషన్‌లో విద్యార్థుల ప్రతిభ

**అమలాపురం, జనవరి29, ప్రభాతవార్త**
సత్య సాయి బాల వికాస్ సంస్థ వారు నిర్వహించిన ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లో సర్ సివి రామన్ పాఠశాలకు చెందిన విధ్యార్థులు తమ సత్తా చాటారు. కె తేజశ్రీ సాయి, ఎస్ డి అజ్మీరి, ఏ నాగరూప వాణి, ఎం శాంతి కుమారి పాఠశాల స్థాయిలో విజేతలుగా నిలిచారు. వీరిని పాఠశాల డైరెక్టర్ ఆర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రాజేష్, ఏ ఎస్ ఎన్ కాలేజీ ప్రిన్సిపాల్ సత్యసాయి, బాల వికాస్ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇసుక దోపిడీ

- జగనన్న కాలనీ లేఅవుట్ల ఇసుక పక్కదారి....
- చోద్యం చూస్తున్న అధికారులు....

**అమలాపురం రూరల్, జనవరి 25, (ప్రభాత వార్త):**
రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవ అన్న చందాన కొందరు అక్రమార్కులు దర్జాగా దొడ్డి దారిన ఇసుక దోపిడీ చేస్తున్నారు... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న కాలనీ లేఅవుట్లలో నింపాల్సిన ఇసుకను పక్కదారి పట్టిస్తున్నారు... దీనిని అరికట్టాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు... వెరశి తలా పాపం తిలా పిడికెడు అన్నట్లుగా పంచుకుంటున్నట్లుగా కనిపిస్తోంది...చివరకు సీఎం జగనన్న ఆశయాలకు తూట్లు పడుతున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళితే... నవరత్నాల్లో భాగంగా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసింది. అమలాపురం టౌన్, రూరల్ గ్రామాల్లోని లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అమలాపురం మండలంలోని తాండవపల్లి, వన్నెచింతలపూడి, సమనస, నల్లమిల్లి,ఇందుపల్లి, జనుపల్లి, బండారులంక తదితర గ్రామాల్లో ప్రభుత్వమే భూములు కొనుగోలు చేసింది. ఆ స్థలాలకు జగనన్న కాలనీ లేఅవుట్ అంటూ పేరు ఖరారు చేశారు. అయితే ప్రభుత్వం కొనుగోలు చేసిన ఇళ్లస్థలాల భూములు పల్లంగా ఉండడంతో ఇళ్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. దాంతో ఆ స్థలాలను మెరక చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమైయింది. కానీ స్థానికంగా



ఎక్కడా మట్టిగాని, ఇసుక గాని దొరకకపోవడంతో లంక గ్రామాలు, గోదావరి పరిసర ప్రాంతాల్లోని తువ్వ ఇసుక తెచ్చి జగనన్న కాలనీ లేవుట్లను పూడ్చేందుకు ప్రభుత్వమే టెండర్లు పిలిచింది. అది తక్కువకు ధరకు పాట దక్కించుకున్న నిర్వాహకులు తువ్వ ఇసుక తీసుకువచ్చి జగనన్న కాలనీ లేఅవుట్లను నింపాల్సి ఉంది. దాంతో దొరికిందే తడుగా భావించిన పలువురు ఆ ఇసుకను దారి మళ్లించే ప్రయత్నాలు చేపట్టారు. జగనన్న కాలనీ లేవుట్లలో ఇసుక నింపితే వచ్చే ధరకు అదే ఇసుకను బయట మార్కెట్లో విక్రయిస్తే వచ్చే ధరకు నక్కకు నాగలోకానికి ఉన్నంత వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. దాంతో జగనన్న కాలనీ లేఅవుట్లను తెరపై చూపిస్తూ ఆ వంకతో ఇసుకను దొడ్డి దారిన బయటకు అమ్మేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులు కోనసీమలోని పలు చోట్ల స్పష్టంగా కనిపిస్తున్నాయి. అక్రమాలను అడ్డుకోవలసిన అధికారులు చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు. దాంతో ఎవరికి భయపడేది లేదన్నట్లుగా దర్జాగా తువ్వ ఇసుకను అక్రమంగా దారి మళ్ళిస్తున్నారు. తద్వారా లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు. చిన్నచిన్న ఇసుక వ్యాపారులపై అధికారులు చూపించే ప్రతాపం బడా వ్యాపారులపై చూపించేందుకు వెనకడుగు వేయడంపై పలు అనుమానాలకు తావితీస్తుంది. ఇలా జగనన్న కాలనీ లేఅవుట్లలో నింపాల్సిన ఇసుక దారి మళ్ళడంతో ఆ లేఅవుట్లు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఎప్పటికీ అలాగే ఉండిపోతున్నాయి. లబ్ధిదారులకు అందని ద్రాక్షల మారుతున్నాయి. చివరకు సీఎం జగనన్న ఆశించిన ఆశయాలకు తూట్లు పడుతున్నాయి. ఇళ్ల స్థలాలు ఇచ్చినా ఇంతవరకు ఆ స్థలాలను మెరక చేయలేదన్న వంక ప్రతిపక్షాలకు అస్త్రంగా దొరికింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జగనన్న కాలనీ లేఅవుట్లకు కేటాయించి తువ్వ ఇసుక దారి మళ్ళకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## రైల్వే ప్రాజెక్టు నిర్మాణానికి
# సిఎంతో చర్చిస్తాం
### ఎమ్మెల్యే చిట్టిబాబు



**అయినవిల్లి, జనవరి 29 ( ప్రభాత వార్త ) :**
కోనసీమ రైల్వే ప్రాజెక్ట్ కు రాష్ట ప్రభుత్య వాటా మంజూరు కొరకు ముఖ్యమంత్రి జగన్ తో చర్చిస్తామని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు.కోనసీమ రైల్వేప్రాజెక్టు నిర్మాణానికి రాష్టప్రభుత్య వాటా నిధులు కేటాయింపులు ఇంతవరకు జరగని నేపథ్యంలో ఆదివారం కోనసీమ జేఏసీ బృందం ఎమ్మెల్యే చిట్టిబాబును అయినవిల్లి మండలం ముక్తేశ్వరంలో కలిసింది. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వాటా విషయంపై చర్చించింది.కోటిపల్లి గౌతమి నది వద్ద – బోడసకుర్రు వైనతేయి నది వద్ద నిర్మాణపు పనులు ఆగిపోయాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండేటి స్పందిస్తూ కోటిపల్లి–నర్సాపురం రైల్వేప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్యం కేటాయించవలిసిన వాటా కొరకు,కోనసీమ ప్రజాప్రతినిధులు అందరూ చర్చిస్తూన్నామని ఈ అంశాన్ని సిఎం దృష్టి లో పెడతామని హామీ ఇచ్చారు. ఈ అంశానికి సంబంధించిన ప్రకటన వచ్చేవరకు ఎటువంటి ఆందోళనలకు తావులేకుండా వేచిచూడాలని సూచించారు.కోనసీమ జేఏసీ కన్వీనర్ బండారు రామ మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటి లో జేఏసీ నాయకులు కరాటం ప్రవీణ్, డా.మధుర నరసింహమూర్తి,పొట్టుపోతు ప్రసాద్, డా.రాయుడు శ్రీరామ్ చంద్ర మూర్తి, k.సూరిబాబు తదితరులు పాల్గున్నారు.

## వేదపండితులు ఫణి కుమార్
# అవధానికి ఘన సత్కారం

**ఆత్రేయపురం, జనవరి 28( ప్రభాత వార్త )**
(ర్యాలి) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి శ్రీ జగన్మోహినీ కేశవస్వామి ఆలయం ఆస్థాన వేద పండితులు తుట్టగుంట వెంకట ఫణి కుమార్ అవధాని కలెక్టర్ హిమన్ శుక్ల పార్లమెంట్ సభ్యురాలు అనురాధ చేతుల మీదుగా రిపబ్లిక్ డే అవార్డు అందుకున్న సందర్బంగా గ్రామస్తులు, ఆలయ సిబ్బంది అభినందనలు తెలిపారు



# అక్రమ డీజిల్ అమ్మకాలు



**సఖినేటిపల్లి, జనవరి 29,ప్రభాత వార్త:**
అంతర్వేది ప్రాంతంలో అక్రమ డీజిల్ వ్యాపారం జరుగుతుందని జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షులు మాలే శ్రీనివాస నగేష్ ఆరోపించారు. ప్రభుత్వం నుండి ఏ విధమైన అనుమతులు లేని బయో డీజిల్ బంకులు ద్వారా అక్రమంగా డీజిల్ వ్యాపారం సాగిస్తున్నారని, రాంబాగ్ ప్రాంతంలో బయో డీజిల్ బంకు ట్యాంకులో డీజిల్ నింపి మోటార్ల ద్వారా ఆటోలో 20 లీటర్ల టిన్నుల్లో నింపి అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారని దీనిపై సివిల్ సప్లై అధికారులకు ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు.అధికారులు ఈ అక్రమ డీజిల్ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా నర్సన్న గ్రామోత్సవం

**సఖినేటిపల్లి, జనవరి 29,ప్రభాత వార్త:**
అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి తిరు కళ్యాణోత్సవాలలో భాగంగా రెండవ రోజు ఆదివారం ఉదయం నుండి స్వామివారికి సుప్రభాత సేవ, ఆర్జిత అభిషేకములు, సుదర్శన హెూమం జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం నాలుగు గంటలకు శ్రీమతి రుద్రరాజు బంగారమ్మచే నిర్మితమైన గరుడ పుష్పక వాహనంపై స్వామి వారు శ్రీదేవి, భూదేవి సమేతంగా మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం సాయంత్రం6.30 గంటలకు స్వామి వారికి దూప సేవ జరిగాయి. రాత్రి 7 గంటలకు పుష్పక వాహనంపై స్వామి వారు ఉభయ దేవేరులతో పుర వీధుల్లో ఊరేగుతూ జగత్పాలకుడిగా భక్తులకు కనువిందు చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఉత్సవ ఆలయ ఏసీ వి.సత్యనారాయణ , ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కలిదిండి గోపాల రాజా బహదూర్,ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి శ్రీనివాస్ కిరణ్,రంగాచార్యులు,శాస్త్రి,రమేష్,మాజీ సర్పంచ్ మూలా స్వామి, నల్లా ప్రసాద్, వలవల రా%శీ%బాబు, గుండుభోగుల మూర్తి, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.





**అంతర్వేదిలో నేడు**
ఉదయం సుప్రభాత సేవ.
ఆర్జిత అభిషేకములు.
తిరువారాధన.
బాల భోగం.
సుదర్శన హెూమం.
సాయంత్రం హంసవాహనంపై గ్రామోత్సవం.
ధ్వజారోహణ
శేష వాహనంపై గ్రామోత్సవం.
రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు.

## నరసన్న హుండీ ఆదాయం
# రూ.14.83 లక్షలు



**సఖినేటిపల్లి, జనవరి 29,ప్రభాత వార్త:**
అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము హుండీలు తెరచి లెక్కించగా 23 రోజులకుగాను ప్రధాన ఆలయ హుండిల ద్వారా 14,50,698 అన్నదానం హుండిల ద్వారా రూ. 32,853 మొత్తంరూ 14,83,551 ఆదాయం వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ వి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమము కోనసీమ జిల్లా దేవదాయ శాఖ అధికారి అసిస్టెంట్ కమీషనర్ ప్రసాద్, చైర్మన్ మరియు ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రాజా కలిదిండి కుమార రామ గోపాల రాజా బహద్దూర్ మరియు స్థానిక ఎంపిటిసి బైరా నాగరాజు, అమలాపురం తనిఖీదారు రామ లింగేశ్వరరావు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. కల్యాణోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణ, ఆలయ చైర్మన్ కలిదిండి రాజా బహదూర్ తెలిపారు.

## నిర్లక్ష్యపు నీడలో..
# కూతవేటు దూరం.!

(మొదటి పేజీ నుంచి)



కలిసి వినతిపత్రాలను అందిస్తుండగా, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాధన సమితి బైక్ ర్యాలీలతో హెూరెత్తించింది. రైల్వే యువ సాధన సమితి విభిన్న కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వం ఒత్తిడి పెంచే కార్యచరణను పూనుకుంటుంది. అయినా ఈ ప్రాజెక్టు కదలిక కనుచూపు మేరలో కనిపించడం లేదు. గతంలో కోటిపల్లి నుంచి భట్నవిల్లి వరకే భూసేకరణ జరిగింది. అప్పటినుంచి ఒక్క ఎకరం భూమి కూడా సేకరించలేదు. దాదాపుగా 700 ఎకరాల భూమిని చించినాడ బ్రిడ్జి వరకు సేకరించాల్సి ఉంది. రూ.650 కోట్లుతో ప్రారంహమైన ఈ ప్రాజెక్టు వ్యయం నేటికి రూ.2500 కోట్టుకు చేరింది. స్వర్గీయ జీఎంసీ బాలయోగి 2002లో అప్పటి రైల్వే మంత్రి మమతా బెనర్జీతో రైల్వే శిలాఫలక పైలాన్ని ఆవిష్కరించారు. బాలయోగి పరమపదించడంతో ప్రాజెక్టు నిలిచిపోయింది. 2009 జనవరి 11వ తేదీన అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మాజీ ఎంపీ హర్షకుమార్ ద్వారా కదలిక తెచ్చి రాష్ట్ర ప్రభుత్వం, రైల్వే శాఖ ఒప్పందం కుదుర్చుకుంది. ప్రాజెక్టు వ్యయంలో 25 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించే విధంగా ఒప్పందం సాగింది. ఇంతలో రాజశేఖరెడ్డి మరణించడంతో మళ్లీ బాలారిష్టాలు రైల్వే లైనుకు ప్రారంభమయ్యాయి. ఆనాటి ముఖ్యమంత్రి రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డిల హాయంలో ఎటువంటి కదలిక కానరాలేదు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాజీ ఎంపీ డాక్టర్ పండుల రవీంద్రబాబు, బీజేపీ నాయకులు రామ్‌మాధవ్‌ల సహకారంతో 2015 –16 బడ్జెట్‌లో రూ.200 కోట్లు కేటాయింపు జరిగింది. దాంతో ఒక్కసారిగా కోనసీమ రైల్వే ప్రాజెక్టు పనులు ఊపందుకున్నాయి. బొల్లి నేని సీనయ్య కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా కేవలం రూ.2 కోట్లు రూపాయలు కేటాయించి చంద్రబాబునాయుడు చేతులు దులుపుకున్నారు. 2019 ఎన్నికల ముందు 126 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా మంజూరు చేస్తూ జీవో విడుదల చేశారు.. చంద్రబాబు అధికారం కోల్పోవడంతో అదికాస్తా వెనక్కు పోయింది. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ప్రతీ ఏటా బడ్జెట్టులో నిధులు కేటాయిస్తూ కోటిపల్లి వద్ద గౌతమి నదిలో 44 పిల్లర్లు, బోడసకుర్రు వద్ద వైనతేయ నదీపాయలో 13 పిల్లర్లు, దిండి చించినాడ వశిష్ట నదిలో 15 పిల్లర్లు పూర్తిచేసింది. బోడసకుర్రు వద్ద 8, దిండి..చించినాడ మధ్య 3 పిల్లర్లు ఏదో విధంగా పూర్తిచేసి దుకాణం సర్దేయాలని కాంట్రాక్టు సంస్థ భావిస్తోంది. ప్రదానంగా రాష్ట్ర ప్రభుత్వం తమ వంతుగా 25 శాతం వాటా నిధులు కేటాయించకపోవడంతో ఈ పరిస్థితి ఉత్పన్నమయ్యింది. తమ వద్ద ఆర్దీక పరమైన ఇబ్బందులుండడం వల్ల మీరే పెట్టుబడి పెట్టాలని అమలాపురం పార్లమెంటు సభ్యురాలు చింతా అనురాధ కోరినప్పటికీ రైల్వే శాఖ సుతిమెత్తగా తిరస్కరించింది. 2005లో రూపొందించిన డీపీఆర్ ప్రకారం రైల్వే లైన్ వెల్లనుంది. అయితే 2015లో సెకండ్ లైన్‌ను ప్రతిపాదించినప్పటికీ రైల్వేశాఖ వాటిని పరిగణనలోకి తీసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తేనే బట్నవిల్లి –దిండి మధ్య 700 ఎకరాల ల్యాండ్ ఎక్విజేషన్‌కు రైల్వే శాఖ ముందుకు రావాల్సివుంది అయితే ఈపరిణామాలు ఎక్కడా కానరాకపోవడంతో కోనసీమ రైల్వే కలగా మిగిలిపోనుందన్న పరిస్థితి తలెత్తుతోంది.

# భావనారాయణ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



### స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కన్నబాబు

**కాకినాడ రూరల్, జనవరి 29 (ప్రభాతవార్త)**
సర్పవరం క్షేత్రంలో వేంచేసి శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి ఆలయానికి మాఘ మాసం ఉత్సవాల్లో భాగంగా రెండో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా వైసీపీ నాయకులు పుల్ల చందు ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ భావనారాయణ స్వామికి ఎంతో పరమ పవిత్రమైన పర్వదిన మాసం మాఘమాసమని , 108 విష్ణు క్షేత్రాల దర్శన ఫలితాన్ని భావనారాయణ స్వామి దర్శనంతో పొందవచ్చని పురాణాలు చెబుతున్నాయన్నారు. స్వామిని దర్శించుకుని వారి మనసులో ఉన్న భావాన్ని వ్యక్తం చేస్తే దానిని నెరవేర్చే స్వయంభూవుడు శ్రీ భవనారాయణస్వామి అన్నారు. నారద మహాముని ప్రతిష్టించిన భావనారాయణ స్వామి ఆశీస్సులు భక్తులందరికీ ఉండాలని ఆకాంక్షించారు. స్వామి వారి దర్శనానికి వేలాది మంది భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణం గోవింద నామంతో పులకరించింది. ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ పుల్ల నారాయణరావు మాట్లాడుతూ భక్తుల సహాయ సహకారంతో సుమారు 20 వేలకు మందికి పైగా భక్తులకు భారీ అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులందరూ విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ పుల్ల ప్రభాకర్ రావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.విజయలక్ష్మి, కమిటీ సభ్యులు ఎల్.శ్యామలాదేవి వీరభద్రరాజు ధర్మకర్తల మండలి సభ్యులు, పంచాయతీ వార్డు సభ్యులు వానపల్లి వీరబాబు, ఘంటసాల సతీష్, పుల్ల స్వాములు రాయుడు విజయకుమార్, పుల్ల చక్రధర్, కాకి సురేష్ వాసనశెట్టి పోతురాజు, వాసన్ శెట్టి గోవిందు, వైసిపి నాయకులు పుల్ల ధర్మరాజు, చందు యూత్ పుల్ల నాగేంద్ర, మానేపల్లి సుధీర్, పుల్ల సతీషు, అయ్యప్ప, శ్రీధర్, శశి తదితరులు పాల్గొన్నారు.






Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

## థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు రూ.4,854 కోట్ల లాభం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) 4,854.36 కోట్ల రూపాయల మేర నికర లాభాన్ని సంపాదించింది. ఈ డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ఈ నికర లాభం ఆర్జించినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. క్రితం సంవత్సరంతో పోలిస్తే ఇది దాదాపు 5 శాతం ఎక్కువ. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 4,626.11 కోట్ల రూపాయలుగా నమోదైంది. ఈ త్రైమాసికంలో ఎన్టీపీసీకి వచ్చిన మొత్తం ఆదాయం 33,783.62 కోట్ల రూపాయల నుండి 44,989.21 కోట్ల రూపాయలకు పెరిగింది. కాగా 2022 సంవత్సరం ఏప్రిల్ నుండి డిసెంబరు నెల వరకూ కంపెనీ సగటు విద్యుత్ టారిఫ్ ఏడాది క్రితం యూనిట్‌కు 3.95 రూపాయలతో పోలిస్తే 4.96 రూపాయలుగా ఉంది.



## శ్రీనగర్‌లో భారత్ జోడోయాత్ర.. పాల్గొన్న పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి శ్రీనగర్ వెళ్లారు. భారత్ జోడో పాదయాత్ర ముగింపు సందర్భంగా శ్రీనగర్‌లోని లాల్‌చౌక్ వద్ద భారత్ జూడో ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రేవంత్‌రెడ్డితోపాటు సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే సీతక్క, టిపిసిసి నాయకులు చామల కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు. దీంతోపాటు సోమవారం ఉదయం గాంధీభవన్‌లో సైతం పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు. గాంధీభవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణతోపాటు మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మాగాంధీకి నివాళులు అర్పించనున్నారు.

### ఎస్‌ఐ, కానిస్టేబుల్ పరీక్షల్లో మార్కుల అంశంపై

## ప్రభుత్వ సానుకూల నిర్ణయం.. బిజెవైఎం పోరాట విజయం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్


**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఎస్‌ఐ, కానిస్టేబుల్ పరీక్షల్లో మల్టిపుల్ జవాబులున్న ప్రశ్నలకు మార్కులు కలపాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఇది బిజెవైఎం కార్యకర్తలు, ఎస్‌ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల పోరాట విజయం అన్నారు. హైకోర్టు ఆదేశాల అమలు కోసం పోరాడితే తప్ప స్పందించని నియంత ప్రభుత్వం రాష్ట్రంలో కొనసాగడం దురదృష్టకరం అన్నారు. 317 జిఓను సైతం సవరించి స్థానికత ఆధారంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఇవ్వా లన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లున్న స్కూల్ అసిస్టెంట్‌లకు మాత్రమే స్పౌజ్ బదలీలను వర్తింపచేయడం అన్యాయం అన్నారు. స్కూల్ అసిస్టెంట్‌లతో పాటు ఎస్‌జిటి టీచర్లకు సైతం స్పౌజ్ బదిలీల్లో అవకాశం కల్పించాలన్నారు.

## తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగులకు ఎల్లవేళలా అండదండలు

### ఎన్ఎయుఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బల్మూరి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఎస్ఐ, కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో అవక తవకలపై అభ్యర్థులు పోరాటానికి ఎన్ఎస్‌యుఐ అండగా నిలిచిందని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బల్మూరి అన్నారు. తమ పోరాటానికి ప్రభుత్వం దిగి వచ్చిన టిఎస్ఎల్ పిఆర్‌బి మార్కులు కలిపిం దన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో జరిగిన అవకతవకలపై అభ్యర్థుల న్యాయపోరాటానికి దిగివచ్చిన టిఎస్ఎల్‌పిఆర్‌బి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. తమ పోరాటం ఆగేది లేదన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షల్లో జరిగిన అవకతవ కలపై ముఖ్యంగా లాంగ్‌జంప్ విషయంలో అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.

## ఆటోను ఢీకొన్న కారు.. ఒకరు మృతి



ప్రమాదం జరిగిన స్థలంలో బోల్తాపడిన ఆటో

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** నేరడిగొండ మండలంలోని బోరిగాం రోడ్డువద్ద గల జాతీయ రహదారిపై ఆటోను కారు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందారు. మరో ఇద్దరు ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరడి గొండ నుంచి వాంకిడి గ్రామానికి వెళ్తున్న ఆటో ను వెనక నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. ఆటోలో ఉన్న షేక్ ఇర్ఫాన్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కూతురు ఉన్నారు. ఆటోలో ఉన్న మరో ఇద్దరు ప్రయాణీకులు రాజ్‌కుమార్, ఈశ్వర్‌లకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానిక ఎస్సై సాయ న్న సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాయ పడ్డవారిని చికిత్స నిమిత్తం నిర్మల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న జడ్పిటిసి అనీల్ జాదవ్ అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## విద్యుత్ కోతలతో రైతుల మెరుపు ధర్నా

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్‌ను కోతలు పెడుతుండడంతో సాగు నీరు అందక పంటలు ఎండి పోతున్నాయని వివిధ జిల్లాల్లో రైతులు ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం వరంగల్ జిల్లాలోని రైతులు మెరుపు ధర్నాకు దిగారు. జిల్లాలోని నెక్కొండ మండలం అలంఖాని పేట గ్రామంలో వ్యవసాయానికి సరఫరా చేస్తున్న కరెంటును ఇష్టారాజ్యంగా కోతలు పెడుతున్నారని ఆగ్రహించిన రైతులు విద్యుత్ కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించారు. ప్రభుత్వం 24 గంటల పాటు ఉచితంగా నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నామని చెబుతున్నా, అధికారులు వాటిని అమలు చేయడం లేదని మండిపడ్డారు. గ్రామంలో కనీసం 10 నిముషాలకు ఒకసారి కరెంట్ పోతోందని, ఇందువల్ల పంటల పొలాలకు తడులు అందక ఎండిపోతుండగా, మరోపక్క మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ధర్నాతో కేసముద్రం-నెక్కొండ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

# జాతీయస్థాయి నేతలొస్తున్నారు.. సౌకర్యాలపై శ్రద్ధ పెట్టండి

### ● నాందేడ్ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5న నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ పనులను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ విప్ బాల్క సుమన్, బోధన్ ఎమ్మెల్యే షకీల్, టిఎస్ఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు, పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. సభాస్థలితోపాటు పార్కింగ్ ప్రదేశాలు, బారికేడ్లు, ఇతర పనుల ప్రగతిని పర్యవేక్షిం చారు. సిఎం కెసిఆర్‌తోపాటు జాతీయస్థాయి నేతలు వస్తున్నందున ఎవరికి ఎలాంటి అసౌ కర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సభా ప్రాంగణానికి చేరుకునే మార్గాల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఇంద్రకరణ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చాలా మంది బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతు న్నారన్నారు. ఫిబ్రవరి 5న నిర్వహించనున్న సభలో సిఎం కెసిఆర్ సమక్షంలో మహారాష్ట్రకు చెందిన రాజకీయ ప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన వారు బిఆర్ఎస్ పార్టీలో చేరను న్నట్లు సూచనప్రాయంగా వెల్లడించారు. అదేవిధంగా మహారాష్ట్ర ప్రజలకు సైతం తెలంగాణ మోడల్ తరహా పాలన కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో రానున్న రోజుల్లో జరగబోయే ఎన్నికలకు తమ పార్టీ సమాయత్తం అవుతుందన్నారు. భావసారూప్యత కలిగిన వివిధ రాష్ట్రాలకు చెందిన రాజకీయ ప్రముఖులు, బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, సిఎం కెసిఆర్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు.

### ప్రతిపౌరుడు దేశభక్తితోపాటు

# సనాతన ధర్మాన్ని ఆచరించాలి

### ● నమో మిషన్ వందే గోమాతరం నేషనల్ ప్రెసిడెంట్ పెరిక సురేష్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ప్రతి పౌరుడు దేశభక్తితోపాటు సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని నమోమిషన్ వందే గోమాతరం నేషనల్ ప్రెసిడెంట్ పెరిక సురేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైతిక విలువలు అలవరుచుకుని సర్వేజనా సుఖినోభవంతు అనే ఉపనిషత్తు వ్యాఖ్యలను ఆచరణలో పెట్టాలని అఖిల భారత హిందూ మహాసభ పిలుపునిచ్చిందని తెలిపారు. అఖిల భారత హిందూ మహాసభ ఆధ్వర్యంలో జరిగిన పీఠాధిపతుల సమావేశంలో నిర్ణయించిన తీర్మానా లను సురేష్ వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో విదేశీ, పాశ్యాత్య వ్యామోహంతో హిందు వులలో ఏర్పడిన నిర్లక్ష్యవైఖరితో హిందూ ధర్మానికి విఘాతం కలుగుతోందని మహాసభ అభిప్రాయం వ్యక్తం చేసిందన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను, గుడిగోపురాలను, నాగరికతను కాపాడుకోవడంతో రోజురోజుకు వెనుకబడుతున్నామని ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ధర్మాని రక్షించండి ధర్మం మిమ్మల్ని రక్షిస్తుం దన్నది విస్తృతంగా ప్రచారం చేయాల న్నారు. మన సంస్కృతికి మూలాధారమైన గుడిగోపురాలు ధర్మరక్షణ కోసం అనేక కార్యక్రమాలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత హిందూ మహాసభ ధర్మచార్య సంస్థాన్ ప్రధాన కార్యదర్శి శ్రీయోగి పీఠం యోగి అతిధ్వేశ్వరానంద పర్వత స్వామీజి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో త్రిదండి శ్రీనివాసవ్రతధార జీయర్, రామాయణం దాసస్వామిజీ, త్రిదండి కరపత్రి మహారాజ్‌తోపాటు దేశవ్యాప్తంగా వివిద రాష్ట్రాల పీఠాధిపతులు పాల్గొన్నారు.

# సాగుకు ప్రాధాన్యత ఇవ్వని బ్యాంకులు

**అన్ని రుణాలు రూ.6,43,750 కోట్లు**

**యాసంగిలో ఇచ్చింది రూ.13 వేల కోట్లే**

**రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నివేదిక**

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** తెలంగాణలో వ్యవసాయానికి బ్యాంకులు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అభివృద్ధి పనులకే ఎక్కువ రుణాలు ఇస్తుండగా, వ్యవసాయానికి తక్కువగా ఉంది. జిల్లాలన్నింటిలో వివిధ రంగాలకు అన్ని బ్యాంకులు ఇచ్చిన రుణాల మొత్తం 6,43,750 కోట్ల రూపాయలుగా లెక్క తేలింది. అయితే యాసంగి సీజనులో 21 వేల కోట్ల రూపాయల మేర పంట రుణాలు ఇవ్వాలనే లక్ష్యానికి గాను దాదాపు 90 శాతంకు పైగా ఈ సీజనులో సాగు కాగా, రైతులకు బ్యాంకులు ఇచ్చింది మాత్రం 13 వేల కోట్ల రూపాయలుగానే ఉన్నాయి. అయితే రాష్ట్రంలో పరిశ్రమలు, స్వయం ఉపాధి యూనిట్లు, వ్యాపార, వాణిజ్య సంస్థలకు రుణాల పంపిణీ ఎక్కువగా ఉంది. ఈ మేరకు ప్రస్తుత యాసంగి సీజనుతో పాటు, 2022-23 ఆర్థిక సంవత్సరంలోని తొలి త్రైమాసికానికి రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నివేదికను తాజాగా ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం రుణాలు డిపాజిట్ల నిష్పత్తి రాష్ట్ర సగటు తెలంగాణలో 100 శాతంగా నమోదైంది. జాతీయ సగటుకు ఇది 74 శాతంగా ఉంది. కానీ జాతీయ సగటు కన్నా రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో తక్కువగా రుణాలు పంపిణీ చేశాయి. రంగారెడ్డి జిల్లాలో 68 శాతం, మేడ్చల్‌లో 70 శాతం తక్కువగా రుణాలు పంపిణీ చేసినట్లు నివేదికలో వెల్లడైంది. రాష్ట్రంలో కెల్లా అత్యధికంగా సూర్యాపేట జిల్లాలో డిపాజిట్లతో రుణాలు పోల్చితే 222 శాతం, మహబూబాబాద్ జిల్లాలో 194 శాతం, నల్లగొండ జిల్లాలో 189 శాతం మేర అధికంగా రుణాలు ఇచ్చాయి. ఇదే సమయంలో రాష్ట్రంలోనే అత్యల్పంగా రంగారెడ్డి జిల్లాలో 35,496 కోట్ల రూపాయల మేర జిల్లాలోని అన్ని బ్యాంకుల్లో డిపాజిట్లు ఉండగా, రుణాలు మాత్రం 68 శాతం చొప్పున 23,984 కోట్ల రూపాయలుగా ఉంది. అదేవిధంగా సొమ్ము ఎంత ఉందనే లెక్కలను పరిశీలిస్తే అత్యల్పంగా ములుగు జిల్లాలో 27 బ్యాంకుల్లో 861 కోట్ల రూపాయల డిపాజిట్లుగా ఉండగా, 1,025 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చారు. అత్యధికంగా హైదరాబాద్‌లోని 1,210 బ్యాంకుల్లో 3,70,356 కోట్ల రూపాయల మేర డిపాజిట్లు ఉండగా, అంతకన్నా ఎక్కువగా 3,79,026 కోట్ల రూపాయలను రుణా లుగా పంపిణీ చేశాయి. ఇక రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లలో 63 శాతం కేవలం 3 జిల్లాల్లోనే ఉండటం విశేషం. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లోని బ్యాంకుల్లో భారీగా డిపాజిట్లు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,582 వివిధ బ్యాంకు శాఖలు ఉండగా, వీటిల్లో డిపాజిట్లుగా 6,40,566 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఈ డిపాజిట్లలో కేవలం ఈ మూడు జిల్లాల్లోనే 63.7 శాతం డిపాజిట్ల సొమ్ము ఉండటం గమనార్హం.

# వైద్యం అందని రోగుల అవస్థలు మీకు కనిపించడం లేదా?

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుపై**

**వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజం**

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైద్య అందక రోగులు పడుతున్న అవస్థలు, ఆర్తనాదాలు మీకు కనిపించడం లేదా? అంటూ వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండి పడ్డారు. ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ అన్నట్లు ఉందని ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు విడుదల చేసిన హెల్త్ రిపోర్టు అన్నారు. అబద్దాలు అతికినట్లు చెప్పినా అవి నిజాలు అయిపోవు మంత్రి అన్నారు. పరికరాలు సమకూర్చినం, భవనాలు కట్టినం అన్ని గొప్పలు చెప్తే సరిపోతుందా అన్నారు. పిహెచ్‌సి నుంచి జిల్లా ఆసుపత్రి వరకు వస్తున్న రోగుల సంఖ్య ఎంత? వారికి వైద్య అందిస్తున్న సిబ్బంది ఎంత అన్నారు.

వైద్యం అందక రోగుల అర్తనాదాలు మీకు కనిపించవు అన్నారు. సర్కారు దవాఖానాలో వైద్యం అందక చచ్చే చావులు కనిపించవు అన్నారు. మెటర్నిటీ మరణాలను ఆపలేని మీ ప్రభుత్వం, మెరుగైన వైద్యంలో తెలంగాణ నెంబర్ వన్ చెప్పడం సిగ్గు చేటు అనిపించడం లేదా అన్నారు. ఆసుపత్రుల్లో నర్సులు ఉంటే డాక్టర్ ఉండరు, డాక్టర్ ఉంటే ఇతర సిబ్బంది ఉండరన్నారు. ఎక్స్ రే, సిటీ స్కాన్, టీఫా స్కాన్ లాంటి యంత్రాలకు టెక్నిషియన్‌లు లేక ఎన్నో ఆసుపత్రులు మూలకుపడ్డాయన్నారు. జిల్లా ఆసుపత్రిలో 300 మంది సిబ్బంది ఉండాల్సిన చోట 30 మందితో వైద్య అందించడం అభివృద్ధి అంటారా అటూ ప్రశ్నించారు. మహానేత హయాంలో అద్భుతంగా అమలయిన ఆరోగ్యశ్రీని పథకాన్ని డెత్‌బెడ్ ఎక్కించా రన్నారు. రూ.800కోట్ల బకాయిలు పెట్టారు. మీరు బిల్లులు ఇవ్వడంలో కార్పోరేట్ దవాఖనాలు కేసులు తీసుకోవడం మానేసినట్లు తెలిపారు. 108ని కోమాలో, 104ను మాయం చేశారన్నారు. మొత్తం మీదరు చెప్పిన ఆరోగ్యశ్రీ ప్రగతిని మసిపూసి మారేడు కాయ చేసినట్లుగానే ఉందన్నారు.

# వీరశైవ లింగాయత్‌లను ఒబిసి జాబితాలో చేర్చాలి

### బిసి సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 29, ప్రభాతవార్త:** వీరశైవ లింగాయత్, లింగ బలిజలను వెంటనే ఓబీసీ జాబితాలో చేర్చాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వీరశైవ లింగాయత్ లింగ, బలిజ సంఘం అధ్యక్షుడు వెన్నె ఈశ్వరప్ప ఆధ్వర్యంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా డైరీని ఆవిష్క రించిన అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ వీరశైవ లింగాయత్‌లకు రూ.500 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు నిధులను కూడా విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరశైవ లింగాయత్‌లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి, పంచాయత్, అసెంబ్లీ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలని అన్నారు వెన్నె ఈశ్వరప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ జాబితాలో తామున్నామని, ఉన్నామని, ఈ పార్లమెంట్‌లోనే తమను ఎంబీసీ జాబితాలో చేర్చే విధంగా తీసుకోవాలన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లతో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏర్పాటు చేసే కార్పొరేషన్ ద్వారా ఈ వర్గాల కోసం 85శాతం మార్జిన్‌మనీతో రుణాలు మంజూరు చేయాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక భవనాలను నిర్మించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో సుమారు 25లక్షల మంది జనాభా ఉన్న తామ సంక్షేమం విషయంలో విస్మరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తాము బీసీ జాబితాలో ఉన్నామని, కేంద్ర ప్రభుత్వం కూడా వీరశైవ లింగాయత్, లింగ బలిజలను ఓబీసీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.



సంఘీభావం తెలుపుతున్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, చిత్రంలో తెలంగాణ వీరశైవ లింగాయత్ లింగ, బలిజ సంఘం అధ్యక్షుడు వెన్నె ఈశ్వరప్ప

రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో తమ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఐదెకరాల స్థలాన్ని కేటాయించి సంక్షేమ భవనాన్ని నిర్మించి రుణాలు మంజూరు చేయాలన్నారు. గౌరవ అధ్యక్షుడు పట్లోళ్ల సంఘమేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి శివకుమార్, కోశాధికారి జి.దినేష్ పాటిల్, సంఘం జిహెచ్‌ఎంసి విభాగం అధ్య క్షుడు పి.శివశరణ్, యువజన అధ్యక్షుడు కె.రాజప్ప, మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు లక్ష్మీ సోమశేఖర్, అధ్యక్షురాలు శెట్టి మంజుల, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పి.భరత్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జలవనరుల దోపిడీపై ఢిల్లీలో నేడు టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం దీక్ష

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** విభజన హామీలు, కృష్ణానదీ జలాల సమస్యలపై ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రో.కోదండరాం మౌనదీక్ష చేపడుతున్నారు. సోమవారం ఢిల్లీలో జంతర్ మంతర్‌వద్ద దీక్ష చేపడుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న జలవనరుల దోపిడిపై ఈ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈనెల 31న కాన్సిట్యూషన్ క్లబ్‌లో కెసిఆర్ పాలనపై సెమినార్ ఉంటుందన్నారు. యోగేంద్ర యాదవ్ వంటి వక్తలు కెసిఆర్ పాలనపై మిగిల్చిన నష్టంపై తమ అభిప్రాయాలను వెల్లడిస్తారన్నారు. పబ్లిక్ రంగ సంస్థలు, రాష్ట్ర స్థాయి సంస్థల విభజన ఇంకా జరగలేదని, విభజన చట్టంలోని 10వ షెడ్యూల్‌లో కీలక అంశాలు ఉన్నాయన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా వాటిపై దృష్టి పెట్టలేదన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు, పారిశ్రామిక రాయితీలను రాష్ట్ర ప్రభుత్వం అడగకపోవడంతో కేంద్రం పట్టించుకోలేదన్నారు. రెండు రాష్ట్రాల అభివృద్ధి కోసం ఉద్దేశించిన ఏ అంశం కూడా అమలు కాలేదని కోదండరాం అన్నారు. కృష్ణానదీ జలాల్లో 170 టిఎంసిల నీరు మాత్రమే తెలంగాణకు దక్కిందన్నారు. ప్రస్తుతం ఉన్న నీటి వాటాతో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం అసాధ్యం అన్నారు.

## సర్కారు ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

### పార్టీని బలోపేతం చేయాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఎడ్ల





సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకుడు చాడ వెంకటరెడ్డి

గురువారెడ్డి భవన్‌లో ఆదివారం నిర్వహించిన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ దేశ సంపదను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.అర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ మేధావులపైన కుట్ర కేసులు పెడుతుందన్నారు. బిజెపి హయాంలో ప్రాథమిక హక్కులు కూడా దక్కకుండా పోతున్నాయన్నారు. దేశ సంపదను కొంత మంది గుప్పెట్లో ప్రధాని మోడీ దాచిపెడుతుండడంతో కార్పోరేట్ రంగం నిర్వీర్యమై 20 కోట్ల మంది వలస కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దేశంలో కోట్లా మంది ప్రజలు ఉపాధి కరువై ,విద్య వైద్యం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో సీఎం కెసిఅర్ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. పేదల ఇండ్ల స్థలాల కోసం సీపీఐ పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాన్నారు. పాలక ప్రభుత్వాలపై ఎప్పటికప్పుడు పోరాటలు చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే సీపీఐ ధ్యేయ మన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్య వర్గ సభ్యులు వెల్పుల బాలమల్లు, యెడల వనేష్, కనుకంట్ల శంకర్, కిష్టపురం లక్ష్మణ్, అందె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 2

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 29:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజు లో 2 పాజిటివ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 8,41,494పాజిటీవ్ కేసులు నమోద య్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 2504 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,92,747మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,363మంది కోలుకోగా (99.51 శాతం) ఆదివారం ఇద్దరు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 20కు చేరింది. ఆది వారం జిహెచ్ఎంసి పరిధిలో ఒక్క పాజిటీవ్ కేసు నమోదు అయ్యింది.

## వ్యవసాయం అనుబంధ రంగాలకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి

### పీపుల్స్ మానిటరింగ్ కమిటీ జాతీయ అధ్యక్షుడు సత్యబాబుబోస్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 29, ప్రభాతార్త:** వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని అఃలభారత కిసాన్‌సభ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ జాతీయ కన్వీనర్ బిడిఎ సత్యబాబుబోస్ డిమాండ్ చేశారు. ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లో తెలంగాణ అగ్రి నెట్వర్క్, సిబిజిఎ సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో హాజరై ప్రసంగించారు. తెలంగాణ అగ్రి నెట్‌వర్క్, సీబీజీఏ రాష్ట్ర సమన్వయకర్త సురుపంగ శివలింగం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 10శాతంకుపైగా కేటాయించాలని, కనీస మద్దతు ధర అమలుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పూర్తి సబ్సిడీతో విత్తనాలు అందించాలని, తదనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్, కెవిపిఎస్ రాష్ట్రకార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో సీబీజీఏ ప్రతినిధి సోమశేఖర్, పిఎంసి నేతలు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# వీళ్లు.. ఫోన్ మానేదెలా ?



ఎక్కువ సేపు ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికారాలు వాడటం అన్నది పిల్లలు అమ్మానాన్నల నుంచే నేర్చుకుంటారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల శారీరక, మానసిక అనారోగ్యాలు వస్తాయంటున్నారు. దాన్నుంచి వారిని ఎలా తప్పించాలో సూచిస్తున్నారు.

అనారోగ్య సమస్యలు... మొబైల్స్, కంప్యూటర్లు, టివిలతో ఇంటిల్లపాదీ ఎక్కువ సమయాన్ని గడుపుతున్నారు. తెరని నిరంతరాయంగా, ఏకాగ్రతతో చూడ్డం వల్ల తలనొప్పి, కళ్లు అలసిపోవడం, పొడారి పోవడం, ఎర్రబడి నీరు కారడం వంటివి మొదలవుతాయి. అవే నేత్ర సమస్యలుగా పరిణమిస్తున్నాయి. వీటి వెలుతురు వల్ల నిద్రలేమికి గురవుతున్నారు. వాటి ధ్యాసలో పడి వేళకు తినకపోవడం, లేదా పిజ్జా, బర్గర్ వంటి చిరుతిళ్లకు అలవడటంతో జీవక్రియలు అదుపు తప్పుతున్నాయి. తద్వారా వయోభేదం లేకుండా అధిక బరువు, మధుమేహం వంటి అనారోగ్యాలు వస్తున్నాయి. పెద్ద వారిని అనుసరిస్తూ పిల్లలు కూడా వీటి బారిన పడుతున్నారు.

జాగ్రత్తలు .. ఎక్కువ సేపు ఫోన్లు, కంప్యూటర్లు వాడే అమ్మానాన్నను చూసి పిల్లలూ అదే నేర్చుకుంటారు. పిల్లలు ఉన్నత లక్ష్యాలను సాధించాలని మీకుంటే మీరూ వారికి స్ఫూర్తినిచ్చేలా ప్రర్తించాలి. పెద్దవాళ్లు వీలైనంత తక్కువ సమయాన్ని ఫోన్లు/గాడ్జెట్లకు కేటాయిస్తే చిన్నారులు కూడా అలాగే నడుచుకుంటారు. మారిన వృత్తి ఉద్యోగాల పరిస్థితుల వల్ల పరికరాల వినియోగం పెరిగింది. కానీ అది కాలక్షేపం కాదని పిల్లలకు అర్థం అయ్యేలా చెప్పాలి. మిగిలిన పనులకు నియమిత సమయమంటూ నిర్దేశించుకుంటే పిల్లలనూ అదే మార్గంలో నడిపించొచ్చు. మీతోపాటు నడకకో వ్యాయామాలకో తీసుకెళ్లడం, కథలు చెప్పడం, మంచి మంచి పుస్తకాలను చదివి వినిపిస్తూ, ఆడించడం చేయాలి. పిల్లలతో సమయం గడపాలి. అలా వారి దృష్టి మళ్లించగలిగితే అలవాట్లూ మారతాయి. ❑

# మురికివాడల మహిళలకు ఆరోగ్య పాఠాలు..



చిన్న వయసులోనే పెళ్లి.. ఆ వెంటనే పిల్లలు..అయినా జీవితం హాయిగానే సాగుతున్నా.. ఏళ్లు గడిచేకొద్దీ ఏదో కోల్పోతున్నాననే భావన ఆమెను తొలిచేసేది. అందుకే మూడు పదుల వయసులో మళ్లీ చదువు మొదలు పెట్టారామె.ప్రయోగానీ ఔపోసన పట్టారు అయినా సంతృప్తి కలుగలేదు. తన విద్య నలుగురికీ ఉపయోగపడాలనుకున్నారు. మురికివాడల మహిళలకు ఆరోగ్య పాఠాలు చెబుతూ, పోషక ఆహారాన్ని అందిస్తున్నారు. ఆమే హనుమకొండకు చెందిన **కంచేటి శోభారాణి.**

ఆస్తులు పోతే తిరిగి సంపాదించుకోవచ్చు. ఆరోగ్యం పోతే తిరిగి రాదు. డబ్బున్న వాళ్లైతే చికిత్సలు చేయించుకుంటారు. మరి పేదలు? దీనికి పరిష్కారం.. వారిలో ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించడం. ఈ ఆలోచనలే నన్ను యోగా గురువుగా మార్చాయి. సేవా మార్గం పట్టించాయి. మాది వరంగల్ జిల్లా సంగెం మండలం గాంధీనగర్. 17 ఏళ్లకే పెళ్లిచేశారు. పదేళ్లు ఊళ్లోనే వ్యవసాయం చేశాం. ఇద్దరమ్మాయిలు. వాళ్ల చదువుల కోసం హనుమకొండకు వచ్చేశాం. మా వారు వెంకటేశ్వరరావు, వ్యాపారి, పిల్లలు కాస్త పెద్ద చదువులకు వచ్చే వరకూ తీరిక లేకుండా గడిచిపోయింది. తర్వాత జీవితం అంటే ఇంతేనా? పెళ్లి, పిల్లలు, ఇల్లు, నా పాత్ర ఇంత వరకే పరిమితమా? అని అనిపించేది. ఇంకా ఏదో చేయాలని ఆరాటపడేదాన్ని. అందుకే 30 ఏళ్ల వయసులో ఓపెన్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ, తర్వాత ఎమ్మే చేశా. అప్పుడు నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. తర్వాత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా నేర్చుకున్నా.

**మార్పు కోసం..** ఎప్పుడూ మన గురించి మనం ఆలోచించుకోవడమే కాదు.. చుట్టూ ఉన్న వారినీ పట్టించుకోవాలనే తత్వం నాది. అందుకే 'ఏకం', 'లోక' వంటి స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేయడం మొదలుపెట్టా. అందులో భాగంగా ఓ మురికివాడకు వెళ్తే అక్కడి మహిళలు శారీరంగా, మానసికంగా ఎంత బలహీనంగా ఉన్నారో అర్థమయ్యింది. ఇలాంటి వారికోసం ప్రత్యేకంగా ఏదైనా చేయాలనుకున్నా. 'ప్రేరణ' సంస్థతో కలిసి వారికి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ప్రారంభించా. నేరుగా ఉపన్యాసం ఇచ్చినట్లు చెబితే వినరు. అందుకే కొన్ని మీడియోలు, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్స్ తయారు చేశాం. వాటి సాయంతో ఎడ్యూ అండ్ ఎంటర్‌టైన్ పేరుతో శారీరక, మానసిక ఆరోగ్యంపై తరగతులు నిర్వహిస్తున్నాం. వారికి యోగా, ధ్యానం కూడా నేర్పిస్తున్నా. ఇలా ఓరుగల్లు నగరంలోని అంబేద్కర్‌నగర్, సూర్జిత్‌నగర్, శాయంపేట.. ఇలా ఇప్పటికి 50 మురికి వాడల్లోని వేల మంది మహిళలకు యోగా నేర్పించడంతో పాటు తినడానికి కొన్నాళ్లు పౌష్టికాహారాన్ని అందిస్తున్నా. ఇలా ప్రతి మురికివాడలోనూ ప్రతి నెలా మూడేసి రోజులు చేస్తున్నాం. వీళ్లకి కుటుంబ పోషణే పెద్ద సమస్య. మరి యోగా, ధ్యానం చేస్తారా అంటే.. ఒకేసారి అలవాటు కాదు. ముందు ఆరోగ్యం, ఆహారంపై అవగాహన కలుగుతుంది. మెల్లగా చేయడం ప్రారంభిస్తారు. ఇప్పుడిప్పుడే మార్పు కనిపిస్తోంది. శుభ్రంగా ఉంటున్నారు. పోషక విలువల పట్ల కాస్తో కూస్తో అవగాహన కలగడంతో ఉన్నంతలో మంచి ఆహారం తింటున్నారు. పిల్లలనూ క్రమం తప్పకుండా బడికి పంపిస్తున్నారు. నా కార్యక్రమాల గురించి వెళ్లలేను కాబట్టి ఓ ఏడాది పబ్లిక్‌గార్డెన్స్‌లో మహిళలకు ఉచితంగా యోగా, ధ్యానం నేర్పాను. కాలేజీ విద్యార్థులకూ, జువైనల్ హోంలోని బాలలకూ కౌన్సెలింగ్ కూడా నిర్వహిస్తున్నా. మా పెద్దమ్మాయి రవళి అమెరికాలో ఎం.ఎస్ చదివి అక్కడే ఉద్యోగం చేస్తోంది. చిన్నమ్మాయి రష్మిత ఉస్మానియాలో హౌస్‌సర్జన్. నేను సంతోషంగా ఉంటే చాలదు.. నలుగురూ బాగుండాలన్న తపనతో చేస్తోన్న ఈ పనులకు మించిన సంతృప్తి ఏముంటుంది. అందుకే నా సేవల్ని మరింత విస్తరించాలని అనుకుంటున్నా. ❑

# బ్యూటీ ప్రయోగాలతో..



**ఏ రంగు చర్మం ఉన్న వారైనా కొన్ని చిట్కాలు పాటిస్తే అందం రెట్టింపవుతుంది. వంటింట్లో చేసే చిన్న చిన్న బ్యూటీ ప్రయోగాలే చర్మాన్ని నిగనిగలాడేలా చేస్తాయి. పైగా రసాయనాల బాధ కూడా ఉండదు. ఎలాగో చూద్దాం..**

- మేడిపండు, కొబ్బరినూనె మిశ్రమాన్ని పెదవులపై రాసుకుంటే బాగా మెరుస్తాయి. అంతేకాదు ఏ కాలమైనా పెదవులు పగలవు.
- పొడి చర్మం ఉన్నవాళ్లు ఉదయం లేచిన వెంటనే కొబ్బరినీళ్లు తాగితే పుచ్చకాయ, కమలాఫలం, ఆవకాడో వంటి పండ్లు తింటే చర్మానికి కావలసినంత నీరు అందుతుంది.
- బొప్పాయి మాస్క్ చర్మం మీది మృతకణాలను పోగొట్టి చర్మాన్ని రింత మెరిపిస్తుంది. పావు కప్పు బొప్పాయి గుజ్జు లేదా బొప్పాయి ముక్కలకు టేబుల్ స్పూన్ తాజా పైనాపిల్ గుజ్జు కలిపి మెత్తగా చేసి ముఖానికి రాసుకోవాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీళ్లతో ముఖం కడుక్కోవాలి. ఇలా చేస్తే చర్మం మృదువుగా తయారవుతుంది.
- చక్కెర వినియోగాన్ని తగ్గిస్తే చర్మం పట్టులా మృదువుగా ఉంటుంది
- చక్కెర వినియోగాన్ని తగ్గిస్తే చర్మం మృదువుగా తయారవుతుంది. డైట్ నుంచి పది రోజులపాటు చక్కెరను దూరం పెడితే చర్మ సౌందర్యం రెట్టింపవుతుంది.
- చర్మానికి బాదం నూనె రాస్తే ఎంతో పరిశుభ్రంగా ఉంటుంది.
- సూక్ష్మ పోషకపదార్థాలు, తృణధాన్యాలను నిత్యం తీసుకుంటే చర్మం సహజసిద్ధమైన మెరుపులు చిందిస్తుంది.
- గ్రీన్ టిని టోనర్‌గా వాడడం వల్ల కాంతి విహీనంగా ఉన్న చర్మం మెరుపులీనుతుంది.
- పాలిపోయినట్టుగా ఉన్న చర్మంపై ఛమోమిలి టీ ఐస్ క్యూబ్స్‌తో రాస్తే తాజాగా మారుతుంది. ❐

# ఈ దువ్వెనతో పేలు మాయం



బడికి వెళ్లే పిల్లలను ఆదివారం. సెలవు రోజుల్లో ముందు కూర్చోబెట్టుకుని పేలు చూడటం, పేల దువ్వెనతో దూయటం చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ కనిపించే దృశ్యమే. సాధారణంగా కొంతమంది చిన్నారులు, మహిళలు తల్లో పేలతో ఇబ్బందులు పడుతుంటారు. ఇవి ఒక పట్టాన వదలవు. పేల దువ్వెనతో దువ్వినప్పుడు కాస్త తగ్గుతాయి కానీ, వాటి గుడ్ల మళ్లీ కొన్ని రోజులకే పేలుగా మారతాయి. వీటిని పూర్తిగా నిర్మూలించడానికి మార్కెటర్‌లో షాంపూలు లభ్యమవుతున్నా వాటి వల్ల దుష్ప్రభావాలూ ఉంటాయి. వీటన్నింటినీ పూర్తి తొలగిస్తుందీ పరికరం. వి-కోంబ్ పిలుస్తారు. సాంకేతికంగా అభివృద్ధి చేసిన ఈ కొత్తరకం పేన్ల దువ్వెన పేలు, వాటి గుడ్లు.. అన్నింటిని తీసేస్తుంది. దీన్ని పిల్లలు, మహిళలు.. అందరూ సులవుగా వాడుకోవచ్చు. రీయూజబుల్ కూడా. దువ్వెనలా ఉండే దీనిని స్టెయిన్‌లెస్ స్టీల్ పళ్లుంటాయి. వీటి సాయంతో పేలు, వాటి గుడ్లను పూర్తి తీసేయొచ్చు. చూడటానికి ట్రిమ్మర్‌లా ఉంటుంది. ఈ దువ్వెన దూసిన పేలన్నీ ఫిల్టర్‌లోకి వెళ్లిపోతాయి. ఆ తర్వాత వీటిని తీసేసి కిట్‌ను శుభ్రం చేసి పెట్టుకుంటే సరి. కాస్త ధర ఎక్కువనిపించి నా పేల ఇబ్బందితో పోల్చుకుంటే అధికంగా అనిపించదు. మీరూ ఈ ఇబ్బందితో బాధపడు తుంటే ఓ సారి చూసేయండి మరి.. ❑

# అందంగా..సౌఖ్యంగా..

నాలుగు జీన్సులుండే చాలు



**బిందాస్‌గా బతికేయొచ్చు.. అవి గనుక స్కిన్నీ జీన్స్ అయితే ఇక చెప్పాల్సిందేముంది. ఓహో గ్లామర్ క్వీన్స్ మే. అంటున్నారు ఈ తరం అమ్మాయిలు.**

ఇంతకీ స్కిన్నీ జీన్స్ ప్రత్యేకత ఏంటంటే వదులుగా ఉండవు. ముడతలు పడవు. కాళ్లకు అతికినట్టుగా ఉండి సొగసును పెంచుతాయి. స్కిన్నీ జీన్స్‌కు చాలానే పేర్లున్నాయండోయ్! స్లిమ్ ఫిట్ ప్యాంట్లు, డ్రెయిన్‌పైప్స్, స్టవ్‌పైప్స్, సిగరెట్ ప్యాంట్స్, పెన్సిల్ ప్యాంట్స్, టైట్ ప్యాంట్స్, టైట్ ప్యాంట్స్, స్కిన్నీస్.. ఇలా ఎవరికి నచ్చినట్టు వాళ్లు పిల్చుకుంటు న్నారు. వీటికి కింద వైపు వెడల్పు తక్కువ. అందు వల్ల వేసుకునేటప్పుడు ఇబ్బంది లేకుండా పాదాల దగ్గర జిప్పర్స్ పెడుతున్నారు. స్ట్రెచ్ డెనిమ్ క్లాత్ కనుక సాగే గుణంతో ధరించినప్పుడు సౌకర్యంగా ఉంటుంది. స్కిన్నీస్ మీద స్టైలిష్ వెస్ట్రన్ టాప్స్, ట్రెడిషనల్ కుర్తీలు ఏది వేసినా అదుర్స్. అందుకే పిల్లలూ పెద్దలూ కూడా వీటి పట్ల మక్కువ చూపిస్తున్నారు. ఆఫీస్‌వేర్ గానూ, పార్టీవేర్ గానూ కూడా మన్ననలు అందుకుంటు న్నాయి. సింపుల్‌గా ఉంటూ నే సూపర్ అనిపిచడం, అందుబాటు ధరలో దొరుకుతూ ఆకర్షణీయం గా కనిపించడం వీటి ప్రత్యేకత. ఒక మాటలో చెప్పాలంటే కంఫర్ట్‌కి ఇంకో పేరు స్కిన్నీ జీన్స్ ❑

# బరువు తగ్గేందుకు చిట్కాలు



ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఉదయం వెళ్తే సాయంత్రం వరకు ఆఫీసులో కుస్తీ పడుతూ పని భారంతో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఈ తీరిక లేని జీవితంలో సమయానికి తినక పోవడం, జింక్ ఫుడ్ తినడం లాంటివి చేస్తున్నారు. ఫలితంగా నేటి యువతలో చాలా మంది స్థూలకాయులుగా మారుతున్నారు. మళ్లీ ఆ చెడు కొవ్వును కరిగించేందుకుజిమ్‌లో ఆప సోపాలు పడుతున్నారు. అవును ఇది నిజమే.. తగ్గేందుకు కొన్ని చిట్కాలు..

**రోజూ వ్యాయామం చేయాలి :** వ్యాయామానికి ఒక్కరోజు కూడా విరామం ఇవ్వ కూడదు. ఎందుకంటే చెమట చిందిస్తేనే మీరనుకున్నది సాధించగలరు. క్రమశిక్షణగా జిమ్‌కు వెళ్తూ కసరత్తులు చేయడం ద్వారా క్రమంగా బరువు తగ్గుతారు. మీ మనసులో ఫిట్‌నెస్ అనేది ముందు వరుసలో ఉండాలి.

**వారానికి సరిపడా డైట్ ఛార్ట్ పెట్టుకోండి :** సరైన సమయంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలి. పోషకాలుండే ఆహారమేంటో పక్కాగా వారానికిసరిపడా ఛార్ట్‌ను తయారు చేసుకోవాలి. అందుకు సరిపడా ముడి సురుకులను వారానికి సరిపడా తెచ్చుకుంటే మంచిది.

**కోరికలను నియంత్రించు కోండి :** ఆకలిని పూర్తిగా నియంత్రించుకో మనిచెప్పం.మీ కిష్టమైన జంక్ ఫుడ్, కొలెస్ట్రాల్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను తినే సమయంలో కొంచెం కోరికలు కంట్రోల్ చేసుకోండి. అన్నిసార్లూ అవే తినే బదులు కొన్నిసార్లు తింటే చాలు అని అనుకొని మిమ్మల్ని మీరు స్థిమిత పరచుకోండి.

**మీకు మీరు బహుమతి ఇచ్చుకోండి :** మీరు ఏదైనా కోరుకుంటే దాన్ని మీకు మీరు బహుమతిగా ఇచ్చుకోండి. మీకు నచ్చిన దుస్తులు లేదా ఎక్స్ బాక్స్ మిషన్నుకొనుక్కోండి. అయితే ఈ విధంగా ఎప్పుడు చేయాలంటే మీ శరీరంలో బరువు తగ్గినట్లు మీకు అనిపిం చినపుడు మాత్రమే చేయండి. అప్పుడే మీకు ప్రేరణ కలుగుతుంది.

**రాత్రి త్వరగా తినండి:** ఎంతో మంది నిపుణులు మొదటగా చెప్పేది రాత్రుళ్లు త్వరగా తినమని. అంతేకాకుండా త్వరగా నిద్రించాలని కూడా చెబుతారు. అవును డిన్నర్‌ను త్వరగా పూర్తిచేస్తే జీర్ణం త్వరగా అవుతుంది. అంతేకాకుండా రాత్రుళ్లు మంచి నిద్ర కూడా పడుతుంది.

**ఉదయాన్నే ఇలా చేయండి :** దయాన్నే చేయాల్సిన మొదటి పని వేడి నీటిలో నిమ్మరసం కలిపి ఆ ద్రావణాన్ని తాగడం అలవర్చుకోండి ఇది జీవక్రియ ను వేగవంతం చేస్తుంది. ఉదయాన్నే కాఫీకి దూరంగా ఉంటే మంచిది. ❑

# అయ్యప్ప జననం

చైత్రమాసము, ఉత్తరా నక్షత్రం, చతుర్దశి-సోమవారంనాడు జన్మించారు. జ్యోతి రూపంగా అంర్ధానమయిన రోజు-మకరసంక్రాంతి క్షీరసాగరమదనం అనంతరం దేవతలకు, రాక్షసుకలు అమృతం పంచేందుకు విష్ణువు మోహినిగా అవతారం ధరించి కార్యం నిర్వహిస్తాడు. తరువాత అదేరూపంలో విహరిస్తున్న మోహిని చూసి శివుడు ఆమె పట్ల ఆకర్షింపబడతాడు. వారి కలయికతో శివకేషవుల తేజస్సుతో ధనుర్మాసము, 30వ రోజు శనివారం , పంచమి తిథి, ఉత్తారా నక్షత్రం వృశ్చికా లగ్నమందు అయ్యప్ప జన్మించాడు. ఇతడు శైవులకు, వైష్ణవులకు ఆరాధ్య దైవం. తండ్రియూజ జగత్పత్తి అజ్ఞ ప్రకారము పంపా సరోవర తీరప్రాంతంలో మెడలో మణిమాలతో శిశురూపంలో అవతరించాడు. ధర్మశాస్త్ర, అయ్యప్పస్వామి ధర్మప్రవర్తన, దర్మనిష్ఠ లోకానికి ఆశ్చర్యాన్ని కలిగించింది. తన భక్తులు ఏయే ధర్మాలని పాటించాలో, ఏ నియమనిష్ఠలతో వుండాలో కిన్ని మార్గదర్శక సూత్రాలను ప్రతిపాదించారు. అప్పటి నుండి ఆయన 'ధర్మశాస్త్ర'గా ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. అందకే ఆయనకి 'ధర్మశాస్త్ర' అనే పేరు కూడా ఉంది. అదే సమయంలో దైవ ప్రేరణవలన వేట నిమిత్తం అటుగా వస్తాడు. పందళ దేశాదేశుడు. గొప్ప శివభక్తుడు అయిన రాజశేఖరరుడు. సంతానం లేక అల్లాడిపోతున్న తనను కరుణించి ఈశ్వరుడే ఆ శిశువును ప్రసాదించాడని తలంచిన రాజశేఖరుడు ఆనందంతో ఆ బిడ్డను అంతఃపురమునకు తీసుకువెళ్తాడు. ఆ శిశువును చూసి అతని రాణి కూడా ఎంతగానో ఆనందిస్తుంది. అయ్యప్ప అంతఃపురంలో అడుగుపెట్టిన వేళా విశేషము వలన ఏడాది తిరిగే సరికి రాజశేఖరుని భార్య మగబిడ్డను ప్రసవిస్తుంది. మణికంఠుని సాత్విక గుణాలవల్ల కొందరు 'అయ్యా అని మరికొందరు' అప్పా అని మరికొందరు రెండు పేర్లూ కలిపి 'అయ్యప్ప' అని పిలిచేవారు. తగిన వయసురాగానే మహారాజు కొడుకుల్దిర్నీ గురుకులానికి పంపిస్తాడు. రాజ గురువు అయ్యప్పను అవతారపురుషునిగా గుర్తిస్తాడు. అయినా అయ్యప్ప కోరిక మేరకు కాదనలేక అరణ్య ప్రయాణానికి కావలసిన సామాగ్రిని సిద్ధం చేయిస్తాడు. గురుకులంలో విద్యసభ్యసించి వెనుకకు వచ్చిన అయ్యప్పకు రాజ్యపట్టాభిషేకం జరపాలని అను కుంటాడు తండ్రి, తల్లికి అది ఇష్టం లేక తలనొప్పి అని నాటకమాడి వైద్యులతో వ్యాధి తగ్గుటకు పులిపాలు కావాలని చెప్పి స్తుంది. నేవెళ్ళీ తీసుకు వస్తానని చెప్పి బయలుదేరు తాడు అయ్యప్ప. ❑

ఆధ్యాత్మికం

# పోషకాల రాజ్మాతో వెరైటీలు

## రాజ్మా సూప్



**కావలసిన పదార్థాలు:** రాజ్మా గింజలు -ఒక కప్పు, సన్నగా తరిగిన ఉల్లిముకల్లు -పావుకప్పు,పచ్చిమిర్చి తరుగు-ఒక టేబుల్ స్పూన్,వెల్లుల్లి పేస్ట్-ఒక టీ స్పూన్, టమాటా పేస్ట్- పావు కప్పు,నూనె- రెండు టీ స్పూన్లు,ఉప్పు- తగినంత

**తయారుచేసే విధానం:** రాజ్మా గింజలను 6 గంటల పాటు నానబెట్టండి. తర్వాత తగినన్ని నీళ్లు జతచేసి ప్రెషర్ కుక్కర్లో మూడు విజిల్స్ వచ్చే వరకు ఉడికించండి. ఉడికిన రాజా ్మను మిక్సీలో వేసి కచ్చాపచ్చాగా గ్రైండ్ చేయండి. ఒక గిన్నెలో నూనె వేడిచేసి ఉల్లిముక్కలు, పచ్చిమిచ్చి తరుగు, వెల్లుల్లి పేస్ట్ వేసి వేగించండి. రెండు నిమిషాల తర్వాత టమాటా పేస్ట్ కలపండి. టమాటా పచ్చివాసన పోయాక రాజ్మాపేస్ట్, ఉప్పు కలిపి మరో ఐదు నిమిషాలు ఉడికించండి. సూప్ వడ్డించినప్పుడు పైన కొద్దిగా తరిగిన చీజ్ లేదా క్రీమ్ వేసి సర్వ్ చేయవచ్చు.

## రాజ్మా టిక్కీ

**కావలసిన పదార్థాలు:** ఉడికించిన రాజ్మా-ఒక కప్పు, ఉడికించిన బంగాళాదుంప-చిన్నది,కార్న్ ఫ్లోర్- రెండు టీ స్పూన్లు, పచ్చిమిర్చి తరుగు- ఒక టేబుల్ స్పూన్, చాట్ మసాలా- 1/2టీ స్పూన్లు, అల్లం వెల్లుల్లి పేస్ట్- ఒక టీ స్పూన్, ఉప్పు- రుచికి సరిపడా, నూనె- తగినంత.



**తయారుచేసే విధానం:** ఉడికించిన రాజ్మా, బంగాళదుంప మెదిపి ముద్దగా చేసి రెండూ కలపండి. ఈ మిశ్రమానికి పచ్చిమిర్చి, అల్లం వెల్లుల్లి పేస్ట్, ఉప్పు, చాట్ మసాలా, కార్న్‌ఫ్లోర్ కలిపి చిన్నచిన్న టిక్కీలుగా చేయండి. పెనంలో కొద్దిగా నూనె వేసి టిక్కీలు ఒకదాని పక్కనొకటి ఉంచి రెండు వైపులా కాల్చండి. వీటిని వేడివేడిగా ఉన్నప్పుడే టమాటా సాస్‌తో గానీ స్వీట్ చట్నీతో గానీ తీసుకుంటే బాగుంటుంది. టిక్కీలు పెనంపై కాకుండా డీప్‌ఫ్రై కూడా చేసుకోవచ్చు. లేదా, ఒవెన్లో కూడా బేక్ చేసుకోవచ్చు. ❑

# పులిగోరు లాకెట్ నగలు

**పులిగోరు** మెడలో వేసుకోవడం అనేది కొత్త విషయమేం కాదు. బంగారంలో పులిగోరును పొదిగి లాకెట్ రూపంలో మెళ్లో వేసుకోవడం తరాల నుంచీ చూస్తున్నదీ. మొద ట్లో జమీందార్ల లాంటివాళ్లు వీటిని ధరించినా తర్వాత తర్వాత అబ్బాయిలందరి గొలుసు



లకూ సొంపుగా వేలాడాయి. అయితే, వజ్రరత్న వైఢూర్యాల జిలుగులన్నీ ఉన్నాయి కానీ మెడకు హుందా తనాన్ని తెచ్చిపెట్టే పులి గోరు మాత్రం మన నగల్లోకి ఎందుకు చేరకూడదు, ఆ అందాన్ని కూడా మా సౌందర్యానికి ఎందుకు జోడించకూడదు. అన్న అతివల ఆలోచనే అంకురంలా సరికొత్త నగల ట్రెండ్‌కి తెరతీశారు నగల డిజైనర్లు. అందుకే, ఇప్పుడు 'పులిగోరు మోడల్ నగలున్నాయా' అని జ్యువెలరీ షాపుల్లో ఆడవాళ్లు ఆరా తీసేంత అందంగా సరికొత్త రకాలు వస్తున్నాయి. అప్పట్లో పులిగోలి వేసుకుంటే హుందాతనానికీ, అంతస్తుకీ గుర్తుగా భావించేవారు.



ఇప్పుడు మాత్రం అలాంటి నగలు వేసుకున్న అమ్మాయి లు కనిపిస్తే ట్రెండ్ ఫాలోవర్ అని గుర్తుపట్టాలి. ఎప్పటికప్పుడు మారిపోయే ఫ్యాషన్లు ఆడవాళ్లను ఆకట్టుకున్నంతగా ఎవరినీ ఆకట్టుకో లేవు. అంతేకాదు వాటిని అమ్మాయిలు ఫాలో అయినంతగా ఇంకెవరూ ఫాలో అవలేరు కూడా. అప్పట్లో పులిగోరు లాకెట్ అనగానే రెండు గోళ్లు అటూఇటూ తిరిగి ఉండి మధ్యలో బంగారంతో కనిపించేది. అవేగోళ్లు, అడవాళ్ల నగల్లోకి చేరి పోయేసరికి వాటి చుట్టూ కూడా తీగలూ పూలు పచ్చలూ, కెంపులూ, వజ్రాలూ, సీజెడ్‌లూ ఇలా రంగు రంగుల సౌత్‌సీ ముత్యాలూ జోడవుతున్నాయి. మొత్తానికి పులిగోరు అచ్చంగా అమ్మాయి ల ఆభరణమే అనేంత అర చేయంత ఉండే వాటిదాకా రకరకాల లాకెట్లు వీటితో చెయిన్ల లోనూ ఈ తరహావి



వాడుతున్నారు. ఇక అచ్చంగా తయారవుతు న్నాయి. హారాల్లోనూ, లాంగ్ చెయిన్లలోనూ ఈ తరహావి వాడుతున్నారు.ఇక అచ్చంగా తయారవు తున్నాయి. హారాల్లోనూ ఇవి దర్శనమిస్తున్నాయి. మొత్తాని కి అతివ అలంకారం లోకి పులిగోరు రూపంలో కొంగొత్త సొగసులు అమరాయి. ఇక నుంచీ ఒక కెంపుల నెక్లెస్సూ, ఒక పచ్చల దండా, ఒక పులిగోరు హారం..అం టూ మగువలు తమ ఆభరణాల చిట్టాలో దీన్ని చేర్చేసుకో బోతున్నారన్నమాట. ❑

# భారత్ స్పిన్నర్ల ధాటికి కివీస్‌కు వణుకు



### 99 పరుగులకే ఆలౌట్ అయిన న్యూజిలాండ్‌జట్టు

### ఆరు వికెట్ల తేడాతో భారత్ విక్టరీ

### ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సూర్యకుమార్‌యాదవ్

**లక్నో:** న్యూజిలాండ్‌తోజరిగిన కీలక రెండో టి20 మ్యాచ్‌లో ఆదివారం భారత బౌలర్లు ఈసారి సత్తాచూపించారు. న్యూజిలాండ్ బ్యాటర్లు మొత్తంచేతులెత్తేసారు. భారత్ స్పిన్ ఉచ్చులో చిక్కుకుని విలవిలలాడారు. దాంతోముందుగా బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 99 పరుగులు మాత్రమేచేసి చెత్తరికార్డు తమపేరిట రాసుకుంది. టి20 ఫార్మాట్‌లో న్యూజిలాండ్‌కు ఇది అతితక్కువ స్కోరు. న్యూజిలాండ్ బ్యాటర్లలో కెప్టెన్ మిచేల్‌శాంటన్రర్ 19 నాటౌట్‌గా నిలిచాడు. ఒక్కడే టాప్‌స్కోరరుగా నిలిచాడు. భారత బౌలర్లలో అర్షదీప్‌సింగ్ రెండు వికెట్లు తీయగా హార్థిక్ పాండ్యా, వాషింగ్టన్‌సుందర్, యుజ్వేంద్రచాహల్, దీపక్‌హుడా, కుల్దీప్‌యాదవ్ తలోవికెట్‌తీసారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది.పిచ్‌స్పిన్‌కు అనుకూలంగా ఉండటంతో రెండో ఓవర్‌లోనే స్పిన్నర్‌ను రంగంలోకి దింపిన హార్థిక్ పాండ్యా ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో డేంజరస్‌ఫిన్ అలెన్‌ను యుజ్వేంద్రచాహల్ క్లీన్‌బౌల్డ్‌చేయగా మరుసటిఓవర్‌లో సుందర్‌సూపర్‌ఫామ్‌లో ఉన్న డెవాన్‌కాన్వే 11 పరుగులకే క్యాచౌట్‌గా క్రీజును వీడేలాచేసాడు. దాంతో పవర్‌ప్లేలో న్యూజిలాండ్ 2 వికెట్లనష్టానికి 33 పరుగులేచేసింది. పవర్‌ప్లే తర్వాత దీప్‌హుడా స్టన్నింగ్ డెలివరీతో గ్లేన్‌ఫిలిప్స్ ఐదు పరుగులకే క్లీన్‌బౌల్డ్‌చేసాడు. బౌండరీతో జోరుచూపించిన డారిల్ మిచెల్‌ను కుల్దీప్‌యాదవ్ సూపర్‌స్పిన్‌తో విడదీసాడు డారిల్‌మిచెల్‌ఋ ఎనిమిదిపరుగులవద్దనే ఔట్‌చేసాడు. ఈ వికెట్ ఈమ్యాచ్‌కే హైలైట్ అని చెప్పాలి. ఈక్రమంలో ఆత్మరక్షణగా ఆడిన చాప్‌మాన్ 14ను కుల్దీప్ సూపర్‌ఫీల్డింగ్‌తో రనౌట్‌చేసాడు. ఈక్రమంలో నిదానంగా ఆడుతున్న బ్రేస్‌వెల్ 14ను పాండ్యా పెవిలియన్‌చేర్చగా అర్షదీప్‌సింగ్ తన 18వ ఓవర్‌లో సోదీ ఒకటి, ఫెర్గ్గుసన్ లను పరుగులులేకుండానే పెవిలియన్‌కు పంపించాడు. 19వ ఓవర్‌లో జకోబ్ బౌండరీబాదడంతో 11పరుగులురాగా చివరి ఓవర్‌ను కట్టడిగా వేసిన అర్షదీప్‌సింగ్ ఐదు పరుగులు మాత్రమే ఇచ్చి కివీస్‌ను స్వల్పస్కోరుకు పరిమితంచేసారు. ఈమ్యాచ్‌లో 13 ఓవర్లు వేసిన భారత స్పిన్నర్లు 55 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లుతీసారు. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సూర్యకుమార్‌యాదవ్ నిలిచాడు. రెండోమ్యాచ్ భారత్ విజయంతో టి20 సిరీస్ సమం అయింది. మూడో నిర్ణయాత్మక టి20 ఫిబ్రవరి ఒకటవ తేదీ అహ్మదాబాద్ వేదికగాజరుగుతుంది. 100 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగినభారత్ 17 పరుగు లవద్ద గిల్ వికెట్‌ను కోల్పోయింది. రాహుల్ త్రిపాఠితోకలిసి మరో ఓపెనర్ ఇషాన్‌కిషన్ 32 బంతుల్లో 19 పరుగులుచేసి మెరుగుపరిచాడు. కానీ జట్టు స్కోరు 46 పరుగులవద్ద ఇషాన్ రనౌట్ అయ్యాడు. కాసేపటికే ఇష్‌సోదీ బౌలింగ్‌లో రాహుల్‌త్రిపాటి స్వీప్‌షాట్‌కు యత్నించి బౌండరీలైన్‌దగ్గరున్న గ్లెన్‌ఫిలిప్స్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. దీంతో భారత్ 10.4ఓవర్లలో 50 పరుగులవద్ద మూడో వికెట్ నష్టపోయింది. బ్రాస్‌వెల్‌వేసిన 13వ ఓవర్ చివరిబంతికి సూర్యకుమార్‌యాదవ్ ఇచ్చిన క్యాచ్‌ను ఫీల్డర్ అందుకోవడంలో విఫలం అయ్యాడు. గ్లెన్‌ఫిలిప్స్ వేసిన మరుసటి ఓవర్‌లోడ్రామా చోటుచేసుకుంది. సూర్య రివర్స్ స్వీప్‌షాట్‌ఆడేందుకు యత్నించి విఫలం కాగా న్యూజిలాండ్ పీల్డర్లు అప్పీలుచేసారు. కానీ సూర్య సింగిల్‌కోసం పరుగెత్తి నాన్‌స్ట్రయికర్ ఎండ్‌లో ఉన్న వాషింగ్టన్‌సుందర్ వారించాడు. కానీ సూర్యపరిగెత్తుకుంట రావడంతో సుందర్ తన వికెట్ వదిలేసుకున్నాడు. దీనంతో భారత్ 70 పరుగులవద్ద నాలుగోవికెట్‌నష్టపోయింది. తర్వాత సూర్య 31 బంతుల్లో 26 నాటౌట్, హార్థిక్20 బంతుల్లో 15 నాటౌట్‌గా నిలిచారు. ఎలాంటి రిస్క్‌లేకుండా ఇద్దరూ ఐదో వికెట్‌కు 31పరుగులు జోడించారు. ఇక చివరి రెండు ఓవర్లలో టీమిండియా విజయానికి 13 పరుగులు అవసరం అయ్యాయి. ఫెర్గుసన్ వేసిన 19వ ఓవర్‌లో హార్ధిక్ బౌండరీ బాదాడు. 47 బంతులతర్వాత ఫోర్‌రావడం ఇదే తొలిసారి. చివరిలో టీమిండియా విజయానికి ఆరుపరుగులు కావాల్సి వచ్చింది. 193.వ ఓవర్‌లోసూర్య ఇచ్చిన రిటర్న్‌క్యాచ్‌ను బౌలర్ టిక్నర్ అందుకోలేకపోవడంతో సింగిల్‌వచ్చింది. దీనితో భారత్ విజయానికి 3 బంతుల్లో నాలుగుపరుగులు అవసరం అయ్యాయి. తర్వాత బంతికి సింగిల్‌రావడంతో రెండు బంతుల్లో మూడు పరుగులుగా మారింది. మిడాఫ్‌మీదుగా ఫోర్‌కొట్టిన సూర్య జట్టును గెలిపించాడు. ఈ మ్యాచ్‌లో సూర్య బాదిన ఏకైక బౌండరీ ఇదేకావడం గమనార్హం.




### అండర్19 మహిళల టి-20

# ప్రపంచకప్ విజేతగా భారత్

### 68 పరుగులకే కుప్పకూలిన ఇంగ్లండ్

### భారత్ ఉమన్ బౌలర్ల సంచలన ప్రదర్శన

**పోచెఫ్స్‌రూమ్:** అండర్19 మహిళల టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సంచలన ప్రదర్శనలతో టైటిల్‌దిశగా అడుగులు వేసింది. ఆదివారం జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో భారత బౌలర్లు విజృంభించడంతో తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ 17.4 ఓవర్లలో కేవలం 68 పరుగులకే కుప్పకూలింది. మ్యాచ్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. ఏకపక్షంగా సాగిన ఫైనల్‌లో ఏడు వికెట్ల తేడాతో గెలిచి ప్రపంచకప్‌ను ముద్దాడారు. 14.1 ఓవర్లలోనే ఛేదించి విజయం సాధించారు. దీనితో మొట్టమొదటి అండర్19 టి20 ప్రపంచకప్ గెలిచిన జట్టుగా టీమిండియా చరిత్ర సృష్టించింది. టిటాస్ సాధు, అర్చనాదేవి, పర్శవిచోప్రా తలో రెండు వికెట్లుతీసి ఇంగ్లండ్ వెన్ను విరిచేసారు. మన్నత్ కశ్యప్, షెపాలివర్మ, సోనమ్ యాదవ్ చెరోవికెట్‌తీసి తమ పాత్రలకు న్యాయంచేసారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో నియామ్ హోలాండ్ 10, ర్యానా మెక్‌డొనాల్డ్‌గే 19, అలెక్సా స్టోన్‌హౌస్ 11, సోఫీ స్మేల్ 11 మాత్రమే రెండంకెల స్కోరుచేసారు. అనంతరం సులువైన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన టీమిండియా కూడా ఆరంభంలోనే తడబడుతోంది. 3.4 ఓవర్లలోనే భారత జట్టు ఫామ్‌లో ఉన్న ఓపెనర్ల వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది. ఐదు ఓవర్ల తర్వాత టీమిండియా స్కోరు 27/2గా ఉంది. షెపాలి వర్మ శ్వేత్‌సెహ్రావత్ ఐదు తక్కువస్కోర్లకే పవిలియన్‌చేరారు. తెలుగు అమ్మాయి గొంగడి త్రిషతో కలిసి మూడో నంబర్ బ్యాటర్ సైమ్యతివారి స్కోరుబోర్డును ముందుకుతీసుకెళ్లారు. పదిఓవర్లు ముగిసేసరికి రెండు వికెట్లనష్టానికి 48 పరుగులుచేసిన భారత్ విజయానికి చేరువయింది. ఆరంభంలో అప్రమత్తంగా బ్యాటింగ్‌చేసిన త్రిష జట్టును సురక్షిత స్థితిలో నిలిపాక బ్యాట్ఝుళిపించింది. 29 బంతుల్లో 24 పరుగులుచేసిన త్రిష విజయానికి మూడు పరుగుల దూరంలో ఔట్ అయింది. ప్రిశిత బసుతోకలిసి సౌమ్య తివారి 37 బంతుల్లో 24 నాటౌట్‌గా నిలిచి మ్యాచ్‌ను గెలిపించారు. ఇంగ్లండ్ జట్టులో హన్నా బేకర్, కెప్టెన్‌గ్రేస్ స్కీవెన్స్ తలోవికెట్‌తీసారు.

# ఆస్ట్రేలియా ఓపెన్ విజేతగా నొవాక్ జకోవిచ్

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్ విజేతగా సెర్బియన్ టెన్నిస్‌స్టార్ నొవాక్ జకోవిచ్ నిలిచాడు. గ్రీస్‌కు చెందినమూడో సీడ్ సిట్సిపాస్‌తో ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో 6:3, 7:6, 7:6తేడాతో జకోవిచ్ వరుస సెట్లలో గెలుపొందాడు. దీనితో రికార్డుస్థాయిలో పదోసారి ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను గెలుపొందాడు. అత్యధికగ్రాండ్‌స్లామ్ టైటిళ్లు సాధించిన ఆటగాడిగా రఫెల్ నాదల్(22) రికార్డును జకోవిచ్ సమం చేసాడు. ఆస్ట్రేలియాఓపెన్ గెలవడంద్వారా జోకర్‌మరోసారి టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకోనున్నాడు. మెల్‌బోర్న్‌లో జరిగిన ఫైనల్‌లో 35 ఏళ్ల జకోవిచ్ తన అనుభవాన్ని రంగరించి ఆడాడు. మూడోసెట్‌లోను ప్రత్యర్థిపై ఆధిక్యాన్ని కనబరిచాడు. 2021 ఫ్రెంచ్‌ఓపెన్‌ఫైనల్‌లో సిట్సిపాస్‌ను ఓడించిన జకోవిచ్ ఆస్ట్రేలియా ఓపెన్‌లోనూ అదేఫలితాన్ని పునరావృతంచేసాడు. దీనితో సిట్సిపాక్‌పై తన విజయాల రికార్డును జకోవిచ్ 11:2కు మార్చుకోగలిగాడు. ఆసీస్ ఓపెన్ ఫైనల్‌లో గెలవగానే జకోవిచ్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. ఆస్ట్రేలియా ఓపెన్‌లోజకోవిచ్‌వరుసగా 28 మ్యాచ్‌లు గెలుపొందాడు. అత్యధికగ్రాండ్‌స్లామ్స్ గెలిచిన ఆటగాల్లపరంగాచూస్తే 22 టైటిళ్లతో నాదల్ తొలిస్థానంలో ఉన్నాడు. జకోవిచ్ ఇపుడు ఆతడినిసమం చేసాడు. రోజర్ ఫెదరర్ 20 గ్రాండ్‌స్లామ్ విజయాలతో మూడోస్థానంలో ఉన్నాడు. కరోనా వ్యాక్సిన్ వేయించుకోలేదన్న కారణంతోయుఎస్ ఓపెన్‌కు దూరం అయ్యాడు. కొవిడ్ వ్యాక్సిన్ వేయించుకుని జకోవిచ్‌ను అమెరికా దేశంలోకి అనుమతించలేదు. దాంతో తాను యుఎస్ ఓపెన్‌లో ఆడలేకపోతున్నట్లు జకోవిచ్ తెలిపాడు. జకోవిచ్ యుఎస్ ఓపెన్‌టైటిల్‌ఋ మూడుసార్లు గెలిచాడు. ఆరుసార్లు రన్నరప్‌గా నిలిచాడు.



# వన్డే ప్రపంచకప్ ఈ సారి భారత్‌దే

### బిసిసిఐ మాజీ ఛీఫ్ గంగూలీ ధీమా



**న్యూఢిల్లీ, జనవరి 29:** స్వదేశంలో ఈ ఏడాది జరగనున్న వన్డేప్రపంచకప్‌ను భారత్‌కచ్చితంగా గెలుచుకుంటుందని టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అభిప్రాయ పడ్డారు. భారత జట్టుకు అన్ని విభాగాల్లో సమంగా ఉందని ప్రపంచకప్‌లోకూడా అదరగొడుతుందని గంగూలీ జోస్యం చెప్పాడు. కాగా 2013లోఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పటినుంచి ఒక్క ఐసిసి టైటిల్‌ను కూడా టీమిం డియా సొంతంచేసుకోలేకపోయింది. ఈ క్రమంలో వన్డేప్ర పంచకప్‌ను గెలిచి పదేళ్లనిరీక్షణకు తెరదించాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ప్రపంచ క్రికెట్‌లో భారతజట్టు ఎప్పటికీ బలమైన జట్టుగానే ఉంటుంది. భారత్‌వద్ద ఎంతోమందిప్రతిభ ఉన్న ఆటగాళ్లు ఉన్నారు. ఎప్పటికీ టీమిండియా బలమైన జట్టుగారాదు. ప్రస్తుతం చాలామందిఆటగాళ్లకు ఆడేఅవకాశంకూడా రావడంలేదు. రాహుల్‌ద్రవిడ్, రోహిత్‌శర్మ, సెలక్టర్లకు నేను ఒకే సలహా ఇవ్వాల నిభావస్తున్నట్లు గంగూలీ చెప్పాడు.ప్రపంచ కప్‌వ రకూ అదే జట్టును కొనసాగించాలని, ప్రపంచకప్‌లాంటి మార్క్వ ఇవెంట్‌లో ధైర్యంగా ఆడాలని, ట్రోఫీని గెలిచిన ఆటడినా ఫియర్‌లెస్‌క్రికెట్ కావాలని శుభ్‌మన్‌గిల్, రోహి త్‌శర్మ, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్; హార్థిక్ పాం డ్యావంటిస్టార్ ఆటగాళ్లుప్రస్తుతం భారత జట్టులో ఉన్నా రని, బుమ్రా జడేజా కూడా తిరిగి జట్టులో చేరుతున్నా రని కాబటి భారత జట్టుకు తిరుగుండదని గంగూలీ వెల్ల డించాడు. కాగా వన్డే, టి20ల్లో టీమిండియా నంబర్‌వన్ స్థానంలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

# వచ్చే నెల నుంచి కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ, జనవరి 29:** 2023 సంవత్సరం మొదటి నెల ముగియబోతోంది. ఆ తర్వాత కొత్త నెల కొత్త మార్పులతో ప్రారంభమవుతుంది. ఫిబ్రవరి 1 నుంచి అనేక నియమాలు మార బోతున్నాయి. వీటి ప్రభావం సామాన్య ప్రజలపై కూడా ఉంటుంది. దీనితో పాటు ఆర్థిక మంత్రి




నిర్మలా సీతారామన్ కూడా ఇదే రోజు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇందులో అనేక ప్రకటనలు ఉండవచ్చు. కొన్ని నియమాలు కూడా మార వచ్చు. నివేదిక ప్రకారం జనవరి 31 నుంచి ట్రాఫిక్, ప్యాకేజింగ్, గేమింగ్, ఆదాయపు పన్ను శాఖ, వేతనానికి సంబంధించిన కొన్ని నిబంధనలు ప్రారంభమవుతాయి. ముందస్తుగా కొన్ని నిబంధనలు తెలుసుకోవడం ముఖ్యం. ఎందుకంటే ప్రతి నెల కొత్త క్తొ రూల్స్ అందుబాటులోకి వస్తున్నాయి. ముఖ్యంగా బ్యాంకులు, వాహనాలు, ఆదాయానికి సంబంధించి ట్యాక్స్ విషయంలో నిబంధనలు మారుతున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి ట్రాఫిక్ నిబంధనలు మరింత కఠినతరంకానున్నాయి. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు జరిమానాలు నేరుగా ఖాతా నుంచి తీసివేయబడతాయి. రూ.10వేల వరకు జరిమానా విధించవచ్చు. లేన్ వెలుపల డ్రైవింగ్ చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ అయ్యే అవకాశం ఉంది. దీంతో వాహన దారుల జేబులకు చిల్లులుపడే అవకాశం ఉండడంతో పాటు కేసులు కూడా నమోదయ్యే అవకాశం ఉంది. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీ కోసం కొత్త నిబంధనలు ముసాయిదాను విడుదలచేసింది. ఈ కొత్త నిబంధనలు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. దీని ప్రకారం స్వీయ నియంత్రణ సంస్థతో నమోదు చేసుకున్న అన్ని ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలకు రిజిస్ట్రేషన్ సైన్ తప్పనిసరి. దీనితోపాటు ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలో నమోదు చేసుకోవడం కూడా అవసరం. గేమ్‌లో పాల్గొన్న గేమర్‌ల ఉపసంహారణలు, రీఫండ్‌లు, ఫీజుల గురించిన సమాచారం కూడా ఇవ్వాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1 నుంచి కొత్త ప్యాకే జింగ్ నిబంధనలుఅమలు చేయనుంది. కొత్త నిబంధనల వల్ల ప్రజలకు కూడా ప్రయోజనం ఉంటుంది. ఎడిబుల్ ఆయిల్, మైదా, బిస్కెట్లు, పాలు, నీళ్లు, బేబీ ఫుడ్, సిమెంట్ బ్యాగులు, డిటర్జెంట్లు, బ్రెడ్, పప్పులు, తృణ ధాన్యాలు వంటి 19 రకాల వస్తువుల ప్యాకింగ్‌పై సమాచారం అందించడం తప్పనిసరి. ఇందులో మూలం దేశం, తయారీ తేదీ, బరువు ఉంటాయి. జనవరి 31 తర్వాత ఆదాయపు పన్ను శాఖలోని అనేక నిబంధనలు మారవచ్చు. 2023-24 బడ్జెట్‌లో ప్రకటించవచ్చు. ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80సి కింద ప్రభుత్వ పథకాలపై పన్నుమినహాయింపు సౌకర్యం అందుబాటులో ఉంది. ఇందులో కూడా మార్పులు ఉండ వచ్చు. 2014 సంవత్సరం నుంచి, మినహాయింపు గరిష్టపరిపతి రూ.1.5 లక్షలు. కానీ నివేదిక ప్రకారం, దీని పరిమితి రూ.2.5 లక్షల వరకు పెరుగుతుంది. ఇది కాకుండా, గృహరుణ మినహాయింపును కూడా పెంచాలని భావిస్తున్నారు. 2023బడ్జెట్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త అందించనున్నట్లుతెలుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగుల జీతం ఫిట్‌మెంట్‌ఫ్యాక్టర్‌లో పెరుగుదలఉండవచ్చు. ప్రస్తుతం రూ.18వేలుగా ఉన్న కనీస వేతనం రూ. 26వేలకు పెంచవచ్చు.

# దిగిరానున్న గోధుమ పిండి ధర..

**ముంబై, జనవరి 29:** గత కొంత కాలంగా పెరుగుతూ వస్తున్న గోధుమల ధరను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. ఇందులో భాగంగా క్వింటాల్ గోధుమలకు రూ.2,350 రిజర్వ్‌ధరతో పాటు రవాణా ఖర్చుతో పాటు ఫిబ్రవరి 1 నుంచి వారం వారీ ఇ-వేలాన్ని ప్రారంభిస్తామని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) తెలిపింది. దీని కింద 25 లక్షల టన్నుల గోధుమలను బల్క్ వినియోగదారులకు విక్రయించాలని ఎఫ్‌సిఐ భావిస్తోంది. పెరుగుతున్న గోధుమలు, గోధుమ పిండి ధరలను నియంత్రించడానికి ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ కింద బహిరంగ మార్కెట్‌లో తన బఫర్ స్టాక్ నుంచి మూడు మిలియన్‌టన్నుల గోధుమలను విక్రయిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ గోధుమలతో చేసిన పిండిని కిలో రూ.29.50-30 కంటే ఎక్కువ ధరకు విక్రయించారు. ప్రస్తుతం కిలో పిండిధర రూ.36 -38గా ఉంది. ఈ కోణంలో చూస్తే పిండి రూ.6 నుంచి రూ.8 వరకు తగ్గే అవకాశం ఉంది. ఈ 30లక్షల టన్నులలో ఎఫ్‌సిఐ 25 లక్షల టన్నుల గోధుమలను ఇ-వేలం ద్వారా పిండి మిల్లుల వంటి బల్క్ వినియోగదారులకు అమ్మనుంది. గోధుమలను పిండిగా మార్చేందుకు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు 2లక్షల టన్నులు, ఇతర సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు 3 లక్షల టన్నులు సబ్సిడీపై ఇవ్వనున్నారు. ఇలా తీసుకున్న వారు కిలో రూ.29.50 కంటే ఎక్కువ ధరకు విక్రయించకూడదు. నేడో రేపో టెండర్లు పూర్తవుతాయని, బుధవారం ఇ-వేలం నిర్వహిస్తామని ఎఫ్‌సిఐ ఛైర్మన్ తెలిపారు. ఫిబ్రవరి 1న తొలి వేలం నిర్వహిస్తామని, మార్చి 15 వరకు కొనసాగుతుందని తెలిపారు. క్వింటాల్‌కు రూ.2,350 రిజర్వ్ ధరతో పాటు సరుకు రవాణా ఛార్జీలతో గోధుమలను అందిస్తామని చెప్పారు. మధ్యప్రదేశ్, పంజాబ్‌లలో సుమారు 5లక్షల టన్నులు, మహారాష్ట్రలో 4 లక్షల టన్నులు, రాజస్థాన్‌లో 2.5 లక్షల టన్నులు, బీహార్‌లో 1.55 లక్షల టన్నులు, పశ్చిమ బెంగాల్‌లో 1.25 లక్షల టన్నులు, హర్యానాలో లక్ష టన్నులు గోధుమలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. గోధుమలకు నిర్ణయించిన రిజర్వ్ ధర సముపార్జన ధరకు సమానమని, క్వింటాల్‌కు ఆర్థిక వ్యయం రూ.2,654 కంటే తక్కువగా ఉంటుందన్నారు.



# 19 సంస్థలకు సెబి ఝలక్

**ముంబై, జనవరి 29:** సుపీరియర్ ఫిన్‌లీస్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) షేర్లలో మోసపూరిత ట్రేడింగ్‌కు పాల్పడినందుకు కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి 19 సంస్థలను సెక్యూరిటీల మార్కెట్ నుంచి నిషేధించింది. చట్టవిరుద్ధంగా రూ.3.89 కోట్ల లాభాలను సొంతం చేసుకున్న విషయం సెబిదర్యాప్తు చేసింది. బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్‌లు, వాణిజ్య వివరాలు, కాల్ డేటా రికార్డులు, వాట్సాప్ చాట్‌లు, ఆడియో కాల్ రికార్డింగ్‌ల ఆధారంగా నిషేధం విధించింది. ఎస్‌ఎఫ్‌ఎల్ షేర్లు మొదట మార్కెట్ ప్లాట్‌ఫారమ్ నుంచి కొనుగోలు చేశారు. తర్వాత టెలిగ్రామ్ ఛానెల్‌లను నిర్వహించే వ్యక్తుల సహాయంతో, ఎస్‌ఎఫ్‌ఎల్ షేర్లను కొనుగోలు చేయాలని తప్పుడు ప్రచారం చేయించారు. ఇది నమ్మిన చాలా మంది ఎస్‌ఎఫ్‌ఎల్ షేర్లు కొనుగోలు చేశారు. దీంతో




స్టాక్‌లో పెరుగుదల కనిపించింది. దీంతో వారు ప్రాఫిట్ బుక్ చేసుకున్నారని సెబి దర్యాప్తులో తేలింది. "మిలియన్ల మంది ప్రజలు ఉపయోగిస్తున్న టెలిగ్రామ్, వాట్సాప్ మొదలైన సోషల్ మీడియా మెసేజింగ్ అప్లికేషన్‌లనుఉపయోగించడం ద్వారా ఎవరైనా తప్పుడు ప్రచారం చేయడం వల్ల రిటైల్ పెట్టుబడిదారులు నష్టపోతారని సెబి పేర్కొంది. రెగ్యులేటర్, ప్రైమా ఫేసీ, 14 ఎంటిటీల ఖాతాలకు పెద్ద మొత్తంలో చట్టవిరుద్ధమైన లాభాలు వచ్చినట్లు సెబి కనుగొంది. మిగిలిన ఐదు ఎంటిటీలు వారి ట్రేడింగ్ ఖాతాలలో చట్టవిరుద్ధమైన లాభాలను పొందేందుకు వీలు కల్పించాయని తెలిపింది.

## వాణిజ్యం

# గూగుల్ ఆండ్రాయిడ్ ఫోన్లలో మార్పులు

**వాషింగ్టన్, జనవరి 29:** ఇప్పటి వరకు స్మార్ట్‌ఫోన్ల ద్వారా ఇంటర్‌నెట్‌లో ఏమైనా సమాచారం వెతకాలంటే డీఫాల్ట్ సెర్చ్ ఇంజిన్‌గా గూగుల్ ఉంటోంది. కానీ ఇప్పుడు ఏ సర్వీస్ ద్వారా సమాచారం శోధించాలనేది పూర్తిగా వినియోగదారుని ఐచ్ఛికం కానుంది. ప్రస్తుతం ఈ అవకాశం ఉన్నా, వినియోగించుకోవాలంటే సెట్టింగ్స్ లోపలికి వెళ్లి పలు మార్పులు చేయాల్సి ఉంది. ఈ తరహా మార్పులను యూరప్ దేశాల్లో ఇప్పటికే గూగుల్ అమలుచేస్తోంది. ఈ మార్పు ద్వారా ఫోన్ తయారీదారులు ఆమోదించబడిన ఆండ్రాయిడ్ ఫోర్క్‌డ్ వెర్షన్‌లను రూపొందించే వెసులుబాటు లభిస్తుంది. తద్వారా భారత్‌లో స్థానికంగా తయారు చేయబడిన బార్‌ఓఎస్ ఇన్‌స్టాల్ చేసుకునేందుకు మార్గం సుగమం అవుతుంది. అంటే ఆపరేటింగ్ సిస్టమ్స్ రూపొందించే మార్కెట్‌లో భారీ పోటీకి తెరతీసినట్లే. ఆండ్రాయిడ్ ఓపెన్ సోర్స్ అయినా, యాంటీ-ఫ్రాగ్మెంటేషన్ ఒప్పందాలు (ఎఎఫ్ఎ) అమలు చేయాలని గూగుల్ ఇప్పటి వరకు స్మార్ట్ ఫోన్ల తయారీదారులపై ఒత్తిడి తెచ్చేది. అంటే ఎఎఫ్ఎ మీద సంతకం చేస్తే గూగుల్ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాల్సిందే. దేశంలోని స్మార్ట్‌ఫోన్ తయారీదారులు ఇప్పుడు వ్యక్తిగత గూగుల్ యాప్‌లకు లైసెన్స్ ఇవ్వగలరు. గతంలో జిమెయిల్, గూగుల్ మ్యాప్స్, గూగుల్ ప్లే స్టోర్ ఇన్‌స్టాల్ చేయడానికి గూగుల్ మొబైల్ సర్వీసెస్ (జిఎంఎస్) లైసెన్స్ తప్పదు. ఇప్పటి నుంచి గంపగుత్తగా అనవసరమైన యాప్‌అన్నీ ఇన్‌స్టాల్ చేయకుండా, కావాల్సిన వాటికి మాత్రమే లైసెన్స్ ఇవ్వచ్చు. జిఎంఎస్ లైసెన్సింగ్ ఫీజు తగ్గడం వల్ల చౌక ధరలకే ఫోన్లను




అందించే అవకాశం లభిస్తుంది. యాప్ స్టోర్‌లో కొనుగోళ్లు చేసేటప్పుడు దేశంలోని వినియోగదారులు గూగుల్ పే కాకుండా ఇతర బిల్లింగ్ సిస్టమ్‌ను ఎంచుకోవడానికి గూగుల్ అనుమతిస్తుంది. లాభాల్లో ఎక్కువ వాటాను పొందేందుకు యాప్, గేమ్ డెవలపర్‌లకు ఇది ప్రయోజనం చేకూరుస్తుంది. సేవా రుసుమును మాత్రమే గూగుల్ వసూలు చేస్తుంది.

# హెల్త్ ఇన్సూరెన్స్ రంగంలోనూ ఉద్యోగుల కోత!

**ముంబై, జనవరి 29:** దేశంలో అనేక కంపెనీలు వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇప్పటికే చాలా కంపెనీలు తమ ఉద్యోగాలను తొలగించగా, అదే దారిలో మరి కొన్ని కంపెనీలు వస్తున్నాయి. దానితో పాటు ఆ ఉద్యోగులకు మరో పెద్ద సమస్య రాబోతోంది. ఈ ఉద్యోగులను కంపెనీ అందించిన పర్సనల్ హెల్త్ కవరేజ్ ప్లాన్ ఇప్పుడు మూసివేసి అవకాశాలున్నాయి. ఉద్యోగం మానేసిన తర్వాత అటువంటి సమయంలో ఉద్యోగుల కోసం వ్యక్తిగత ఆరోగ్య కవరేజీ ప్రణాళిక గతంలో కంటే చాలా ముఖ్యమైనది. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, షేర్‌చాట్, స్విగ్గితో సహా అనేక పెద్ద కంపెనీలలో తొలగింపులు జరుగుతున్నాయి. కంపెనీలు వేలాది మందిని ఉద్యోగాల నుంచి దూరం చేశాయి. మీడియా నివేదికల ప్రకారం, ఈ రిట్రెంచ్‌మెంట్‌లో తొలగించబడిన ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయారు. అలాగే యజమాని అందించే ఆరోగ్య బీమాను కూడా కోల్పోయారు. ఈ పరిస్థితులలో తొలగించబడిన ఉద్యోగులకు వ్యక్తిగత ఆరోగ్య కవరేజీ గతంలో కంటే చాలా ముఖ్యమైనదిగా మారింది. కరోనా మహమ్మారి కాలంలో ఆరోగ్య బీమా అనేది ముఖ్యమైనదిగా మారిపోయింది.




కోవిడ్ తర్వాత చాలా మంది ఆరోగ్య బీమా పాలసీలు తీసుకుంటున్నారు. ఇంతకుముందు వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీ సహాయంతో ఏదైనా తీవ్రమైన అనారోగ్యం లేదా ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు ఆర్థిక భద్రతను పొందుతారు. వ్యక్తిగత ఆరోగ్య బీమా అవసరం. వ్యక్తిగత ఆరోగ్య బీమా కవరేజీ లేకుండా ఏదైనా వైద్య ఖర్చుల భారాన్ని వారు స్వయంగా భరించాలి. మెటా, అమెజాన్, గూగుల్, ఐబిఎం, మైక్రోసాఫ్ట్ వంటి పలు టెక్ కంపెనీలు లేఆఫ్‌లు ప్రకటించడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణంపై నలుగురిలో ముగ్గురు ఉద్యోగులు కోల్పోవాల్సి వస్తోందని నివేదికలు వెలువడుతున్నాయి. నలుగురు భారతీయులలో ముగ్గురు ఉద్యోగాలు కోల్పోతామనే భయంతో ఉన్నారు. ఇందులో ధనిక వర్గాల్లో 32 శాతం, 36-55 యేళ్లలోపు 30శాతం, జీత భత్యాల తరగతిలో 30శాతం ఉద్యోగాలున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.